శుక్రవారం,
23 జనవరి 2026
సంపుటి: 12, సంచిక: 23
వెల : 5/- పేజీలు : 12

# సినాదం
నిఖార్సైన జర్నలిజం

Published From Vijayawada, Visakhpatnam, Tirupati    Editor : Devendra Venappagari




## లోయలో పడిన వాహనం
10 మంది జవాన్లు మృతి

-2లో

## తెలుగు రాష్ట్రాల మీదుగా అమృత్ భారత్
### నేడు కేరళలో ప్రారంభించనున్న ప్రధాని మోదీ

- సామాన్యులకు 'వందేభారత్' తరహా సౌకర్యాలు
- చర్లపల్లి - తిరువనంతపురం మధ్య వీక్లీ రైలు
- తెలంగాణకు రెండో సర్వీసు, రేపటి నుంచి బుకింగ్




సామాన్య ప్రయాణికులకు వందేభారత్ తరహా అత్యున్నత ప్రమాణాలతో కూడిన ప్రయాణాన్ని అందించే లక్ష్యంతో ప్రవేశపెట్టిన 'అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు' తెలుగు రాష్ట్రాల మీదుగా మరో సర్వీసును అందించనున్నాయి.

-2లో

## ఒక్కటై పోరాడుదాం
### ఉపాధి హామీ కూలీల సదస్సులో రాహుల్ గాంధీ పిలుపు

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పునరుద్ధరించాలి
వీబీజీ రామ్ జీ చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్



-2లో



### టాటా గ్రూపుతో
# ఏపీ ముందడుగు
## టాటా ప్రాజెక్టులపై 'టాటా సన్స్' చైర్మన్‌కు సీఎం వినతి

- దావోస్‌లో చంద్రశేఖరన్‌తో మర్యాదపూర్వక భేటీ
- వీలైనంత త్వరగా పూర్తిచేస్తామన్న చైర్మన్
- ఇన్నోవేషన్ హబ్ కార్యక్రమాల నిర్వహణకు
- టాటా ట్రస్టు నుంచి అధికారులను పంపిస్తాం
- టూరిజం ప్రాజెక్టులనూ వేగవంతం చేస్తాం
- స్పోర్ట్స్ సిటీల్లో పెట్టుబడులకూ చంద్రశేఖరన్ సానుకూలత
- గత ఏడాది దావోస్ పర్యటనతో ఇప్పటికే రూ.2.50 లక్షల కోట్ల పెట్టుబడులొచ్చాయ్
- తాజా పర్యటనతోనూ సత్ఫలితాలే: చంద్రబాబు
- 4 రోజుల పర్యటన ముగించుకుని వెనక్కి
- నేటి ఉదయం 10 గంటలకు అమరావతికి

రాష్ట్రంలో నిర్మాణ దశలో ఉన్న టాటా ప్రాజెక్టులను వేగవంతం చేయాలని సీఎం చంద్రబాబు టాటా సన్స్ చైర్మన్ చంద్రశేఖరన్‌ను కోరారు. దావోస్ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి గురువారం ఆయనతో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా.. విశాఖలో టీసీఎస్ డెవలప్‌మెంట్ సెంటర్, అమరావతి క్వాంటమ్ వ్యాలీ, కర్నూలులో తలపెట్టిన సోలార్ పవర్ ప్రాజెక్టుల పురోగతిపై చర్చ జరిగింది. వీటిని వీలైనంత వేగంగా పూర్తి చేసేందుకు ప్రయత్నిస్తామని చంద్రశేఖరన్ తెలిపారు.

**అమరావతి, జనవరి 22**

అలాగే రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా చేపట్టే కార్యక్రమాల నిర్వహణకు టాటా ట్రస్టు నుంచి ప్రత్యేకంగా అధికారులను పంపిస్తామన్నారు. రాష్ట్రంలో టాటా గ్రూపు చేపట్టిన టూరిజం ప్రాజెక్టులనూ వేగవంతం చేస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో మూడు స్పోర్ట్స్ సిటీలు నిర్మించే ఆలోచనలో ఉన్నామని.. ఈ రంగంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని సీఎం కోరగా చంద్రశేఖరన్ సానుకూలత వ్యక్తం చేశారు. ఈ ఏడాది దావోస్ పర్యటన ఎలా సాగిందని చంద్రశేఖరన్ ప్రశ్నించగా.. ప్రపంచ పారిశ్రామిక రంగ పోకడలు, పారిశ్రామికవేత్తల ఆలోచనలు తెలుసుకోవడానికి ఇదో మంచి వేదికగా మారిందని.. ఏపీ బ్రాండింగ్‌కు, కొత్త పాలసీలపై మార్కెట్‌లో అంచనా వేయడానికి ఈ పర్యటన ఎంతో దోహదపడిందని సీఎం బదులిచ్చారు. గత ఏడాది దావోస్ పర్యటన ద్వారా ఇప్పటికే రూ.2.50 లక్షల కోట్ల పెట్టుబడులు గ్రౌండ్ అయ్యాయని, తాజా

- మిగతా 2వ పేజీలో

## పరస్పర సహకారంతోనే తెలుగు రాష్ట్రాల అభివృద్ధి
### దావోస్‌లో రేవంత్‌రెడ్డి, లోకేశ్ స్నేహపూర్వక భేటీ

తెలంగాణ స్కిల్ క్యాంపసలను సందర్శించాలని కోరిన తెలంగాణ సీఎం
ఏపీ విద్యా సంస్కరణలను వివరించిన లోకేశ్

పరస్పర సహకారంతోనే తెలుగు రాష్ట్రాలు అభివృద్ధి చెందుతాయని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి లోకేశ్ అభిప్రాయపడ్డారు. దావోస్ ప్రపంచ ఆర్థిక సదస్సు వేదికగా గురువారం వారిద్దరూ స్నేహపూర్వకంగా సమావేశమయ్యారు.

**అమరావతి, జనవరి 22** రేవంత్‌రెడ్డిని మంగళగిరి శాలువాతో లోకేశ్ సత్కరించి.. జ్ఞాపికను అందజేశారు. తెలంగాణ సీఎం కూడా లోకేశ్‌ను సత్కరించారు. ఈ సందర్భంగా ఏపీ విద్యాశాఖలో చేపట్టిన ప్రగతి సంస్కరణలు, ఐటీ ప్రగతి గురించి రేవంత్‌కు ఆయన వివరించారు. ఆరోంధ్రప్రదేశ్ విద్యకు

- మిగతా 6వ పేజీలో



### నాడు దుష్ప్రచారం..
## నేడు క్రెడిట్ చోరీ
### సమగ్ర భూ రీ సర్వే మహా యజ్ఞం

- సీఎం చంద్రబాబుపై నిప్పులు చెరిగిన వైఎస్ జగన్
- ఏనాడైనా భూ రీసర్వే గురించి ఆలోచించావా?
- మేం చేసిన మహా యజ్ఞం క్రెడిట్‌ను నిస్సిగ్గుగా కొట్టేస్తావా?
- ఊసరవెల్లి కూడా సిగ్గుపడేలా చంద్రబాబు మాటలు



మహోన్నత సంకల్పంతో మేం సమగ్ర భూ రీసర్వే మహా యజ్ఞాన్ని చేపడితే వైఎస్ జగన్‌కు మంచి పేరు వస్తుందనే దుర్బుద్ధితో తాత్కాలిక రాజకీయ ప్రయోజనాల కోసం రాక్షసుడిలా విషం చిమ్మి.. ఇప్పుడు ఆ రీసర్వే నీ ఘనతే అంటూ క్రెడిట్ చోరీకి పాల్పడతావా? అంటూ సీఎం చంద్రబాబును వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సూటిగా ప్రశ్నించారు.

-6లో



### కోటప్పకొండ – కొత్తపాలెం
## రోడ్ ప్రారంభం
### రోడ్డును ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి పవన్

- రూ. 3.9 కోట్ల పంచాయితీరాజ్ నిధులతో రోడ్డు నిర్మాణం
- శివరాత్రిలోపు రోడ్డు సౌకర్యం కల్పిస్తామని హామీ నిలబెట్టుకున్న ఉప ముఖ్యమంత్రి
- గిరిప్రదక్షణ మార్గం నమూనా లే అవుట్ పరిశీలన

-2లో

## హైవేపై అగ్ని కీలలు
### అర్ధరాత్రి హైవేపై ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు దగ్ధం

- టైరు పేలి.. డివైడర్ దాటి కంటైనర్‌ను ఢీకొన్న బస్సు
- లారీలో చెలరేగి.. బస్సుకు వ్యాపించిన మంటలు
- డ్రైవర్లు సజీవ దహనం.. గాయాలతో మరొకరు మృతి
- ప్రయాణికుల ప్రాణాలను కాపాడిన బస్సు అటెండర్
- 36 మంది ప్రయాణికులూ సురక్షితం
- బస్సు హైదరాబాద్ వెళ్తుండగా నంద్యాల జిల్లాలో ఘోరం



-2లో

## వెనక్కి తగ్గిన ట్రంప్
### గ్రీన్‌లాండ్ విషయంలో యూరప్ దేశాలపై సుంకాలుండవని ప్రకటన

ఆర్కిటిక్ విషయంలో నాటోతో డీల్ కుదిరిందని వెల్లడి
అట్లాంటిక్ ప్రాంతంపై కొత్త చార్టర్ కోసం యూరప్ దేశాల భేటీ



-2లో

# ఒక్కటై పోరాడుదాం

**న్యూఢిల్లీ, జనవరి 22**

నరేంద్ర మోదీ ప్రభుత్వంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నిప్పులు చెరిగారు. గతంలో తీసుకొచ్చిన మూడు వ్యవసాయ నల్ల చట్టాల వెనుక ఉన్నట్లే జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం రద్దు వెనుక పెద్ద కుట్ర ఉందని ఆరోపించారు. వీబీజీ రామ్ జీ చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ చట్టం రద్దు కోసం కూలీలతో కలిసి పోరాటం సాగించాలని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. సందీప్ దీక్షిత్ నేతృత్వంలోని రచనాత్మక్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో గురువారం ఢిల్లీలో జరిగిన ఉపాధి హామీ కూలీల సదస్సులో రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, కేసీ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి కూలీలు తరలివచ్చారు. తాము పనులు చేసే స్థలాల నుంచి పిడికెడు మట్టి తీసుకొచ్చారు. మొక్కల కుండీల్లో ఈ మట్టిని చల్లారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. పేదలకు హక్కు లు కల్పించడమే ఉపాధి హామీ చట్టం అసలు ఉద్దేశమని పేర్కొన్నారు. కూలీలంతా ఏకమై పోరాడితే మోదీ వెనక్కి తగ్గుతారని, ఉపాధి హామీ పథకాన్ని పునరుద్ధరిస్తారని చెప్పారు. ఈ సదస్సులో రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే వ్యవసాయ పనిముట్లను చేతబూని పలుగు పారలు ప్రదర్శించడం విశేషం.

"పనులు కావాలని కోరుకునేవారు అందుకోసం గౌరవంగా డిమాండ్ చేసే వెసులుబాటు ఉపాధి హామీ పథకంలో ఉంది. పేదలకు పని హక్కు లభిస్తుంది. ఈ ఉద్దేశాన్ని నాశనం చేయడానికి మోదీ సర్కార్ ప్రయత్నిస్తోంది. 2020లో ఇలాగే రైతులకు వ్యతిరేకంగా నల్ల చట్టాలు తీసుకొచ్చింది. పార్లమెంట్‌లోపల, బయట రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమించాం. దాంతో నల్ల చట్టాలను కేంద్రం రద్దు చేసింది. అప్పుడు రైతులను లక్ష్యంగా చేసుకున్నారు.. ఇప్పుడు పేద కూలీలను టార్గెట్ చేస్తున్నారు. ఉపాధి పనుల కోసం ఏ రాష్ట్రానికి ఎన్ని నిధులు ఇవ్వాలన్నది ఇక కేంద్రమే నిర్ణయిస్తుంది. సహజంగానే బీజేపీ పాలిత రాష్ట్రాలకు ఎక్కువ నిధులు, విపక్ష పాలిత రాష్ట్రాలకు తక్కువ నిధులు ఇస్తారు. పనులు ఎప్పుడు, ఎక్కడ కల్పించాలి? కూలీలకు ఎంత వేతనం ఇవ్వాలన్నది కేంద్రమే నిర్ణయించబోతోంది. దాంతో కూలీలకు తీవ్ర అన్యాయం జరుగుతుంది. స్వాతంత్ర్యం ముందునాటి పరిస్థితులను మళ్లీ తీసుకురావాలన్నదే బీజేపీ నాయకుల ఎత్తుగడ. అప్పట్లో రాజు చేతిలోనే మొత్తం అధికారాలు, సంపద ఉండేవి. ఆధునిక భారతదేశ నిర్మాణాన్ని మార్చాలని బీజేపీ పెద్దలు ఆరాటపడతున్నారు. వారిని అడ్డుకోవాలంటే మనమంతా ఒక్కటై పోరాటం సాగించాల్సిందే. బీజేపీ నాయకులు నిజంగా పిరికిపం దలు. మనం కలిసికట్టుగా ముందుకెళ్తే వారంతా పారిపోతారు" అని రాహుల్ తేల్చిచెప్పారు.

ప్రజల హృదయం నుంచి జాతిపిత మహాత్మాగాంధీ పేరును తుడిచేయడానికి మోదీ ప్రభుత్వం కుట్ర పన్నిందని, అందులో భాగంగానే ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసిందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ధ్వజమెత్తారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో ఈ అంశాన్ని ప్రస్తావిస్తామని, ప్రభుత్వాన్ని నిలదీస్తామని చెప్పారు. ఉపాధి హామీ పథకం కూలీల సదస్సులో ఆయన మాట్లాడారు. బడుగు బలహీన అణగారిన వర్గాలను నిర్బంధ కూలీలుగా మార్చడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని విమర్శించారు. పేదలకు ఉపాధి కల్పించే మహత్తర పథకాన్ని రద్దు చేయడం ఏమిటని మండిపడ్డారు. తాను చాయ్‌వాలా అని చెప్పుకుంటున్నారని, నిజానికి ఏనాడూ ఆయన చాయ్ తయారు చేయలేదని, రైళ్లలో తిరుగుతూ విక్రయించలేదని ఖర్గే అన్నారు. చాయ్‌వాలా పేరిట మోదీ చేసేదంతా ఉత్త డ్రామా అని కొట్టిపారేశారు.

**దావోస్/కోపెన్‌హెగెన్, జనవరి 22:**

గ్రీన్‌లాండ్ విషయంలో తన మాట వినని 8 యూరప్ దేశాలపై ప్రతీకార సుంకాలు విధిస్తానని బెదిరించిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. ఎట్టకేలకు వెనక్కు తగ్గారు. ఇకపై అదనపు సుంకాల విధింపు ఉండబోదని బుధవారం సోషల్‌మీడియా వేదికగా ప్రకటించారు. దావోస్‌లో ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో మాట్లాడిన అనంతరం సీఎన్‌బీసీ వార్తాసంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మరో కొత్త విషయం చెప్పారు. ఆర్కిటిక్ ప్రాంత రక్షణ, ఉద్రిక్తతల నివారణ కోసం 'భవిష్యత్తులో చేసుకోబోయే ఒప్పందం' కోసం విధివిధానాలను రూపొందించే విషయంలో నార్త్ అట్లాంటిక్ ట్రీటీ ఆర్గనైజేషన్ (నాటో) కార్యదర్శి జనరల్ మార్క్ రుట్టేతో డీల్ కుదిరిందని వెల్లడించారు. అయితే ఆ డీల్ వివరాలు మాత్రం బయటపెట్టలేదు. మరోవైపు 175 బిలియన్ డాలర్ల వ్యయంతో అమెరికాలో ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటు చేస్తున్న గగనతల రక్షణ వ్యవస్థ గోల్డెన్ డోమ్ మిసైల్ డిఫెన్స్ ప్రోగ్రామ్‌ను గ్రీన్‌లాండ్‌కు కూడా విస్తరించే అంశంలో చర్చలు జరిగాయని పేర్కొన్నారు. దావోస్‌లో ఆయన ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో సమావేశమయ్యారు. అనంతరం మీడియాతో మాట్లాడు తూ.. జెలెన్‌స్కీతో భేటీ సుహృద్భావ వాతావరణంలో జరిగిందని తెలిపారు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌ను తమ అధికారులు నేడో రేపో కలుస్తారని చెప్పారు.ఁగ్రీన్‌లాండ్ విషయంలో డెన్మార్క్ తన విధానాన్ని మరోసారి స్పష్టంచేసింది. తమ దేశ సార్వభౌమత్వంపై ఎవరితోనూ బేరసారాలు నిర్వహించబోమని ఆ దేశ ప్రధాని మెట్టీ ఫ్రెడరిక్‌సెన్ తేల్చి చెప్పారు. గురువారం ఆమె ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. 'ఆర్కిటిక్ భద్రత నాటో కూటమి మొత్తానికి సంబంధించినది. డెన్మార్క్ రాజ్యం గురించి నాటోకు పూర్తి అవగాహన ఉంది. మా దేశ భద్రత, పెట్టుబడులు, ఆర్థిక అంశాలపై చర్చలకు మేము ఎల్లప్పుడూ సిద్ధమే. సార్వభౌమత్వం విషయంలో మాత్రాం బేరసారాలు నిర్వహించలేం' అని స్పష్టంచేశారు. మరోవైపు ట్రంప్ విధానాలతో చికాకు పడిన యూరప్ దేశాలు మరింతగా ఏకమవుతున్నాయి. అట్లాంటిక్ ప్రాంతంలో భవిష్యత్తులో ఎలాంటి ఉద్రిక్తతలు తలెత్తకుండా చూసే కొత్త చార్టర్ (ఒప్పందం) రూపకల్పనకు యూరోపియన్ యూనియన్ (ఈయూ) కూటమిలోని దేశాల అధినేతలు గురువారం అత్యవసరంగా సమావేశమయ్యారు. కాగా, గ్రీన్‌లాండ్ వివాదంపై పుతిన్ స్పందించారు. బుధవారం రాత్రి నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గ్రీన్‌లాండ్ వివాదం రష్యాకు సంబంధం లేనిదని తేల్చి చెప్పారు.

## కోటప్పకొండ - కొత్తపాలెం రోడ్ ప్రారంభం

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ కోటప్పకొండ శ్రీ త్రికోటేశ్వరస్వామి వారి భక్తులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు. కోటప్పకొండ – కొత్తపాలెం గ్రామాల మధ్య పంచాయతీరాజ్ శాఖ నిధులతో నిర్మించిన నూతన రహదారిని ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు. గురువారం కోట్పకొండ క్షేత్ర దర్శనం అనంతరం కొండ దిగువన ఉన్న శివస్థూపం వద్ద ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం రోడ్డుపై నడుస్తూ నాణ్యతను పరిశీలించారు. రూ. 3.9 కోట్ల నిధులతో 8 కిలోమీటర్ల మేర ఈ నూతన రహదారిని నిర్మించారు. గత అసెంబ్లీ సమావేశాల్లో స్థానిక శాసన సభ్యులు డాక్టర్ అరవింద్ బాబు భక్తుల సౌకర్యార్థం ఈ రోడ్డు నిర్మాణం చేపట్టాలని పవన్ కళ్యాణ్ కి అర్జీ ఇచ్చారు. శివరాత్రి ఉత్సవాలలోపు రోడ్డు నిర్మిస్తామని ఉప ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. కోటప్పకొండ – కొత్తపాలెం మధ్య నిర్మించిన ఈ రోడ్డుతో శివరాత్రి ఉత్సవాలకు వచ్చే సుమారు లక్షన్నర మంది భక్తుల ప్రయాణ కష్టాలు తీరనున్నాయి. కొత్తపాలెం గ్రామ పరిసరాల్లోని రైతులకు, గోనేపూడి పాఠశాలకు వెళ్లే విద్యార్థులకు ఇబ్బందులు తొలగనున్నాయి. రోడ్డు ప్రారంభోత్సవం సందర్భంగా గోనేపూడి పాఠశాల విద్యార్థులు పవన్ కళ్యాణ్ ని కలిసి తమ కోసం రహదారి సౌకర్యం కల్పించినందుకు ధన్యవాదాలు తెలిపారు. గోనేపూడి జిల్లా పరిషత్ పాఠశాలకు క్రీడా మైదానంతోపాటు సౌకర్యాలు కల్పించాలని కోరుతూ వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక శాసన సభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు, జనసేన నరసరావుపేట ఇంచార్జ్, రాష్ట్ర కార్యదర్శి శ్రీ సయ్యద్ జిలాని, జిల్లా కలెక్టర్ శ్రీమతి కృత్తికా శుక్లా తదితరులు పాల్గొన్నారు.

త్రికోటేశ్వర స్వామి దర్శనానంతరం ఆలయ ప్రాంగణంలో కొండ చుట్టూ గిరిప్రదక్షిణ మార్గం నిర్మాణానికి సంబంధించి రూపొందించిన లే అవుట్ ని పరిశీలించారు. పల్నాడు రేంజ్ డీఎఫ్ఓ జి. కృష్ణప్రియ అటవీ మార్గంలో రోడ్డు సౌకర్యం ఏర్పాటు చేయాల్సిన ప్రదేశాన్ని చూపించారు. అటవీశాఖ నుంచి ఇవ్వాల్సిన అనుమతుల ప్రక్రియను వివరించారు. కోటప్పకొండ గిరిప్రదక్షణకు వచ్చే భక్తుల సంఖ్య రాను రాను పెరుగుతున్న నేపథ్యంలో త్వరితగతిన గిరిప్రదక్షణ మార్గం నిర్మాణ ప్రక్రియ పూర్తి చేసేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ అధికారులకు ఆదేశించారు.

అనంతరం కోటప్పకొండ ఘాట్ రోడ్డులో అటవీశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వనవిహారి జింకల పార్కును పవన్ కళ్యాణ్ సందర్శించారు. పార్కులోనికి వెళ్లి జింకలకు స్వయంగా ఆహారం అందించారు. ఈ జింకల పార్కులో మచ్చల జింకలు ఉన్నాయని, జింకల సంరక్షణకు, వాటికి ఇబ్బందులు కలగకుండా పర్యాటకుల సందర్శనకు ఏర్పాట్లు చేసినట్టు అటవీశాఖ అధికారులు ఆయనకు వివరించారు. వనవిహారి పార్కుకు అనుసంధానంగా ఉన్న అటవీ భూభాగాన్ని పార్కులో ఉన్న వివిధ రకాల పక్షి జాతుల వివరాలు తెలియజేశారు. పార్కులో ఉన్న వృక్ష జాతుల వివరాలు, వాటి వల్ల కలిగే ఉపయోగాలను పవన్ కళ్యాణ్ అటవీశాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. పార్క్ సందర్శన నిమిత్తం ఏర్పాటు చేసిన ట్రైన్ ను పరిశీలించి, దాని నిర్వహణ తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు.



**FORM NO. 14**
[See Regulation 33(2)]
By Regd. A/D, Dasti failing which by Publication

**OFFICE OF THE RECOVERY OFFICER - I/II**
**DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD (DRT 1)**
**3rd Floor, Triveni Complex Abids, Hyderabad 500001**

**DEMAND NOTICE**

**NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961.**

**RC/270/2025** **13-01-2026**

**STATE BANK OF INDIA**
**Versus**
**SYED RABBANI SYED**

**To**
**(CD 1) Syed Rabbani Syed S/o. Syed Gilani,** Aged 32 Years, Occ: Service, R/o. H.No. 4-37, Daggubadu, Prakasam, Andhra Pradesh-523190 Also At: H.No. 6-1-7-7/1, Khairatabad, Lakshmi Nagar, Near Railway Gate, Hyderabad, Hyderabad District-50004. Also At: Technology Head, Infosys BPM Limited, Survey No. 210, ISB Road, Lingampally RD, Manikonda, Telangana-500032.

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding Officer, DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD (DRT 1) in **OA/91/2025** an amount of **Rs. 25,44,592/- (Rupees Twenty Five Lakhs Forty Four Thousands Five Hundred Ninety Two Only)** along with pendentellite and future interest @ 11.75% Simple Interest Yearly w.e.f. **25/02/2025** till realization and costs of **Rs. 86,000/- (Rupees Eighty Six Thousands Only)** has become due against you (Jointly and severally/ Fully/Limited).

2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.
4. You are hereby ordered to appear before the undersigned on **24/02/2026** at 10:30 a.m. for further proceedings.
5. In addition to the sum aforesaid, you will also be liable to pay.
   (a) Such interests as is payable for the period commencing immediately after this notice of the certificate /execution proceedings.
   (b) All costs, charges and expenses incurred in respect of the Service of this notice and warrants and other processes and all other proceedings taken for recovering the amount due.

Given under my hand and the seal of the Tribunal, on this date: **13/01/2026**
**PP**

**RECOVERY OFFICER**
**DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD (DRT 1)**

## తెలుగు రాష్ట్రాల మీదుగా అమృత్ భారత్

కేరళలోని తిరువనంతపురం నుంచి దేశవ్యాప్తంగా 4 అమృత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను ప్రధాని నరేంద్రమోదీ గురువారం ప్రారంభించనున్నారు. ఇప్పటికే చర్లపల్లి–ముజఫర్‌పూర్ (బిహార్) మధ్య ఒక అమృత్ భారతే సవలందిస్తుండగా, తాజాగా ప్రారంభం కానున్న తిరువనంతపురం– చర్లపల్లి వీక్లీ ఎక్స్‌ప్రెస్ తెలంగాణకు రెండోది కావడం గమనార్హం. జనవరి 27నుంచి ప్రయాణికులకు అందుబాటులోకి రానున్న రైలు ప్రతి మంగళవారం ఉదయం 7గంటలకు చర్లపల్లి నుంచి బయలుదేరి.. మరుసటి రోజు మధ్యాహ్నం 2.45 నిమిషాలకు తిరువనంతపురం చేరుకుంటుంది. తిరిగి బుధవారం సాయంత్రం తిరువనంతపురంలో మొదలై, గురువారం రాత్రి 11.30 గంటలకు చర్లపల్లికి చేరుకోనుంది. తెలంగాణలోని నల్గొండ, మిర్యాలగూడ.. ఏపీలోని సత్తెనపల్లి, గుంటూరు, తెనాలి, బాపట్ల, ఒంగోలు, నెల్లూరు, రేణిగుంటల మీదుగా రైలు ప్రయాణిస్తుంది. ప్రయాణికులు శుక్రవారం నుంచి రైల్‌వన్ యాప్ లేదా టికెట్ కౌంటర్ల ద్వారా టికెట్లు బుక్ చేసుకోవచ్చని అధికారులు తెలిపారు. ఈ రైళ్లు పూర్తిగా నాన్‌ఏసీ అయినప్పటికీ, వందేభారత్ తరహాలో ఆధునిక సౌకర్యాలు ఉన్నాయి. ఈ రైలులో 8 స్లీపర్ క్లాస్ కోచ్‌లు, 11 జనరల్ సెకండ్ క్లాస్, 2 దివ్యాంగుల కోచ్‌లతో పాటు ఒక ప్యాంట్రీకార్ ఉంటాయి. రెండు చివర్ల ఇంజన్లు ఉండడం వల్ల త్వరగా వేగం పుంజుకుంటుంది. మెరుగైన ఎర్గొనామిక్ డిజైన్, ప్రతిసీటు వద్ద చార్జింగ్ పాయింట్లు, ఫోల్డబుల్ స్నాక్ టేబుల్స్‌తో పాటు ప్రతి కోచ్‌లో సీసీటీవీ పర్యవేక్షణ, సెన్సార్ ఆధారిత ట్యాప్‌లు, మోడరన్ టాయిలెట్లు, ఎలక్ట్రో–న్యూమాటిక్ ఫ్లషింగ్ తదితర ప్రయోజనాలున్నాయి. దివ్యాంగులకు అనుకూలంగా స్పెషల్ కోచ్‌లు, వీల్‌చైర్ రాంప్‌లు, ఆన్‌బోర్డ్ ఫుడ్ సర్వీస్ వంటివి ఉంటాయని అధికారులు వెల్లడించారు.

## ఒంగోలు జాతి వృషభ రాజములు రాష్ట్రానికి గర్వకారణం

### మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు

ఆంధ్రప్రదేశ్‌కు అంతర్జాతీయ ఖ్యాతిని తెచ్చిన ఒంగోలు జాతి వృషభ రాజములు రాష్ట్రానికి గర్వకారణమని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు. ఇటువంటి పోటీలు సంప్రదాయ సంస్కృతిని పరిరక్షించడమే కాకుండా, పశుపోషణ రంగానికి మరింత ప్రోత్సాహం అందిస్తాయన్నారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు 30వ వర్ధంతిని. పురస్కరించుకుని చిలకలూరిపేట శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆధ్వర్యలో ఒంగోలు జాతి వృషభ రాజములు బలప్రదర్శన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపీ గనులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర , సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు గురువారం పాల్గొని పోటీలు తిలకించారు. ఎడ్లపందాల్లో విజయం సాధించిన యజమానులకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. గుంటూరు మిర్చి మార్కెట్ యార్డు చైర్మన్ మన్నవ సుబ్బారావు , మాజీ ఎమ్మెల్సీ ఏ.ఎస్.రామకృష్ణ , స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# హైవేపై అగ్ని కీలలు

**నంద్యాల, జనవరి 22**

మూడు నెలల క్రితం కర్నూలు జిల్లా చిన్నటేకూరు వద్ద జాతీయ రహదారిపై ఓ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు అగ్నికి ఆహుతై 19 మంది సజీవదహనమయ్యారు. ఆ భయానక ఘటనను మరువక ముందే నంద్యాల జిల్లాలో జరిగిన మరో ఘటన తీవ్ర అలజడి రేపింది. నెల్లూరు నుంచి హైదరాబాద్ వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు టైరు పేలడంతో అదుపుతప్పి డివైడర్‌ను దాటి రోడ్డుకు అవతలివైపు ఎదురుగావస్తున్న కంటైనర్‌ను ఢీకొట్టింది. ఆ సమయంలో కంటైనర్‌లో సంభవించిన మంటలు బస్సుకు కూడా అంటుకోవడంతో అవి పూర్తిగా కాలి బూడిదయ్యాయి. అయితే ప్రయాణికులు అప్రమత్తంగా ఉండటంతో భారీ ప్రాణనష్టం తప్పింది. ఈ ప్రమాదంలో ఇద్దరు సజీవ దహనం కాగా, మరొకరు తీవ్రంగా గాయపడి మృతిచెందారు. బస్సులో ఉన్న 36 మంది ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు. 14 మందికి స్వల్ప గాయాలయ్యాయి.

ఏఆర్ అండ్ బీసీవీఆర్ ప్రైవేట్ ట్రావెల్స్‌కు చెందిన ఏసీ స్లీపర్ బస్సు బుధవారం రాత్రి 8:30 గంటలకు 36 మంది ప్రయాణికులతో శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు నుంచి హైదరాబాద్‌కు బయల్దేరింది. 40వ జాతీయ రహదారిపై రాత్రి 1:15 గంటలకు శిరివెళ్ల మెట్ట వద్ద బస్సు ముందు టైరు (కుడివైపు) పేలింది. దీంతో ఒక్కసారిగా అదుపుతప్పిన బస్సు.. డివైడర్ ఎక్కి దాదాపు వంద మీటర్ల మేర దానిమీదే ప్రయాణించింది. ఆ తర్వాత హైవేకి కుడివైపున హైదరాబాద్ నుంచి కడప వైపు వెళ్తున్న కంటైనర్ లారీని ఢీకొట్టింది. దీంతో బస్సులోని ప్రయాణికులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. ప్రమాదం నుంచి బయటపడేందుకు ప్రయత్నించగా బస్సు మెయిన్ డోర్ తెరుచుకోలేదు. దీంతో కొందరు బస్సు వెనుక వైపు ఉన్న ఎమర్జెన్సీ తలుపులను ధ్వంసం చేసి బయటపడ్డారు. రహదారిపై వెళ్తున్న



వాహనదారులు, శిరివెళ్లకు చెందిన కొందరు యువకులు చొరవచూపి మరికొన్ని అద్దాలు పగలగొట్టి మిగిలినవారిని కూడా బయటకు లాగారు. దీంతో బస్సులోని 36 మంది ప్రాణాలతో బయటపడ్డారు. గాయపడిన వైభవ్, హేమంత్, వినీత, మంజువాణి, మరికొందరిని చికిత్స నిమిత్తం నంద్యాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

కంటైనర్ లారీ ఎలక్ట్రికల్ స్కూటర్ల లోడుతో బుధవారం హైదరాబాద్ నుంచి పోరుమామిళ్లకు బయల్దేరింది. శిరివెళ్ల మెట్ట వద్ద అదుపుతప్పిన ట్రావెల్స్ బస్సు.. ఈ లారీని ఢీకొట్టడంతో అది జాతీయ రహదారి నుంచి సర్వీస్ రోడ్డులోకి పడిపోయింది. ఈ ఘటనలో ట్రావెల్స్ బస్సు డ్రైవర్, లారీ డ్రైవర్ వారివారి క్యాబిన్లలో ఇరుక్కుపోయారు. ఈ క్రమంలో లారీలో మంటలు చెలరేగి ఎలక్ట్రికల్ స్కూటర్లకు అంటుకున్నాయి. ఆ మంటలను చూసి బస్సులోని ప్రయాణికుల్లో ఆందోళన నెలకొంది. కొందరు బస్సు అద్దాలను ధ్వంసం చేసి బయటకు దూకారు. స్థానికులు, ఇతర వాహనదారులు శ్రమించి మిగిలిన వారిని బయటకు తీశారు. ఆ తర్వాత కొన్ని నిమిషాలకే కంటైనర్ నుంచి మంటలు ట్రావెల్స్ బస్సుకు వేగంగా వ్యాపించాయి. మంటల తీవ్రత అధికమై బస్సు అగ్ని కీలకల్లో చిక్కుకుంది. దీంతో బస్సు క్యాబిన్‌లో ఇరుక్కుపోయిన డ్రైవర్ దుస్సా ఓబులేసు అలియాస్ భాస్కర్ (47) సజీవ దహనమయ్యాడు. కంటైనర్ లారీలో ఇరుక్కుపోయిన డ్రైవర్ నవీన్‌కుమార్ (25) సైతం మంటల్లో చిక్కుకుని మాంసపు ముద్దయ్యాడు. లారీలోని మరో డ్రైవర్ అభిషేక్ (25) రహదారిపైకి ఎగిరిపడడంతో తీవ్ర గాయాలపాలై అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. అగ్నిమాపక సిబ్బంది అక్కడకు చేరుకుని కంటైనర్ లారీ, బస్సు నుంచి ఎగిసిపడుతున్న మంటలను అదుపు చేశారు. రాష్ట్ర మైనార్టీ, న్యాయ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్, ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ, నంద్యాల ఎస్పీ సునీల్ షెరాన్‌లు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ఈ ప్రమాదంలో బస్సు డ్రైవర్, లారీలోని ఇద్దరు డ్రైవర్లు ఘటనా స్థలంలోనే మృతి చెందారు. ఈ ముగ్గురినీ కడప పట్టణానికి చెందిన వారిగా పోలీసులు గుర్తించారు. బస్సు ప్రమాదానికి కారణమైన డ్రైవర్ దుస్సా ఓబులేసు అలియాస్ భాస్కర్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు.

## మేడారం జాతరకు వెళ్లే భక్తులకు.. రైల్వే శాఖ గుడ్ న్యూస్



జయశంకర్ భూపాలపల్లి బ్యూరో/ మేడారం (నినాదం): మేడారం మహాజాతరకు వెళ్లే భక్తులకు దక్షిణ మధ్య రైల్వే శాఖ గుడ్ న్యూస్ చెప్పింది. ఆసియా ఖండంలోనే అతిపెద్ద ఆదివాసి గిరిజన జాతరగా పేరొందిన మేడారం మహా జాతరకు ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు ప్రకటించింది. ఈనెల 28, 29వ తేదీల్లో మొత్తం 28 స్పెషల్ ట్రైన్స్ నడపనున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు.

**స్పెషల్ ట్రైన్స్ నడిచే రూట్స్ ఇవే:**
సికింద్రాబాద్ టు మంచిర్యాల్, మంచిర్యాల్ టు సికింద్రాబాద్, సికింద్రాబాద్ టు సిర్పూర్ కాగజ్ నగర్, సిర్పూర్ కాగజ్ నగర్ టు సికింద్రాబాద్, నిజామాబాద్ టు వరంగల్, వరంగల్ టు నిజామాబాద్, కాజీపేట్ టు ఖమ్మం, ఖమ్మం టూ కాజీపేట, ఆదిలాబాద్ టు కాజీపేట, కాజీపేట టు ఆదిలాబాద్ రూట్లలో ఈ స్పెషల్ ట్రైన్స్ రాకపోకలు సాగిస్తా యని వెల్లడించింది. మేడారం భక్తుల కోసం తెలంగాణ ఆర్టీసీ కూడా ప్రత్యేక బస్సులను నడుపు తున్నది. ఈ నెల 28 నుంచి నాలుగు రోజులపాటు మేడారం మహా జాతర జరగనున్న విషయం తెలిసిందే. ప్రభుత్వం ఇప్పటికే జాతరకు సంబంధించిన ఏర్పాట్లు అన్ని పూర్తి చేసింది. వన దేవతలను దర్శించుకునేందుకు రాష్ట్రం నలుమూలల నుంచే కాకుండా పక్క రాష్ట్రాల నుంచి కూడా భక్తులు పెద్ద ఎత్తున తరలిరానున్నారు.

## ట్రాఫిక్ సమస్య పరిష్కారానికై ప్రత్యేక చర్యలు

### పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ



శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) : ట్రాఫిక్ సమస్య పరిష్కారానికై ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. గురువారం హాఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని వైశాలి నగర్ నుండి మసీదు బండ వైపు రోడ్డులో గల రైల్వే అండర్ పాస్ వద్ద నిత్యం తీవ్ర ట్రాఫిక్ సమస్యతో ఇబ్బందులకు గురవుతున్నామని కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు రైల్వే అండర్ పాస్ వద్ద ట్రాఫిక్ సమస్య పరిష్కారానికై తీసుకోవాల్సిన చర్యలపై పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, ట్రాఫిక్ డీసీపీ సాయి మనోహర్, అడిషనల్ ట్రాఫిక్ డీసీపీ హన్మంత రావు, ట్రాఫిక్ ఏసీపీ చంద్రశేఖర్ రెడ్డి, ట్రాఫిక్ సిఐ సురేష్ పలు కాలనీల అసోసియేషన్ సభ్యులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రాఫిక్ సమస్యను శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామని, ప్రత్యామ్నాయ మార్గాలను చూడాలని, ప్రజల ట్రాఫిక్ ఇక్కట్లను తీర్చాలని, ట్రాఫిక్ సమస్య పరిష్కారానికై తీసుకోవాల్సిన చర్యలపై చర్చించడం జరిగిందన్నారు. భవిష్యత్తుల దృష్ట్యా పెట్టుకొని ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు తీర్చే విధంగా చర్యలు చేపడతామన్నారు. ట్రాఫిక్ సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని, త్వరితగతిన పరిష్కరించి ప్రజలకు సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం అధికారులు డిఈ ఆనంద్, ఏఈ భాస్కర్, నాయకులు, కార్యకర్తలు, కాలనీల అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లిలో ఎన్నికల సందడి

**రిజర్వేషన్ల ఖరారుతో రాజుకున్న రాజకీయ వేడి**

**మున్సిపల్ చైర్మన్ పీఠంపై ప్రధాన పార్టీల కన్ను**

**అభ్యర్థుల ఎంపికపై ప్రధాన పార్టీల కసరత్తు**






**మెట్ పల్లి జనవరి: 22( నినాదం) :** మున్సిపాలిటీ ఎన్నికల కోలాహలం మొదలైంది. ఇటీవల మెట్ పల్లి మున్సిపల్ చైర్మన్, వార్డుల స్థానాలకు సంబంధించి రిజర్వేషన్లు ఖరారు కావడంతో ఆశావహులు ఎన్నికల రణరంగానికి సిద్ధమవుతున్నారు. రిజర్వేషన్ల ఖరారుతో ప్రధాన రాజకీయ పార్టీలు ఎన్నికల్లో పోటీ చేసి గెలుపే లక్ష్యంగా దృష్టి సారించాయి. ఇప్పటికే వార్డుల వారీగా అభ్యర్థుల ఎంపికను పూర్తి చేయడానికి అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నారు. వచ్చే రెండు మూడు రోజుల్లో ఎన్నికల నోటిఫికేషన్ రాగానే ప్రధాన పార్టీలు తమ అభ్యర్థులను ఖరారు చేస్తూ ప్రకటన వెలువడే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

**2004లో మున్సిపల్‌గా ఏర్పాటు...!**

మెట్ పల్లి మేజర్ గ్రామ పంచాయతీ నుంచి 2004లో పురపాలక సంఘం గ్రేడ్ 3గా ఏర్పాటైంది. కాగా మునిసిపాలిటీ ఎన్నికలు ఇక్కడ అయిదో సారి జరగనున్నాయి. పురపాలక సంఘ ఏర్పాటు తర్వాత ఇక్కడ 2005, 2014, 2020 ఎన్నికలు జరగగా 2010 నుంచి 2014 వరకు ప్రత్యేక అధికారుల పాలన కొనసాగింది. 2026లో మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి త్వరలోనే నోటిఫికేషన్ రానుండడంతో ఇప్పటికే ఎన్నికల బరిలో ఉండే చాలా మంది నేతలు గెలుపే లక్ష్యంగా తమ ప్రయత్నాలు మొదలు పెట్టారు. పార్టీల చేరికలు సైతం జోరందుకున్నాయి.

**పూర్తయిన రిజర్వేషన్ల, ఓటరు లిస్టు ప్రక్రియ..**

మెట్ పల్లి మున్సిపాలిటీలో ఉన్న 26 వార్డుల పరిధిలో ఇటీవల విడుదల చేసిన ఓటర్ల తుది జాబితా ప్రకారం మొత్తం ఓటర్లు 46,201 ఉన్నారు. ఇందులో మహిళా ఓటర్లు 23,917 ఉండగా పురుషులు 22,283 ఉన్నారు. అయితే మునిసిపల్ ఎన్నికల ఓటర్ల తుది జాబితా విడుదల కావడంతో ప్రభుత్వ ఇటీవల వార్డులకు సంబంధించి రిజర్వేషన్లను సైతం ప్రకటించింది. ఇప్పటికే మున్సిపల్ పరిధిలోని 26 వార్డులకు వార్డుల్లో పోలింగ్ స్టేషన్ల వారిగా ఫొటోలతో కూడిన ఓటర్ జాబితాను అధికారులు ప్రకటించారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు, ఎన్నికల సిబ్బందికి సంబంధించి అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. బ్యాలెట్ పద్ధతిలో జరగనున్న ఎన్నిక కోసం బ్యాలెట్ బాక్సులతో పాటు ఎన్నికల సామగ్రిని సిద్ధం సిద్ధం చేసే పనిలో అధికారులు నిమగ్నమై ఉన్నారు. కాగా ఇప్పటికే కులాల వారీగా, వార్డుల వారీగా ఓటర్ల విభజన ప్రక్రియతో పాటు, వార్డుల రిజర్వేషన్ల ప్రక్రియ కూడా పూర్తయింది.

**మెట్ పల్లిలో ప్రారంభమైన ఎన్నికల సందడి..**

మెట్ పల్లి మున్సిపాలిటీ పరిధిలో ఎన్నికల సందడి ప్రారంభమైంది. మునిసిపల్ పీఠంపై అధికార కాంగ్రెస్ సహా బీఆర?స్, బీజేపీలు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాయి. ఏ వార్డు నుంచి ఎవరిని బరిలో ఉంచాలన్న దానిపై పార్టీ పెద్దలు కసరత్తు చేస్తున్నారు. అయితే పలువురు ఆశావాహులు ఇప్పటికే ఆయా పార్టీల పెద్దల వద్ద టికెట్ కోసం ప్రయత్నాలు మొదలుపెట్టారు. ఇక మునిసిపల్ చైర్మన్ పీఠం జనరల్ రావడంతో ఆశా వహుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది.

**అభ్యర్థుల ఎంపికపై కసరత్తు..**

మెట్ పల్లి మున్సిపాలిటీలో ఎన్నికలు అయిదో సారి కావడంతో ఆశావాహుల సంఖ్య అధికంగా ఉంది. అధికార కాంగ్రెస్ లో తీవ్రమైన పోటీ ఉన్నప్పటికీ అభ్యర్థుల ఎంపికపై కసరత్తు చేస్తున్నారు. అయితే అభ్యర్థుల ఎంపికపై ఇబ్బందికరంగా మారిందని ఆ పార్టీ నేతలే చెబుతున్నారు. బీఆర?స్ సైతం అభ్యర్థుల ఎంపికలో ఆచితూచి ముందుకు సాగుతోంది. బీజేపీ శ్రేణులు కూడా ఈసారి ఎన్నికల్లో గట్టి పోటీ ఇచ్చే అవకాశం ఉంది. అదేవిధంగా ఎంఐఎం పార్టీ, జనసేన, టీఆర్పీతో పాటు ఇతర పార్టీలు సైతం ఎన్నికల్లో పోటీ చేయడానికి అవసరమైన కసరతులు చేస్తున్నాయి. ఎవరికివారు ప్రధాన పార్టీ నేతలతో పాటు స్వతంత్రంగా బరిలో దిగే అభ్యర్థుల సైతం గెలుపు పై ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఏదేమైనా ఈ ఎన్నికల్లో ఎవరిది పైచేయి అనేది తెలియాలంటే మరికొన్ని రోజులు వేచి చూడాల్సిందే.

## పాలన చేతగాక - రాజకీయ కక్ష సాధింపు

**బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు సామల్ల సాయి ప్రేమ్**

**సిద్దిపేట జనవరి 22,(నినాదం):**
బిఆర?స్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు సీట్ నోటీసులు ఇవ్వడం పై తీవ్రంగా ఖండించారు బీఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు సామల్ల సాయి ప్రేమ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలన చేతగాక రాజకీయ కక్ష సాధింపు ప్రభుత్వం చేపడుతుం దన్నారు. మొన్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు నేడు కేటీఆర్ కి నోటీస్ లు ఇవ్వడం ప్రభుత్వ డైవర్ట్ పాలిటిక్స్ చేస్తుంది. అన్నారు మున్సిపాలిటీ ఎన్నికలను కాంగ్రెస్ సర్కార్ డైవర్ట్ చేస్తుంది.అన్నారు పాలన గాలికి వదిలి సమస్యల నుండి ప్రజల దృష్టిని మళ్లించడానికి చేస్తున్న కక్ష సాధింపు రాజకీయాలు.అని విమర్శించారు.ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ నేతలకు నోటీసులు ఇవ్వడం హాస్యాస్పదంగా మారిందన్నారు.


**यूनियन बैंक Union Bank of India**
**రాజేంద్ర నగర్ (SOL ID: 14311) - మహబూబ్‌నగర్ రీజియన్,**
ఫోన్: 7057504994, ఇ-మెయిల్: ubin0814318@unionbankofindia.bank

Ref: 14311/SARFAESIA/Demand Notice/51832574/2025-26 Date: 30.12.2025

**సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు**

**దిగువవారికి: (1) దరఖాస్తుదారు: శ్రీ మలిపటేల్ చెన్నకేశవులు, తండ్రి ఎం జనార్ధన్ గౌడ్, చిరునామా:** ఇంటి నెం. 10-53, ప్లాట్ నెం. 113, శాంతి నగర్ మార్గు, మహబూబ్ నగర్, మహబూబ్ నగర్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం - 509001, మొబైల్ నెం. 8106483137. **(2) సహ-దరఖాస్తుదారు: శ్రీమతి మలిపటేల్ హేమలత భర్త మలిపటేల్ చెన్నకేశవులు, చిరునామా:** ఇంటి నెం. 10-53, ప్లాట్ నెం. 113, శాంతి నగర్ మార్గు, మహబూబ్ నగర్, మహబూబ్ నగర్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం - 509001, మొబైల్ నెం. 8106483137. **(3) కో-ఆబ్లిగెంట్: శ్రీ బి రవి, తండ్రి బి రాములు, చిరునామా:** ఇంటి నెం. 12-152, వెంకటరమణ టాకీస్, జడ్చర్ల, మహబూబ్‌నగర్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం-509301, మొబైల్: 9989761857.

**సర్/మేడమ్,**
**సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(3)తో చదవబడుతూ సెక్షన్ 13(2) క్రింద నోటీసు.**
ఈ చిరునామాలో పేర్కొన్న క్ర.సంలు. 1 & 2లు గా ఉన్న మీరు మా రాజేంద్రనగర్ బ్రాంచ్ నుండి ఈ క్రింది క్రెడిట్ సౌకర్యాలను పొందారు మరియు క్ర.సం. 3 (కో-ఆబ్లిగెంట్) గా అసలు/వాయిదా/వడ్డీ తిరిగి చెల్లించుటలో విఫలమైనందున/ఖాతాలు నిర్వహించుటలో సంతృప్తిగా లేనందున ఇన్‌కం రికగ్నిషన్ అండ్ ప్రూడెన్షియల్ అకౌంటింగ్ విధానాలు, ఆర్‌బిఐ సూచనలను అనుసరించి మీ ఖాతా **29.12.2025** నాటికి నిరర్థక ఆస్తిగా వర్గీకరించబడినది. బకాయి మొత్తం **తేదీ: 30.12.2025** నాటికి **రూ. 28,14,626/- (రూపాయలు ఇరవై ఎనిమిది లక్షల పధ్నాలుగు వేల ఆరు వందల ఇరవై ఆరు మాత్రమే)** + వడ్డీ + ఈ తేదీ వరకు చార్జీలు అదనము. పైన తెలిపిన ఖాతా/లకు సంబంధించి మీరు బ్యాంక్‌కు చెందిన బకాయిల వివరములు క్రింది విధముగా ఉన్నవి.

| క్ర. సం. | సదుపాయ రకము | ఖాతా నెం. | ఎన్‌పిఎ తేదీ అనగా 30.12.2025 నాటికి రావలసిన బకాయి మొత్తం | 30.12.2025 నాటికి వర్తించని వడ్డీ | బ్యాంక్ ద్వారా ఖర్చు చేసిన చార్జీలు | మొత్తం బకాయిలు |
|---|---|---|---|---|---|---|
| 1. | HLPGN | 143130100134696 | రూ. 17,63,416/- | రూ. 36,458/- | 0 | రూ. 17,99,874/- |
| 2. | ABPTL | 143130100161335 | రూ. 9,94,009/- | రూ. 20,743/- | 0 | రూ. 10,14,752/- |
| | | మొత్తం | రూ. 27,57,425/- | రూ. 57,201/- | 0 | రూ. 28,14,626/- |

బ్యాంకుకు చెల్లించవలసిన లేదా భవిష్యత్తులో చెల్లించవలసిన బకాయిల చెల్లింపు హామీగా **శ్రీ మలిపటేల్ చెన్నకేశవులు, తండ్రి ఎం. జనార్ధన్ గౌడ్, 28.10.2016**న రుణ పత్రాలను అమలు చేసి, **డాక్యుమెంట్ నెం. MOTD 14196/2016, తేదీ: 28.10.2016 (గృహ రుణం)** ద్వారా ఈక్విటబుల్ తనఖా రూపంలో సెక్యూరిటీ ఇంటరెస్ట్‌ని సృష్టించారు.

బ్యాంకుకు చెల్లించవలసిన లేదా భవిష్యత్తులో చెల్లించవలసిన బకాయిల చెల్లింపు హామీగా **శ్రీ మలిపటేల్ చెన్నకేశవులు, తండ్రి ఎం. జనార్ధన్ గౌడ్, 08.02.2018**న రుణ పత్రాలను అమలు చేసి, **డాక్యుమెంట్ నెం. MOTD 1880/2018, తేదీ: 08.02.2018 (ABPTL)** ద్వారా ఈక్విటబుల్ తనఖా రూపంలో సెక్యూరిటీ ఇంటరెస్ట్‌ని సృష్టించారు.

[illegible]

మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యతకు సంబంధించి SARFAESIలోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8) నిబంధనలను గమనించవలసిందిగా మిమ్మల్ని కోరడమైనది.

తేది: 30.12.2025 — అధీకృత అధికారి
ప్రదేశం: మహబూబ్‌నగర్ — యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా



**केनरा बैंक కెనరా బ్యాంక్** — భారత ప్రభుత్వ రంగ సంస్థ — सिंडिकेट Syndicate
ప్రాంతీయ కార్యాలయం, అపరేషన్స్ సెక్షన్,
ప్రాంతీయ కార్యాలయం, హైదరాబాద్ నార్త్
ఇమెయిల్: oprrohyd2@canarabank.com
సెల్: +91 9966666005

**లాకర్లు బలవంతముగా తెరుచుటకు నోటీసు**

సాధారణ ప్రజానీకానికి మరియు సంబంధిత వ్యక్తులందరికీ ఈ బహిరంగ ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా ఈ నోటీసులో గల పేర్లు వ్యక్తి/లు కెనరా బ్యాంక్ (ఇ-సిండికేట్ బ్యాంక్ యొక్క బ్రాంచ్‌లతో కలుపుకొని) యొక్క దిగువ తెలిపిన బ్రాంచ్ వద్ద సేఫ్ డిపాజిట్ లాకర్ల సదుపాయమును వినియోగించుకున్నారు. సంబంధిత బ్రాంచ్ లాకర్ అద్దె బకాయిలను చెల్లించమని అభ్యర్థిస్తూ మా బ్యాంక్ రికార్డుల ప్రకారం ఇటీవల లభించిన చిరునామాల వద్ద లాకర్ అద్దెదారులు/ఎల్‌ఓఎ వారికి తిరుగు రశీదు (ఎడి)తో కూడిన రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా వ్యక్తిగత లెటర్లు/నోటీసులను ఇంతకుముందే పంపించడమైనది. నోటీసులు పంపినప్పటికీ లాకర్ అద్దెదారులు/ఎల్‌ఓఎ వారు బ్రాంచ్‌ను సంప్రదించలేదు మరియు లాకర్ అద్దె బకాయిలు చెల్లించలేదు. దిగువ పేర్కొన్న లాకర్ అద్దెదారులు మరియు వారి చట్టబద్ధవారసులను కోరడమేమనగా దీనిని తుది నోటీసుగా భావించి, అవసరమైన డాక్యుమెంట్లతో సంబంధిత బ్రాంచ్‌ను ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 30 రోజులలోగా లాకర్ యొక్క అద్దె బకాయిలను చెల్లించవలెను, విఫలమైనచో అద్దెదారులు లేదా వారి చట్టబద్ధ ప్రతినిధులు/వారసుల/ఎల్‌ఓఎ యొక్క ఏకైక నష్టము మరియు వ్యయప్రయాసాల మేరకు ఎటువంటి తదుపరి నోటీసు లేదా సమాచారం లేకుండా బ్యాంకు వారు లాకర్లను బలవంతముగా తెరిచెదరు.

| క్ర. సం. | బ్రాంచ్ పేరు/సంప్రదించు నెం. | లాకర్ బాక్సు నెం. | లాకర్ అద్దె బకాయిలు | లాకర్ అద్దెదారు పేరు & చిరునామా |
|---|---|---|---|---|
| 1 | హైదరాబాద్ అబిడ్స్ రోడ్ (00606) సెల్: 8580120400 | 533 | 2,750.00 | ముంతాజ్ ఖాటూన్, 20-1-399/6, ఫాతిమా కాలనీ, హుస్సేనియాలం, హైదరాబాద్ 500264. |
| 2 | హైదరాబాద్ అబిడ్స్ రోడ్ (00606) సెల్: 8580120400 | 152 | 17,700.00 | బోండా నరసింహ ప్రసాద్, డి.నెం. 6 3 662/బి, ఫ్లాట్ నెం. 402, 5వ అంతస్తు, కమలా నివాస్, జాఫర్ అలీ బాగ్, సోమాజిగూడ 500082. |
| 3 | హైదరాబాద్ అబిడ్స్ రోడ్ (00606) సెల్: 8580120400 | 585 | 6,720.00 | దిల్నాజ్ భర్త ఇజాజుద్దీన్ అహ్మద్, 20-3-979/5ఎ, షాగుంజ్ చౌక్, చార్మినార్ 500002 |
| 4 | హైదరాబాద్ అబిడ్స్ రోడ్ (00606) సెల్: 8580120400 | 97 | 12,965.00 | విద్యావతి భర్త లేట్ శ్రీ బి సుధాము, మనీష టవర్స్, ఫ్లాట్ నెం. 501, మాసబ్ ట్యాంక్ 500029. |
| 5 | హైదరాబాద్ అబిడ్స్ రోడ్ (00606) సెల్: 8580120400 | 56 | 12,980.00 | శ్రీరాములు రెడ్డి డి, ఫ్లాట్ నెం. 10, ప్లాట్ నెం. 38-ఎ, విజయ విహార్ పార్ట్‌మెంట్స్, ఎల్‌బి నగర్ మున్సిపాలిటీ, గ్రీన్‌హిల్ కాలనీ, రోడ్ 2, ఆర్ కె పురం 500035. |
| 6 | హైదరాబాద్ బంజారాహిల్స్-2 (13006) సెల్: 9916268539 | 127 | 1,283.00 | మేక వీరస్వామి, 8-2-468/1/బి, సారుబాగ్, రోడ్డు నెం. 5, బంజారాహిల్స్ 500034 |
| 7 | హైదరాబాద్ బంజారాహిల్స్-2 (13006) సెల్: 9916268539 | 17 | 3,540.00 | ఇ సిద్దార్థ రావు టిడిఎస్‌ఎటి ఎ 61 ఎన్‌డిఎస్‌ఇ 14వ అంతస్తు, హోటల్ సామ్రాట్ 110003 |
| 8 | హైదరాబాద్ బంజారాహిల్స్-2 (13006) సెల్: 9916268539 | 1 | 3,540.00 | హీన శ్రీవాస్తవ ఎం నోమినీ పాత ఎస్‌బి 1/14831 నోమినీ పాత ఎస్‌బి 1/14831 నోమినీ పాత ఎస్‌బి 1/14831 500034 |
| 9 | హైదరాబాద్ బంజారాహిల్స్-2 (13006) సెల్: 9916268539 | 157 | 1,801.00 | కల్పన బర్మేచ 208/ఎ, ఎక్స్‌ప్రెస్ అపార్ట్‌మెంట్స్, రెడ్ హిల్స్ 500034 |
| 10 | హైదరాబాద్ బంజారాహిల్స్-2 (13006) సెల్: 9916268539 | 291 | 8,260.00 | సయ్యద్ లైక్ అలీ 8-2-469/6 రోడ్ నెం. 5, బంజారాహిల్స్ 500034 |
| 11 | హైదరాబాద్ బంజారాహిల్స్-2 (13006) సెల్: 9916268539 | 27 | 8,260.00 | సయ్యద్ మొజామ్ అలీ హైదర్ 401 వాలీ వ్యూ అపార్ట్‌మెంట్స్ బంజారాహిల్స్ రోడ్ నెం. 6 500034 |
| 12 | హైదరాబాద్ బంజారాహిల్స్-2 (13006) సెల్: 9916268539 | 149 | 12,980.00 | లలిత గుప్త జి-2, విడుసి విల్లా, ప్లాట్ నెం. 21, రోడ్ నెం. 14, బంజారాహిల్స్ 500034 |
| 13 | హైదరాబాద్ బంజారాహిల్స్-2 (13006) సెల్: 9916268539 | 56 | 12,980.00 | ఇషాన్ లతీఫ్ అపార్ట్‌మెంట్ నెం. 101, టవర్ 2 10-5-38/1, ఆనంద్ రెసిడెన్సీ అహ్మెద్‌నగర్ రోడ్డు, మసాబ్ ట్యాంకు 500028 |
| 14 | హైదరాబాద్ సుల్తాన్ బజార్ (00844) సెల్: 7032047616 | 135 | 2,307.00 | పి నరేందర్ గౌడ్ ఫ్లాట్ నెం. 52, సంస్కృతి లేక్ వ్యూ అపార్ట్‌మెంట్, వెంకటేశ్వర దేవాలయం దగ్గర, ఎంఎంటి నగర్, నాచారం 500076 |
| 15 | హైదరాబాద్ సుల్తాన్ బజార్ (00844) సెల్: 7032047616 | 114 | 8,260.00 | సునిటి డి.నెం. 4 5 753, జయన్ గంగ సుల్తాన్ బజార 500027 |
| 16 | హైదరాబాద్ టోలిచౌకి (03459) సెల్: 8884504438 | 244 | 8,260.00 | ఎం పురుషోత్తం తండ్రి ఎం కృష్ణయ్య 1-60/30/115/134 అంజయ్య నగర్ 500032 |
| 17 | హైదరాబాద్ టోలిచౌకి (03459) సెల్: 8884504438 | 84 | 6,046.00 | మొహమ్మద్ అలీ తంజీమ్ తండ్రి టి అజీజ్ ఇక్బాల్ వల్లానెం. ఎఇ 45 మంత్రి యుఫోరియ మంచిరేవుల రాజేంద్రనగర్ 500075 |
| 18 | హైదరాబాద్ టోలిచౌకి (03459) సెల్: 8884504438 | 72 | 25,724.00 | ఫాతిమా ఉన్నీస భర్త అబ్దుల్ రహ్మాన్ ఖాన్ 12 2 718 2 ఎ నానల్ నగర్ టోలిచౌకి 50008 |
| 19 | హైదరాబాద్ టోలిచౌకి (03459) సెల్: 8884504438 | 203 | 25,960.00 | కెఆర్ నవీన్ కుమార్ రెడ్డి తండ్రి కె సత్యపాల్ రెడ్డి 2-2-1105/9/12/1, ఫ్లాట్ నెం. 301, తిలక్ నగర్, ముషీరాబాద్, నల్లకుంట 500044. |
| 20 | సికింద్రాబాద్ ఎం.జి. రోడ్డు (00616) సెల్: 7249497274 | 220 | 8,177.00 | పరంజిత్ సింగ్ 1051, ఎస్. రాక్‌ఫెల్లర్, సవిత, ఒంటారియో 91761 యుఎస్ఎ 1111 |
| 21 | సికింద్రాబాద్ ఎం.జి. రోడ్డు (00616) సెల్: 7249497274 | 324 | 8,260.00 | కుమార్ శ్యాంసుందర్ ఎ ఫ్లాట్ నెం. 402, సులోచన సదాన్‌స్ట్రీ వెస్ట్ మారేడ్‌పల్లి, సికింద్రాబాద్ నర్సింగ్ హోమ్ ప్రక్కన 500026 |
| 22 | సికింద్రాబాద్ ఎం.జి. రోడ్డు (00616) సెల్: 7249497274 | 32 | 12,980.00 | మొహ్మద్ మొయినుద్దీన్ పోస్ట్ బాక్స్ నెం. 14182 జెద్దా 111 |
| 23 | సికింద్రాబాద్ ఎం.జి. రోడ్డు (00616) సెల్: 7249497274 | 192 | 11,974.00 | గౌస్ మొహమ్మద్ పోస్ట్ బ్యాంక్ నెం. 24405, షార్జా యుఎఇ |
| 24 | సికింద్రాబాద్ ఎం.జి. రోడ్డు (00616) సెల్: 7249497274 | 288 | 12,980.00 | మల్లాడి సుదర్శన్ రావు ఎంఎస్ రావు ఫ్లాట్ నెం. 89 శ్రీ శిఖర 3వ అంతస్తు, రాజీవ్‌నగర్ యూసుఫ్‌గూడ 500045 |
| 25 | సికింద్రాబాద్ మారేడ్‌పల్లి (00624) సెల్: 9844053082 | 322 | 25,030.00 | సి పండిత్ రావు 10-3-85/4 ఫ్లాట్ నెం. 74/4 ఈస్ట్ మారేడ్‌పల్లి 500026 |

తేది: 22.01.2026, ప్రదేశం: హైదరాబాద్ — అధీకృత అధికారి, కెనరా బ్యాంక్



**IKF Home Finance**
**ఐకెఎఫ్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్**
ఈక్వినాక్స్ బై ఫీనిక్స్-టవర్ 3,10వ అంతస్తు, డైమండ్ హిల్స్, లుంబినీ అవెన్యూ, రాయ్ దుర్గ్, గచ్చిబౌలి, హైదరాబాద్ తెలంగాణ - 500081

**స్వాధీనతా ప్రకటన** స్థిరాస్తి కోసం, (అనుబంధం-4) రూల్ 8(1)

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **ఐకెఎఫ్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారి (ఇకమీదట ఐకెఎఫ్ గా రెఫర్‌చేయబడును)** అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు సదరు చట్టం లోని సెక్షన్ 13(2) క్రింద దిగువ తెలిపిన జారీ చేసిన **డిమాండ్ నోటీసు** ప్రకారం సంబంధిత రుణగ్రహీతలను (దిగువ తెలిపిన పేర్లు) నోటీసులో తెలిపిన రావలసిన బకాయి మొత్తం మరియు దానిపైన వడ్డీని సదరు నోటీసు తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది. సదరు రుణగ్రహీతలు సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదువబడే సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్-సెక్షన్(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ దిగువ వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయడ మైనది. కావున ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపరాదనియు ఒకవేళ జరిపినట్లైతే **"ఐకెఎఫ్"** వారికి చెందవలసిన బకాయి మొత్తం మరియు దానిపై వడ్డీ క్రింద వర్తించును.

| క్ర. సం. | రుణగ్రహీత(లు) / హామీదారులు రుణ ఖాతా నం. | సెక్యూర్డ్ ఆస్తులు (స్థిరాస్తి) వివరణ | డిమాండ్ నోటీసు తేది & మొత్తం | స్వాధీనత తేది |
|---|---|---|---|---|
| 1 | **Lan :- LXECI02024-250011973** **1. శ్రీ/శ్రీమతి కాళీశెట్టి గాయత్రిదేవి. 2. శ్రీ/శ్రీమతి కాళీశెట్టి శ్రీనివాస్. అందరి నివాసం: కేరాఫ్, కాళీశెట్టి శ్రీనివాస్,** ఇం.నం. 10 478, ప్లాట్ నంబర్ 89ఎ, సత్యనారాయణ కాలనీ, రోడ్ నంబర్ 9, బస్టాప్‌దగ్గర, మేడ్చల్ మల్కాజ్‌గిరి, 8, రంగారెడ్డి, తెలంగాణ ఇండియా. **మరియు నివాసం:** చదరపు గజాలు లేదా 125. 4 చదరపు మీటర్లు, 900 చదరపు అడుగుల విస్తీర్ణంలో బిల్ట్ అప్ ఏరియా, 42వ నంబర్ ప్లాట్ బేరింగ్ పార్ట్ 150 విస్తీర్ణంలో ఉన్న ఇల్లు, అన్నీ 42వ నంబర్ ప్లాట్ బేరింగ్ పార్ట్ 150 విస్తీర్ణంలో ఉన్న సెమీ ఫినిష్డ్ రెసిడెన్షియల్ ఇండి పెండెంట్ ఇల్లు-500083. | మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, కీసర మండలం, నాగారం గ్రామం & మున్సిపాలిటిలో గల సర్వే నం. 87 భాగములో పిల్లర్లపై ఆర్‌సిసి రూఫ్ యొక్క 900 చ.అ.ల. బిల్టప్ ఏరియాతో 150 చ.గ.లు (450 చ.గ.లు) విస్తీర్ణం ప్లాట్ నం. 42 ఉత్తర భాగముపై సగం పూర్తిఅయిన నివాస ఇల్లు యావత్తు. **సరిహద్దులు: ఉత్తరం:** ప్లాట్ నం. 41, **దక్షిణం:** ప్లాట్ నం. 42 మధ్య భాగము, **తూర్పు:** ప్లాట్ నం. 11, **పడమర:** 30' వెడల్పు రోడ్డు. | 13.10.2025 రూ. 49,22,290.42 (రూపాయలు నలభై తొమ్మిది లక్షల ఇరవై రెండు వేల రెండు వందల తొంభై రెండు పైసలు మాత్రమే) | 20.01.2026 |
| 2 | **Lan :- LNDNS04123-240008437** **1. శ్రీ/శ్రీమతి. సత్తార్ ఎండి 2. శ్రీ/శ్రీమతి. ఎండి అమీనా బేగం 3. శ్రీ/శ్రీమతి. మహ్మద్ ఇర్ఫాన్ నివాసం** ఇం.నం. యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్‌జూలూరు గ్రామం, నల్గొండ, తెలంగాణ, ఇండియా. **మరియు : నివాసం** జూలూర్- గ్రామం, భూదాన్ పోచంపల్లి-మండలం, యాదాద్రి-, హైదరాబాద్, తెలంగాణ-508284. | యాదాద్రి భువనగిరి జిల్లా, భూదాన్ పోచంపల్లి మండలం, జూలూరు గ్రామం లో గల 127.77 చ.గ.లు. లేదా 106.8 చ.మీ.ల. కు సమానమైన మొత్తం విస్తీర్ణంలో 4 రూములు (ఒక బెడ్‌రూమ్ హాల్, కిచెన్, ఒక గది మరియు ఓపెన్ యార్డ్ ఆర్‌సిసి రూఫ్ తో 583.56 చ.అ.లు). కలిగిన మరియు వాటి జతచేసిన ప్లాన్‌లో చూపిన విధంగా ఇం.నం. 3-9/1 గల ఆస్తి యావత్తు. **మొత్తం భూమి సరిహద్దులు: ఉత్తరం:** గడ్డం శ్రీశైలం ఇల్లు, **దక్షిణం:** పెక్క ఎల్లయ్య ఇల్లు, **తూర్పు:** 40' వెడల్పు రోడ్డు. **పడమర:** గోదాస్ లింగ స్వామి ఇల్లు. | 13.10.2025 రూ. 8,08,081.12 (రూ. ఎనిమిది లక్షల ఎనిమిది వేల ఎనభై ఒకటి మరియు పన్నెండు పైసలు మాత్రమే) | 20.01.2026 |

తేది: 20.01.2026, — సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: మేడ్చల్-మల్కాజ్‌గిరి, యాదాద్రి-భువనగిరి, తెలంగాణ, — ఐకెఎఫ్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్



**SMFG Grihashakti** Nayi Asha. Naya Vishwas.
**SMFG ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్**
కార్పొరేట్ కార్యాలయం : 503 & 504, 5వ అంతస్తు, జి-బ్లాక్, ఇన్‌స్పైర్ బికెసి, బికెసి మెయిన్ రోడ్, బాంద్ర కుర్లా కాంప్లెక్స్, బాంద్ర (ఈ), ముంబయి-400051
రిజిస్టర్డ్ కార్యాలయం: కామర్జోన్ ఐటి పార్క్, టవర్ బి, 1వ అంతస్తు, నెం. 111, మౌంట్ పూనమల్లి రోడ్, పోరూర్, చెన్నై-600116, తమిళనాడు

**డిమాండ్ నోటీస్**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ("ది యాక్ట్") మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ("ది రూల్స్")లోని నిబంధనల క్రింద.
ఎస్ఎంఎఫ్‌జి ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ (ఇకపై ఎస్ఎంహెచ్ఎఫ్‌సిగా పిలువబడుతుంది) వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సదరు చట్టం క్రింద మరియు రూల్ 3తో చదువబడుతూ చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలు వినియోగించుకొని సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా సంబంధిత నోటీసు(లు)లో తెలిపిన మొత్తాన్ని తిరిగి చెల్లించమని దిగువ రుణగ్రహీత(ల)ను కోరుతూ చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు(లు)ను జారీ చేసినారు. దిగువ సంతకందారు రుణగ్రహీత(లు) డిమాండ్ నోటీసు(ల)ను ఉద్దేశ్యపూర్వకంగా అందుకోనట్లు భావించినారు. అందువలన ఈ నోటీసును రూల్స్ ప్రకారం అతికించడం జరిగింది మరియు ఈ ప్రచురణ ద్వారా అందజేయబడింది. డిమాండ్ నోటీసు(ల)లోని సారాంశము దిగువ తెలుపబడినవి.

| క్ర. సం. | రుణ ఖాతా నెం. & రుణగ్రహీత /సహ-రుణగ్రహీతల పేరు సందర్భానుసారంగా ఆస్తి కలిగి ఉన్నవారు | సెక్యూర్డ్ ఆస్తులు/తనఖా పెట్టిన ఆస్తి వివరణ | సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు తేది & బకాయి మొత్తం |
|---|---|---|---|
| 1 | **రుణ ఖాతా నం. 606107510591242 1. బోయనోల దాస్ 2. బోయనోళ్ళ బాలామణి చిరునామా:** తండ్రి బోయనోల 2-72/7/5/ఎ, బొంతపల్లి, హైదరాబాద్, ప్రభుత్వ పాఠశాల వెనుకవైపు, మెదక్, తెలంగాణ- 502313. **ఇంకా ఇక్కడ కూడా:** శ్రీ సంతోషి లేబర్ కాంట్రాక్టర్ వద్ద పని చేస్తున్నారు, ఇంటి నెం. 3-17/2/, వీరభద్ర నగర్, ఆంధ్రా బ్యాంక్ ఎదురుగా, బొంతపల్లి, సంగారెడ్డి జిల్లా, తెలంగాణ - 502313. | సంగారెడ్డి వద్ద రిజిస్ట్రేషన్ జిల్లా మెదక్, సంగారెడ్డి జిల్లా, గుమ్మడిదల మం॥, బొంతపల్లి గ్రా॥ వద్ద సర్వే నెం. 142/ఏయు లో 110 చ॥గ॥లు లేదా 92.4 చ॥మీ॥ల విస్తీర్ణముతో ఇంటి నెం. 2-72/7/5/ఎ యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** రాఘవరెడ్డి ప్లాటు, **దక్షిణం:** మొగుళ్ళ మల్లేష్ ఖాళీ స్థలం, **తూర్పు:** 15 వెడల్పు రోడ్డు, **పడమర:** జె రాఘవరెడ్డి ప్లాటు. | తేదీ: 15.12.2025 తేది: 09.12.2025 నాటికి రూ. 6,67,569.97 (రూపాయలు ఆరు లక్షల అరవై ఏడు వేల ఐదు వందల అరవై తొమ్మిది మరియు పైసలు తొంభై ఏడు మాత్రమే) ఎన్‌పిఎ తేది: 06.12.2025 |
| 2. | **రుణ ఖాతా నం. 605639211684149 1. బోనగిరి రాజేష్ 2. బోనగిరి లక్ష్మి చిరునామా:** తండ్రి బోనగిరి సమ్మయ్య, నివాసం: ఇంటి నెం. 41-1-55/2, బొల్లికుంట సంగెం, వాటర్ ట్యాంక్ దగ్గర, వరంగల్, తెలంగాణ, 506005. ఇంకా ఇక్కడ కూడా: నివాసం: ఇంటి నెం. 1-45, బొల్లికుంట, సంగెం, వాటర్ ట్యాంక్ దగ్గర, వరంగల్, తెలంగాణ 506005. **ఇంకా ఇక్కడ కూడా:** తండ్రి బోనగిరి సమ్మయ్య, శ్రీ రాజరాజేశ్వరి చికెన్ సెంటర్ యొక్క యజమాని, నివాసం: ఇంటి నెం. 2-6-92, సక్కయ్యగుట్ట, భరత్ గ్యాస్ పక్కన, హనమకొండ, వరంగల్, తెలంగాణ - 506001. | సబ్ రిజిస్ట్రార్ కార్యాలయము వరంగ్ (ఫోర్ట్) మరియు రిజిస్ట్రేషన్ జిల్లా వరంగల్ పరిధి మరియు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి మరియు వరంగల్ సిటీ & జిల్లా (ఇంతకుముందు వరంగల్ సిటీ మరియు అర్బన్ జిల్లా), వరంగల్ మం॥ (ఇంతకుముందు సంగెం మం॥), ఖిలా (ఫోర్ట్), బొల్లికుంట గ్రా॥ వద్ద 444.0 చ॥గ॥లు లేదా 371.22 చ॥మీ॥ల విస్తీర్ణము మరియు ఆర్‌సిసి రూఫ్ ప్లింత్ ఏరియా 591.00 చ॥అ॥లతో సహా జి.పి.హెచ్. నెం. 2-147 (పాతది) మరియు దానికి సంబంధించిన జి.డబ్ల్యు.ఎం.సి. ఇంటి నెం. 41-2-152 (కొత్తది) గల ఖాళీ స్థలంతో కూడిన ప్రస్తుత ఇల్లు యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** బి. కుమారస్వామి 3-0' లేన్ మరియు బి. కుమారస్వామి ఇల్లు, **పడమర:** జి. వెంకన్న మరియు శ్రీనుల ఇల్లు, సిహెచ్. కుమారస్వామి ఇల్లు మరియు జి. సమ్మయ్య మరియు రవిల ఇల్లు, **ఉత్తరం:** సి.సి. రోడ్డు మరియు జి. వెంకన్న మరియు శ్రీనుల ఇల్లు, **దక్షిణం:** కె. మల్లేశం ఇల్లు. | తేదీ: 15.12.2025 తేది: 09.12.2025 నాటికి రూ. 29,45,400.39 (రూపాయలు ఇరవై తొమ్మిది లక్షల నలభై ఐదు వేల నాలుగు వందలు మరియు పైసలు ముప్పై తొమ్మిది మాత్రమే) ఎన్‌పిఎ తేది: 06.12.2025 |

రుణగ్రహీత(లు) డిమాండ్ నోటీసు(ల)కు అనుగుణంగా అందులో తెలిపిన డిమాండ్ చేసిన మొత్తాన్ని మరియు విడిపించుకునే తేదీ వరకు వర్తించు వడ్డీ, అదనపు వడ్డీ, బౌన్స్ చార్జీలు, వ్యయం మరియు ఖర్చులతో ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసిందిగా కోరబడుతున్నారు. రుణగ్రహీత(లు) [illegible] లభించు అన్ని ఇతర పరిష్కారాలకు అదనంగా మరియు స్వతంత్రంగా ఉంటుంది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించే సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13(8) క్రింద రుణగ్రహీత(ల) అప్రమత్తతను ఆహ్వానించడమైనది. తదుపరిగా చట్టంలోని సెక్షన్ 13(13) క్రింద **SMHFC** వారి ముందస్తు వ్రాత పూర్వక అనుమతి లేకుండా సెక్యూర్డ్ ఆస్తి(ల)లో దేనినైన డిస్పోజింగ్ చేయుట, సెక్యూర్డ్ ఆస్తులను అమ్మకం ద్వారా బదిలీ చేయుట, లీజుకు ఇచ్చుట లేదా ఇతరత్రా (సాధారణ కార్యకలాపాలు మినహా) వ్యవహరించుట నుండి రుణగ్రహీత(లు) నిషేధించబడినారు/నిరోధించబడినారు. పై విషయాలను పాటించనట్లయితే సదరు చట్టంలోని సెక్షన్ 29 క్రింద శిక్షార్హులు. డిమాండ్ నోటీసు కాపీ దిగువ సంతకందారు వద్ద లభించును మరియు రుణగ్రహీత(లు) కోరినట్లయితే వారు సాధారణ కార్యాలయ పనివేళలలో ఏదేని పనిదినమున దిగువ సంతకందారు నుండి వాటిని పొందవచ్చును.

ప్రదేశం: మెదక్/వరంగల్, తెలంగాణ — సం/-
తేది: 15.12.2025 — అధీకృత అధికారి, ఎస్ఎంఎఫ్‌జి ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్



**ADITYA BIRLA CAPITAL** PROTECTING INVESTING FINANCING ADVISING
**ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్**
రిజిస్టర్డ్ ఆఫీస్: ఇండియన్ రేయాన్ కాంపౌండ్, వీరవల్, గుజరాత్-362 266
కార్పొరేట్ కార్యాలయం: 12వ అంతస్తు, ఆర్ టెక్ పార్క్, నిర్లోన్ కాంప్లెక్స్, హబ్ మాల్ దగ్గర, గోరేగావ్ (ఈస్ట్) ముంబయి- 400063, ఎమ్ హెచ్.

**ఇ-వేలం అమ్మకపు ప్రకటన**

సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8 (6) నిబంధనలతో చదవబడు, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి 30 రోజుల వేలం అమ్మకపు ప్రకటన.
ఆదిత్య బిర్లా ఫైనాన్స్ లిమిటెడ్ మరియు ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్ మధ్య విలీనం కారణంగా, 24.03.2025న నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్- అహ్మదాబాద్ ఆమోదించిన ఉత్తర్వులో సరిగ్గా సమోదు చేయబడిన 11.03.2024 తేది గల విలీన పథకం ప్రకారం, తనఖా పెట్టబడిన ఆస్తికి సంబంధించి ఆదిత్య బిర్లా ఫైనాన్స్ లిమిటెడ్ ప్రారంభించిన అన్ని SARFAESI చర్యలు విలీనం చేయబడిన కంపెనీ అయిన ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్‌కు బదిలీ చేయబడినవి.
తదనుగుణముగా ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్ / సెక్యూర్డ్ క్రెడిటర్ వారి అధీకృత అధికారి దిగువ రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతల నుండి దిగువ తెలిపిన మొత్తం మరియు దానిపై తదుపరి చార్జీలు మరియు వ్యయాలతో సెక్యూర్డ్ క్రెడిటర్ యొక్క సెక్యూర్డ్ బకాయిలను వసూలు చేసుకొనుటకు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (SARFAESI) లోని సెక్షన్ 13(2) క్రింద జారీ చేయబడిన నోటీసును అనుసరించి దిగువ సెక్యూర్డ్ ఆస్తులను లాంఛనప్రాయముగా స్వాధీనము చేసుకున్నారు. ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్‌కు రావల్సిన రుణ బకాయిలను వసూలు చేసుకొనుటకు దిగువ ఆస్తి యొక్క ఇ-వేలం "ఎక్కడ ఎలా ఉందో అక్కడ అలాగే", "ఎక్కడ ఏది ఉందో అది అలాగే" మరియు "అక్కడ ఏది ఉంటే అదే" ప్రాతిపదికన నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీతలకు మరియు సహ-రుణగ్రహీతలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

**ఇ-వేలం తేదీ & సమయం : 25.02.2026న ఉ. 11:00 గం.ల నుండి మ. 01:00 గం.ల వరకు**
**కెవైసీ & బయానా (ఇ.ఎండి) స్వీకరణకు చివరి తేదీ : 24.02.2026**

| క్ర. సం. | రుణగ్రహీతల & సహ-రుణగ్రహీతల పేరు | ఆస్తులు / సెక్యూర్డ్ ఆస్తుల వివరణ | రిజర్వ్ ధర (రూ.లలో) | బయానా (ఇఎండి) (రూ.లలో) / పెంపుదల విలువ (రూ.లలో) | డిమాండ్ నోటీసు తేదీ & పూర్తి మొత్తం (రూ.లలో) |
|---|---|---|---|---|---|
| 1. | 1. మెస్సర్స్ శ్రీ కృష్ణ మిల్క్ డైరీ, ప్రతినిధిగా ప్రొప్రైటర్ జోన్నల జంగయ్య యాదవ్, 2. శ్రీ జోన్నల జంగయ్య యాదవ్ 3. శ్రీమతి జోన్నల పార్వతమ్మ Lan: ABFLHYDDSB0000136799 | అనజ్‌పూర్ గ్రామ పంచాయతీ క్రింద రంగారెడ్డి జిల్లా, అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, అనజ్‌పూర్ గ్రామం వద్ద ఉన్న సర్వే నెం. 533లో ఉన్న 200 చదరపు గజాలు లేదా 167.23 చదరపు మీటర్ల విస్తీర్ణం గల ప్లాట్ నెం. 72 గల భూమి యావదాస్తి. **సరిహద్దులు:** తూర్పు: 30 అడుగుల వెడల్పు రోడ్డు, పడమర: ప్లాట్ నెం. 67, ఉత్తరం: ప్లాట్ నెం. 73, దక్షిణం: ప్లాట్ నెం. 71. ప్రస్తుతమున్న నిర్మాణంతో మరియు భవనంతో సహా. | రూ. 29,50,000/- (భారతీయ ఇరవై తొమ్మిది లక్షల యాభై వేలు మాత్రమే) | రూ. 2,95,000/- (రూపాయలు రెండు లక్షల తొంభై ఐదు వేలు మాత్రమే) రూ. 25,000/- (రూపాయలు ఇరవై ఐదు వేలు మాత్రమే) | 11.09.2025 & తేదీ: 08.09.2025 నాటికి బకాయి మొత్తం రూ.20,43,329.26/- (రూపాయలు ఇరవై లక్షల నలభై మూడు వేల మూడు వందల ఇరవై తొమ్మిది మరియు పైసలు ఇరవై ఆరు మాత్రమే) |
| 2. | 1. మెస్సర్స్ సోమ సాయి మెడికల్ & జనరల్ స్టోర్స్, ప్రతినిధిగా ప్రొప్రైటర్ సంపత్ కుమార్ గోపాల్‌దాస్. 2. శ్రీ సంపత్ కుమార్ గోపాల్‌దాస్ 3. శ్రీమతి హైమావతి మట్టేడ Lan: ABWARSTS000000789163 | రిజిస్ట్రేషన్ జిల్లా మరియు సబ్-జిల్లా వరంగల్ పరిధిలోని వరంగల్ జిల్లా, వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మున్సిపల్ నెం. 11-26-158 (కొత్త), 11-26-2 (పాత), గల కొత్తవాడ, వరంగల్‌లో ఉన్న ఖాళీ స్థలంతో కూడిన ఆర్.సి.సి. రూఫ్ ఇల్లు యావదాస్తి. ఇంటి మొత్తం విస్తీర్ణం 180.00 చదరపు గజాలు (లేదా) 150.48 చదరపు మీటర్లు. **సరిహద్దులు:-** తూర్పు: రోడ్డు, పడమర: ఓంప్రకాష్ ఇల్లు, ఉత్తరం: మున్సిపల్ రోడ్డు, దక్షిణం: ఓంప్రకాష్ ఇల్లు & ఉమ్మడి గోడ. ప్రస్తుతమున్న నిర్మాణంతో మరియు భవనంతో సహా. | రూ. 95,45,000/- (భారతీయ తొంభై ఐదు లక్షల నలభై ఐదు వేలు మాత్రమే) | రూ. 9,54,500/- (రూపాయలు తొమ్మిది లక్షల యాభై నాలుగు వేల ఐదు వందలు మాత్రమే) రూ. 25,000/- (రూపాయలు ఇరవై ఐదు వేలు మాత్రమే) | 11.09.2025 & తేదీ: 08.09.2025 నాటికి బకాయి మొత్తం రూ.61,89,573.43/- (రూపాయలు అరవై ఒక్క లక్షల ఎనభై తొమ్మిది వేల ఐదు వందల డెబ్బై మూడు మరియు పైసలు నలభై మూడు మాత్రమే) |
| 3. | 1. శ్రీ బుచ్చి యాదవ్ పాశం, 2. శ్రీమతి శశిరేఖ పాశం Lan: ABFLHYDDSB0000105882 | **ఆస్తి 1:** ఎస్ఆర్ఓ నారపల్లి పరిధిలోని మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, మేడిపల్లి మండలం, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని చెంగిచెర్ల గ్రామం వద్ద ఉన్న 164 చ.గ.లు లేదా 137.1 చ.మీ.ల (ఫ్లింత్ ఏరియా 170 చదరపు అడుగులు) విస్తీర్ణము గల సర్వే నెం. 78లోని ప్లాట్ నెం. 216లో ఇంటి నెం. 3-110/216 యావదాస్తి. **సరిహద్దులు:-** తూర్పు: ప్లాట్ నెం.215, దక్షిణం: పొరుగువారి ఇల్లు, పశ్చిమం: 25 అడుగుల వెడల్పు రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నెం.217. **ఆస్తి 2:** ఎస్ఆర్ఓ నారపల్లి పరిధిలోని మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, మేడిపల్లి మండలం, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని చెంగిచెర్ల గ్రామం వద్ద ఉన్న 150 చ.గ.లు లేదా 125.4 చ.మీ.ల విస్తీర్ణము గల సర్వే నెం. 78లోని ప్లాట్ నెం. 217యావదాస్తి. **సరిహద్దులు:-** తూర్పు: ప్లాట్ నెం. 214, దక్షిణం: ప్లాట్ నెం. 216, పశ్చిమం: 25 అడుగుల వెడల్పు రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నెం. 218, ప్రస్తుతమున్న నిర్మాణంతో మరియు భవనంతో సహా. | రూ. 1,03,00,000/- (భారతీయ ఒక కోటి మూడు లక్షలు మాత్రమే) | రూ. 10,30,000/- (భారతీయ పది లక్షల ముప్పై వేలు మాత్రమే) రూ. 25,000/- (రూపాయలు ఇరవై ఐదు వేలు మాత్రమే) | 08.09.2025 & తేదీ: 08.09.2025 నాటికి బకాయి మొత్తం రూ.32,56,271.80/- (రూపాయలు ముప్పై రెండు లక్షల యాభై ఆరు వేల రెండు వందల డెబ్బై ఒక్కటి మరియు పైసలు ఎనభై మాత్రమే) |

అమ్మకానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కొరకు ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్ / సెక్యూర్డ్ క్రెడిటర్ వెబ్‌సైట్‌లో ఏర్పాటు చేసిన లింక్‌ను రెఫర్ చేయగలరు అనగా https://abfl.adityabirlacapital.com/Pages/Individual/Properties-for-Auction-under-SARFAESI-Act.aspx or https://BidDeal.in సంప్రదించు నంబర్లు: ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్, అధీకృత అధికారి - 1) లింగ స్వామి బత్తిని: (9000001411) మరియు రఘువీర నీరుకొండ (9642299899) అపూర్వ దంతి (9930909725), కోమల్ పాటిల్ (9867895795), జహిరుల్ లస్కర్ (9706003075), హరేష్ కుమార్ (9176547103).

సం/-
ప్రదేశం: రంగారెడ్డి / భూపాలపల్లి / మేడ్చల్ - మల్కాజిగిరి, తెలంగాణ — అధీకృత అధికారి
తేదీ: 23.01.2026 — ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్

## రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో మున్సిపల్ అభివృద్ధి వెనుకడుగు

**-17,18 వార్డుల్లో జరిగిన మార్నింగ్ వాక్‌లో మాజీ జడ్పీ చైర్మన్ బిఆర్ఎస్ ఇన్చార్జి లింగాల కమల్ రాజు**



**మధిర, జనవరి 22 (నినాదం):** బి ఆర్ ఎస్ హయాం లో జరిగిన అభివృద్ధి తప్ప కొత్తగా కాంగ్రెస్ చేసింది ఏమీ లేదు. బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో నిధు లు మంజూరు అయిన వాటికే శంకుస్థాపనలు, ప్రారంభోత్స వాలు చేస్తున్న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మధిర అంటే కేవలం ఓట్ల కోసమే అన్నట్లు ఎన్నికల సమయంలో డిప్యూటీ సీఎం పర్యటనలు. కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత కనిపిస్తుంది బి ఆర్ ఎస్ పట్ల ప్రజల నుండి మంచి ఆదరణ లభిస్తుంది మళ్ళీ కేసీఆర్ పాలనను ప్రజలు కోరుకుంటున్నారు కెసిఆర్ పదేళ్ల పాలనలో పరుగులు పెట్టిన మధిర మున్సిపాలిటీ అభివృద్ధి రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో మళ్ళీ వెనుకబడిందని మాజీ జడ్పీ చైర్మన్ బి ఆర్ ఎస్ పార్టీ మధిర అసెంబ్లీ ఇన్చార్జ్ లింగాల కమల్ రాజు పేర్కొన్నారు. గురువారం ఉదయం మధిర పట్టణంలోని 17, 18 వార్డుల్లో జరిగిన మార్నింగ్ వాక్ లో పార్టీ శ్రేణులతో కలసి పాల్గొన్న ఆయన ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు బాకీ పడిన వివరాలతో కూడిన బాకీ కార్డులను అందించి ప్రభుత్వ వైఫల్యాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధిర మున్సిపాలిటీలోని బి ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి తప్ప కొత్తగా కాంగ్రెస్ చేసింది ఏమీ లేదన్నారు. వార్డుల్లో పర్యటిస్తుంటే ప్రజల నుండి టిఆర్ఎస్ పార్టీ పట్ల మంచి ఆదరణ లభిస్తుందని మళ్లీ ప్రజలు స్పష్టంగా కేసిఆర్ పాలన కోరుకుంటున్నా రని అన్నారు ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మధిర మున్సిపాలిటీలో అన్ని వార్డులలో జనసేన పార్టీ పోటీ చేస్తుంది

**-జనసేన జిల్లా ఇంచార్జ్ మిరియాల రామకృష్ణ**




**మధిర, జనవరి 22 (నినాదం):** నిబద్ధతతో ప్రజాసేవ చేయడాని కి మధిర మున్సిపాలిటీలో జన సైనికులు సిద్ధంగా ఉన్నారని, అన్ని వార్డులలో పోటీ చేయటం జరుగుతుందని చెప్పారు. యువత విద్యావేత్తలు సామాజిక సేవ చేసే వారికి జనసేన పోటీ చేసేందుకు అవకాశం కల్పిస్తుం దని, 20 సంవత్సరాలుగా మధిర పారిశ్రామిక అభివృద్ధికి దూరంగా ఉందని, మదరిలో వందల కోట్ల రూపాయల నిధులతో శంకుస్థాపనలు తప్ప ప్రారంభోత్సవాలు ఏమీ లేవని, మధిరలో శాంతిభద్రతలు సరిగా లేవని, ప్రజా సమస్యలపై పోరాటం చేసే స్థానిక నాయకత్వం మదిరిలో సక్రమంగా లేదని, మధిర కేంద్రానికి రోడ్డు కనెక్టివిటీ విజయవాడ నుండి గాని ఖమ్మం నుండి గాని సరిగా లేకపోవడం దురదృష్టకరమని, మధిర మున్సిపాలిటీలో 22 వార్డులలో పోటీకి 50 దరఖాస్తులు జనసేన పార్టీకి వచ్చాయని, మధిర మున్సిపాలిటీ అభివృద్ధి చెందాలంటే జనసేన పార్టీ అభ్యర్థులను గెలిపించమని ప్రజలను కోరారు. పవన్ కళ్యాణ్ నాయకత్వంలో జనసేన పార్టీ ప్రజాసేవ చేయడానికి సిద్ధంగా ఉందని మధిర ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరులు సమావేశంలో జనసేన పార్టీ జిల్లా ఇన్చార్జి మిరియాల రామకృష్ణ ప్రజలకు వివరించడం జరిగింది. ఈ విలేకరుల సమావేశంలో మధిర జనసేన పార్టీ నాయకులు మోదుగు రమ్య, అనంత శివరామకృష్ణ, తాళ్లూరు డేవిడ్, అనుమల నరేష్, మందడపు రామకృష్ణ, దీప కళ, సాయి తేజ, పవన్, మంగమ్మ తదితరులు పాల్గొనడం జరిగింది.

## క్రీడలతో మానసిక ఉల్లాసం..

# నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలి

**కీడాకారులకు అండగా నిలుస్తా**

**రాష్ట్రస్థాయి టోర్నమెంట్లకు అన్ని విధాల సహకరిస్తా**

**మాజీ మంత్రి బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి వెల్లడి**



**ఆర్మూర్, జనవరి 22 ( నినాదం) :** నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజక వర్గం కమ్మ ర్పల్లి మండల కేంద్రంలో గల ఇండోర్ మైదానంలో జరుగుతున్న 69వ, ఎస్.జి. ఎఫ్. అంతర్ జిల్లాల సాఫ్ట్ బాల్ అండర్ -17 ( బాల బాలి కల) టోర్నమెంట్, పోటీల ఎంపిక కార్య క్రమానికి గురు వారం మాజీ మంత్రి బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి క్రీడాకా రులతో కరచాలనం చేసుకొని క్రీడలను ప్రారంభించారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి విచ్చేసిన క్రీడాకా రులను ఉద్దేశించి ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి మాట్లాడారు. రాష్ట్ర నలుమూలల నుండి విచ్చేసిన క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. క్రీడల నిర్వహణలో పి. ఈ.టి. లు, నిర్వాహకులు ప్రత్యేక చొరవ చూపించడం, టోర్నమెంట్ల నిర్వహణకు అంకితభావంతో నిర్వహించడం పట్ల ఎమ్మెల్యే వారి అంకితభావాన్ని కొనియా డారు. క్రీడాకారులకు, అసోసియేషన్ సభ్యులకు ఎల్లప్పుడూ తన సహాయ సహ కారాలు ఉంటాయని, క్రీడల నిర్వహ ణలో ఎవరు వెనుకలు వేయవద్దని, తాను క్రీడాకారులకు, నిర్వాహకులకు ఎప్పుడు అండగా ఉంటానని భరోసా అందించారు. బాల్కొండ నియోజకవర్గం లో వేల్పూర్ వేదికగా రాష్ట్రస్థాయి ఈవెం ట్ ను నిర్వహించాలన్న ప్రతిపాదనకు ఆయన సానుకూలంగా స్పందించారు. ఎక్కడ, ఎప్పుడు వీలైతే అక్కడ పెద్ద ఎత్తున టోర్నమెంట్ క్రీడలు నిర్వహిం చాలని సూచించారు. తెలంగాణ రాష్ట్రంలోనే, ఏ నియోజకవర్గంలో లేని విధంగా బాల్కొండ నియోజకవర్గంలో కమ్మర్పల్లి, వేల్పూర్‌లో ఇండోర్ స్టేడి యంలు ఉన్నాయన్నారు. మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ సహకారంతో మౌలిక సదుపాయాలను కల్పించుకోవడం జరి గిందన్నారు. ఇట్టి రెండు మండలాల వేదికలను క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తన తండ్రి వేముల సురేందర్ రెడ్డి గొప్ప క్రీడాకా రులని గుర్తు చేశారు. తన తండ్రి జాతి యస్థాయి వాలీబాల్ క్రీడాకారులని, అలాగే క్రికెట్, కబడ్డీ, బ్యాడ్మింటన్ లాంటి అన్ని క్రీడలలో రాణించే వారని ఆయన తెలిపారు. విద్యాసాగర్ సూచిం చినట్లుగా భవిష్యత్తులో సురేందర్ రెడ్డి స్మారకార్థం, తన తండ్రి పేరు మీద రాష్ట్రస్థాయి టోర్నమెంట్ నిర్వహించడా నికి అసోసియేషన్, అధికారులు చొరవ తీసుకొని కొనసాగిస్తే తాను పూర్తి సహ కారాలు అందించడం జరుగుతుంద న్నారు. క్రీడలలో పోటీ తత్వమే తొలి మెట్టన్నారు. రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొన డం ఒక గొప్ప విజయమని, ప్రతి జిల్లాలో వేలాది మంది విద్యార్థులు ఉండగా, కేవలం 16 మంది మాత్రమే జిల్లా జట్టుకు ఎంపిక అవుతున్నారని, అలాంటి ప్రతిభా గల క్రీడాకారులు ఇక్కడికి రావడం అభినందనలు అభినం దనీయమని ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి పేర్కొన్నారు. క్రీడలలో గెలుపు ఓట ములు సమానంగా స్వీకరించాలని, గెలిచినవారు మరిన్ని గెలుపుల కోసం కృషి చేయాలని, ఓడిన వారు పట్టుదల తో మరిన్ని విజయాలు సాధించేలా పట్టుదలతో ముందుకు సాగాలన్నారు. క్రీడలు జీవిత పాఠాలు నేర్పుతాయని, జీవితంలో ఎదురయ్యే ఆటుపోట్లను, కష్టం నష్టం లను తట్టుకొని, మానసిక ధైర్యం క్రీడల ద్వారానే లభిస్తుందన్నారు. విద్యార్థులు చదువుకు 60 శాతం, క్రీడలకు 40% శాతం ప్రాధాన్యత ఇవ్వా లని అందించడం వల్ల, అప్పుడే విద్యార్థు లకు సంపూర్ణ వికాసం సాధ్యమని క్రీడా కారుల తల్లిదండ్రులకు, క్రీడాకారులకు ఎమ్మెల్యే సూచించారు. శారీరక దృఢత్వంతో పాటు మెంటల్ ఎబిలిటీ కూడా క్రీడల వల్లే లభిస్తుందన్నారు. దూర ప్రాంతాల నుండి విచ్చేసిన క్రీడాకారులకు మంచి భోజనాల వసతి కల్పించాలని నిర్వాహకులకు సూచించా రు. కమ్మర్పల్లి మండలం, గ్రామ పార్టీ పక్షాన టోర్నమెంట్ నిర్వాహనకు అవస రమైన ఆర్థిక సహాయం అందిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. విద్యార్థులు ఇక్కడ ఏర్పాటుచేసిన సౌకర్యాలతో సర్దు కుపోయే తత్వాన్ని అలవర్చుకుంటారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. త్వరలో జరగబోయే వాలీబాల్ టోర్న మెంట్ కు తమ వంతు సహాయం అంది స్తామని, విద్యార్థుల భవిష్యత్తు కోసం క్రీడలను ప్రోత్సహిస్తామని స్పష్టం చేశా రు. ఈ క్రీడల కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కొత్తపల్లి హరిక అశోక్, మం డల నాయకులు, క్రీడా సంఘం బాధ్యు లు, సాఫ్ట్ బాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండి యా జాయింట్ కార్యదర్శి శోభన్, నాగమణి, ఎస్. జి. ఎఫ్. జిల్లా కార్య దర్శి ప్రభాకర్ రెడ్డి, సాఫ్ట్ బాల్ అసోసి యేషన్ ప్రెసిడెంట్, పీ.ఈ.టీ.లు, విద్యాసాగర్ రెడ్డి, మల్లేష్ గౌడ్, నిరజ రెడ్డి, మండల విద్యాధికారి ఆంధ్రయ్య, తాసిల్దార్ ప్రసాద్, మండల అభివృద్ధి అధికారి, రాష్ట్రస్థాయి పరిశీలకులు, సెల క్టర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, క్రీడాకా రులు తదితరులు పాల్గొన్నారు.

## మెంటల్ శకుంతలకు నివాళులు అర్పించిన బిఆర్ఎస్ నాయకులు



**ఖమ్మం, జనవరి 22(నినాదం):** మెంటల్ శకుంతల చిత్ర పటానికి బిఆర్ఎస్ నాయకులు నివాళు లర్పించారు. గురువారం ఖమ్మం నియోజకవర్గ పరిధిలోని రఘునాథ పాలెం మండలం చింతగుర్తి గ్రామ మాజీ సర్పంచ్ మెంటశీ రామారా వు మాతృమూర్తి శకుంతల పెద్దకర్మ జరిగింది. ఈ యొక్క కార్యక్రమా నికి మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని ఘనంగా నివాళుల ర్పించారు. ఆ తరువాత రఘునాథపాలెం మండలా నికి చెందిన... సీనియర్ బిఆర్ఎస్ పార్టీ నాయకు లు... చెరుకూరి ప్రదీఫ్...నున్న శ్రీను.. కొంటె ముక్కల వెంకటేశ్వర్లు.. మాదంశెట్టి హరిప్రసాద్.. దొంతు సత్యనారాయణ... కుతుంబాక నరేష్.. తోలు పునూరి దానయ్య... కూరా కుల సత్యం.. ఆనంగుల కోటేశ్వరరావు... వరదబోయిన సూర్యనారాయణ.. వరదబోయిన సీతారాములు.. వరదబోయిన రఘు నాథం... చీటి వలరాజు..ఉర్లగుండ వీరయ్య... జెల్లి ఆనందరావు అంగడాల ఆదినారాయణ... తోలుపు నూరి శ్రీనివాసరావు.. తదితరులు పాల్గొని భవిష్యత్తు లో ఆ కుటుంబానికి అండగా ఉంటామని నివాళు లర్పించారు.

## కేజీబీవీ పాఠశాలను సందర్శించిన కలెక్టర్



**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 22 (నినాదం) :** జిల్లా కేంద్రం లోని గంగాస్థాన్ లో కొనసాగు తున్న నిజామాబాద్ నార్త్ మండల కస్తుర్బాగాంధీ బాలి కల విద్యాలయాన్ని కలెక్టర్ ఇ లా త్రిపాఠి గురువారం సంద ర్శించారు. డార్మెటరీ, స్టోర్ రూమ్, కిచెన్, తరగతి గదుల ను పరిశీలించారు. మెనూ ప్రకారం భోజనం అందిస్తు న్నారా అని బాలికలను అడిగి తెలుసుకున్నారు. తరగతి గదులను సందర్శించి ఆయా సబ్జెక్టులపై ప్రశ్నలు వేసి, విద్యార్థినుల సామర్థ్యాన్ని అంచనా వేశారు. కలెక్టర్ తానే స్వయంగా ఉపాధ్యాయురాలిగా మారి, తెలుగు, ఆంగ్లం, హిందీ సబ్జెక్టులలో పలు అంశాలను బోర్డుపై రాసి బాలికలకు బోధించారు. తన వెంట తెచ్చిన చాక్లెట్లు, బిస్కెట్లను విద్యార్థినులకు అందించారు. భోజన విరామ సమయంలో పలువురు బాలికలు చెస్ ఆడుతుండడాన్ని గమనించిన కలెక్టర్, తాను కూడా వారితో కలిసి నేలపై కూర్చుండి ఎంతో ఆసక్తితో చదరంగం ఆడారు. బాలికలను ఆప్యాయంగా పలకరిస్తూ, ఇష్టపడి చదువుకోవాలని వారిలో స్ఫూర్తిని పెంపొందింపజేశారు. విద్యార్థినుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు జరిపించాలని నిర్వాహకులను ఆదేశించారు. కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి పి.అశోక్ తదితరులు ఉన్నారు.

## అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా డ్రైవర్లకు అవగాహన



**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 22 (నినాదం) :** నిజామాబాద్ నగరంలో అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా ఆటో డ్రైవర్లకు, ఆర్టీసీ డ్రైవర్లకు, లారీ డ్రైవర్లకు , అంబులెన్స్ డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ఆదేశాల మేరకు ట్రాఫిక్ ఏసీపీ మస్తాన్ అలీ నేతృత్వంలో పోలీస్ కమిషనర్ కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ హాల్ లో " రహదారి రక్షకుడు " అనే శిక్షణ కార్యక్రమం " సేవ్ లైఫ్ ఫౌండే షన్ " ఢిల్లీ వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమా న్ని ఉద్దేశించి ట్రాఫిక్ ఏసిపి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు రక్షణ గురించి ప్రతి ఒక్కరు అన్ని రకాల జాగ్రత్తలు పాటించాలని అలా పాటించినప్పుడే రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చున్నారు. ప్రతి చిన్న ప్రమాదం ఒక అనుభవం కావాలని, ఏ ప్రమాదము జరిగినా దాని తక్కువ అంచనా వేయవద్దని సూచించారు. ప్రమాద సంఘటన జరిగిన అనంతరం బాధితులను అంబులెన్స్ లో తరలించే క్రమంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను నిబంధనలు తెలిపారు. సుప్రీం కోర్టు గైడ్లైన్స్ ప్రకారము 2016 చట్టం ప్రకారము రహదారి భద్రత నిబంధనలు తూ.చా తప్పకుండా పాటించాలని, ప్రభుత్వం నుంచి అందించే ప్రోత్సాహాలు ,పారితోషకం గురించి ప్రతి ఒక్కరు తెలుసుకోవాలన్నారు. దీనితోపాటు క్షతగాత్రులకు ప్రభుత్వం నుండి వచ్చే ఉచిత వైద్యం కోసం వివరించారు. సి పి ఆర్ ఏ విధంగా ఉపయోగించాలో క్షుణ్ణంగా అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జె. ఉమామహేశ్వ రరావు, జిల్లా ట్రాన్స్పోర్ట్ అధికారి, ట్రాఫిక్ సిఐ పి. ప్రసాద్, ట్రాఫిక్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ వినోద్, ఎస్సై సంజీవరావు, సేవ్ లైఫ్ ఫౌండేషన్ అధికారులు ఏంజెల్ భాటియా పాల్గొన్నారు.

## హోంగార్డు కుటుంబానికి రూ.38 లక్షల చెక్కు అందజేత



**నాగర్ కర్నూల్ ప్రతినిధి డిసెంబర్ 22 ( నినాదం) :** పెద్దకొత్తపల్లి పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వ హిస్తూ అదే మండల పరిధి లోని ఆదిరాల గ్రా మం వద్ద గత సంవత్సరం రోడ్డు ప్రమాదంలో మర ణించిన హోంగార్డ్ ఆఫీ సర్ వెంకటస్వామి కుటుం బానికి 38 లక్షల ఇన్సూరెన్స్ చెక్ ను ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. విధి నిర్వహణలో ప్రమాదవశత్తు ప్రాణాలు కోల్పోయిన హోంగార్డు సేవలు మరువనివని అన్నారు. హోంగార్డు వెంకటస్వామి కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా కల్పించారు. డబ్బులు వృధా ఖర్చు చేయకుండా జాగ్రత్తపడాలని వెంకట్ స్వామి పిల్లల చదువు పోషణకు ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని కుటుంబ సభ్యులకు సూచించారు. మృతుని కి యాక్సిస్ బ్యాంకులో శాలరీ అమౌంట్ ఉన్నందున భార్య చెన్నమ్మ కు 30 లక్షల రూపాయల చెక్కు ఇద్దరు కూతుర్ల చదువు పోషణ కోసం 8 లక్షల రూపాయల చెక్ ను జిల్లా ఎస్పీ సమక్షంలో యాక్సిస్ బ్యాంక్ మేనేజర్ మృతుని కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి వెంకటేశ్వర్లు ఏవో కృష్ణయ్య ఆర్ఐ రామారావు ఆర్ఎస్ఐ గౌస్ పాషా హోం గార్డ్ సంగం అధ్యక్షుడు వెంకట్ రాములు సెక్రటరీ వెంకటేష్ హోంగార్డులు పాల్గొన్నారు.

## ఓటిపిఎస్ ద్వారా పారదర్శకంగా ఇసుక సరఫరా

**మన ఇసుక వాహనం వెబ్, మొబైల్ యాప్‌పై అధికారులకు అవగాహన కార్యక్రమంలో కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**





**ఖమ్మం ప్రతినిధి, జనవరి 22 (నినాదం):** ఓటిపిఎస్ (ఆన్‌లైన్ ట్రాన్సిట్ పాస్ సిస్టమ్) ద్వారా పూర్తిస్థాయిలో పారదర్శకంగా ఇసుక సరఫరా చేపట్టేందుకు చర్యలు తీసుకుం టున్నట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మన ఇసుక వాహనం వెబ్, మొబైల్ అప్లికేషన్‌పై తహసీల్దార్లు, ఎంపిడివోల కోసం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ, జిల్లాలో ఇసుక పంపిణీ పూర్తిగా ఓటిపిఎస్ వెబ్, మొబైల్ అప్లికేషన్ ద్వారానే నిర్వహించను న్నట్లు తెలిపారు. యాప్ అమల్లోకి వచ్చిన తర్వాత మాన్యువల్ విధా నంలో ఇసుక పంపిణీకి అవకాశం లేదన్నారు. అప్లికేషన్ ప్రారంభం అనంతరం జిల్లాలోని ఇసుక రీచ్ లపై సంయుక్త తనిఖీలు నిర్వహిం చి, ఇసుక లభ్యతపై నివేదిక సమ ర్పించాలని అధికారులను ఆదేశిం చారు. డేటాలో పూర్తి ఖచ్చితత్వం ఉండాలని, ఏ మండలంలో ఏ రీచ్‌లో ఎంత క్యూబిక్ మీటర్ల ఇసు క అందుబాటులో ఉందో యాప్‌లో మ్యాపింగ్ చేయాలని సూచించా రు. వచ్చే సోమవారం నాటికి మ్యాపింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని తెలిపారు. ఇసుక ధరలను నిర్ణ యించి, సరసమైన ధరకుసమయా నికి సరఫరా చేస్తే వినియోగదారు లు ప్రైవేట్ మార్కెట్‌లో నాసిరకం ఇసుక కొనాల్సిన అవసరం ఉండ దన్నారు. మొదటి దశలో ఇందిర మ్మ ఇండ్లు, గృహ అవసరాల కోసం ఓటిపిఎస్ ద్వారా ఇసుక పంపిణీ చేపట్టి, తదుపరి ప్రభుత్వ నిర్మా ణాలకు విస్తరిస్తామని కలెక్టర్ వెల్ల డించారు. మన ఇసుక వాహనం వెబ్, మొబైల్ అప్లికేషన్‌పై అధి కారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. యాప్ ప్రకారం పంచాయతీ కార్యదర్శులు క్షేత్రస్థాయిలో తనిఖీ చేసి ఆమోదం తెలపాల్సి ఉండటంతో, ఎంపి డివోలు మండల స్థాయిలో వర్క్ షాప్‌లు నిర్వహించి పంచాయతీ కార్యదర్శులు, రవాణా వర్గాలకు సమగ్ర అవగాహన కల్పించాలని ఆదేశించారు. పంచాయతీ కార్య దర్శుల ఆమోదం అనంతరం తహసీల్దార్ ద్వారా టోకెన్ జారీ జరుగుతుందని తెలిపారు. ఈ కా ర్యక్రమంలో సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ ప్రాజెక్ట్ ఆఫీసర్ రాధా కృష్ణ పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఓటిపిఎస్ వెబ్, మొబైల్ అప్లికేషన్‌పై అవగాహన కల్పిం చారు. అనంతరం తహసీల్దార్లు, ఎంపిడివోలు లేవనెత్తిన సందే హాలకు నివృత్తి చేశారు. ఈ సమా వేశంలో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, జిల్లా రెవెన్యూ అధికారి ఏ. పద్మశ్రీ, ఏడి మైన్స్ సాయినాథ్, ఖమ్మం ఆర్డీవో జి. నర్సింహారావు, జిల్లా పంచాయతీ అధికారి రాంబాబు, తహసీల్దార్లు, ఎంపిడివోలు అధికారులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం కార్యదర్శిగా బొల్లినేని రాజేష్ యాదవ్ నియామకం




**అశ్వాపురం, జనవరి 22 (నినాదం):** జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య ఆదేశా నుసారం, తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం కార్యదర్శిగా బొల్లినేని రాజేష్ యా దవ్ నియమితుల య్యారు. ఈ మేరకు జాతీయ అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య, మరియు వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ రిగా అరుణ్ కుమార్ అధికారికంగా నియామక ఉత్తర్వులను జారీ చేశారు. ఈ సందర్భంగా బొల్లినేని రాజేష్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన ఆర్. కృష్ణయ్య గారికి మరియు సంఘం పెద్దలకు కృతజ్ఞతలు తెలియజేశారు. రాబోయే రోజుల్లో బీసీల హక్కుల కోసం, సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని, సంఘం బలోపేతానికి శక్తివంచన లేకుండా పనిచేస్తానని ఆయన పేర్కొన్నారు. రాజేష్ యాదవ్ నియామకం పట్ల పలువురు బీసీ నాయకులు మరియు శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

## మైనర్ డ్రైవింగ్ అంటే జీవితాలతో చెలగాటమే

**చట్టం పిల్లల్ని, తల్లిదండ్రుల్ని కూడా వదలదు**

**భద్రాచలం మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ సంగం వెంకటపుల్లయ్య**




**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, జనవరి 22 (నినాదం):** విద్యార్థుల ప్రాణ భద్రతే ప్రధాన లక్ష్యం గా గవర్నమెంట్ మో డల్ రెసిడెన్షియల్ పా లిటెక్నిక్ కళాశా లలో ఈ రోజు రోడ్డు భద్ర తపై విస్తృత అవగా హన తరగతులు నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ సంగం వెంకటపుల్లయ్య ప్రధాన వక్తగా పాల్గొని మైనర్ డ్రైవింగ్‌పై కఠిన హెచ్చరికలు జారీ చేశారు. "మైనర్‌లు వాహనాలు నడపడం చట్టరీత్యా నేరం. వాహనం నడిపిన మైనర్‌తో పాటు వాహనం ఇచ్చిన తల్లిదండ్రులు లేదా సంబంధిత వ్యక్తులపై కూడా కఠిన చట్టపరమైన చర్యలు తప్పవు" అని ఎంవీఐ సంగం వెంకటపుల్లయ్య స్పష్టం చేశారు. మైనర్‌లకు సరైన మానసిక పరిపక్వత లేకపోవడం వల్ల వాహన నియంత్రణ కోల్పోయి ప్రమాదాలకు గురయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. "ఒక క్షణపు నిర్లక్ష్యం విద్యార్థుల ప్రాణాలతో పాటు ఇతర రోడ్డు వినియోగదారుల ప్రాణాలను కూడా బలితీసుకునే ప్రమాదం ఉంది" అని ఆయన హెచ్చరించారు. విద్యార్థుల జీవితంలో చదువు ఎంత ముఖ్యమో, వారి ప్రాణ భద్రత అంతకంటే ముఖ్యమని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల కారణంగా చదువు మధ్యలో ఆగిపోవడం, జీవితాంతం బాధలు అనుభవించాల్సి రావడం వంటి పరిణామాలు తప్పవని అన్నారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్‌కు ఆటంకం కలిగే పనులకు దూరంగా ఉండాలని సూచిస్తూ "తస్మాత్ జాగ్రత్త" అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డి. భద్రయ్య, గవర్నమెంట్ మోడల్ రెసిడెన్సియల్ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ బి. నాగముని నాయక్ పాల్గొని రోడ్డు భద్రత ప్రాముఖ్యతపై తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఇరు కళాశాలల అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. గవర్నమెంట్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డి. భద్రయ్య, అసోసియేట్ ప్రొఫెసర్ జి. వల్యా, జూలాజీ ఎం. సాంబ మూర్తి, ఇంగ్లీష్ బి. శ్రీకళ, పొలిటికల్ సైన్స్ కె. సిరీష, కంప్యూటర్ సైన్స్ ఎన్. స్నేహ పాల్గొన్నారు.

## విజయనగరం ఇసుక ర్యాంపులో అన్ని అక్రమాలే

**నిబంధనలకు విరుద్ధంగా తోలకాలు**

**అక్రమాలపై ఉద్యమిస్తాం**


**రేణుక అక్షర మహిళ డిమాండ్**



**మణుగూరు జనవరి 22 (నినాదం):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం విజయ నగర్ ప్రాంతంలో కొనసాగుతున్న ఇసుక ర్యాంపు అక్రమంగానే కొనసాగుతున్నాయని రేణుక అక్షరమైన మండలి, ఇఫ్టు, బీసీ సంఘం నేతలు ఆరోపించారు. గురువారం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడు తూ....... మణుగూరులో ఇసుక కోరిలో అడ్డు అదుపు లేకుండా అక్రమాలు కొనసాగుతున్న అధికారులు నిమ్మకి నీరు ఎత్తినట్లు వ్యవహరిస్తు న్నారని వారు ఆరోపించారు. చట్ట విరుద్ధంగా నడుస్తున్న ఇసుక కోరీలను అదుపు చేసేందుకు అధికారులు ముందుకు రాకపోవడం పలు అను మానాలకు తావిస్తుందని వారు ఆరోపించారు. ఇసుక కోరీలలో అక్రమమరణాలు జరుగుతున్న అధికారులకి నిమ్మకి నీరు ఎత్తినట్టు వ్యవహరిస్తున్నట్లు ఆరోపించారు. విజయనగరం ఇసుక కోరిలో జెసిబి డ్రైవర్ మృతి చెందటం వల్ల అనుమానాలు భావిస్తుందని వారి పేర్కొన్నారు. కోట్ల రూపాయలు అక్రమంగా దండుకుంటున్న పట్టించుకునే నాధుడే లేరని వారు ఆరోపించారు. సొసైటీ సభ్యులను మోసం చేస్తూ వారు అమాయ క గిరిజనులను మోసపూరితంగా నమ్మించి ఇసుక కోరీలను బడా కాంట్రాక్టులు స్వాధీనం చేసుకుంటున్నాట్లు వారు ఆరోపించారు. వాగు లను వంకలను కూడా అనుకూలంగా మార్చు కొని సంబంధిత అధికారులను మేనేజ్ చేసుకుని వాటిలో కూడా ఇసుకని తోడుకొని వెళ్ళిపోతు న్నట్లు వారు ఆరోపించారు. ఈ బడా కాంట్రాక్ట్ అక్రమాలు అంతులేకుండా పోతున్నాయని కనీ సం సంబంధిత శాఖ అధికారులు కూడా పట్టిం చుకోవడంలేదని వారు ఆరోపించారు. విజయ నగరం ఇసుక ర్యాంపు నుంచి ప్రధాన రహదారి గుర్రపేటి వాగు మీదుగా డంపింగ్ చేసే వరకు క్షుణ్ణంగా తనిఖీలు చేస్తే అక్రమాలను బయటపడ తాయని వారు ఆరోపించారు. ఇసుక అక్రమాల ను వెలుగుతీస్తున్న రేణుక అక్షర మహిళా మం డలికి మద్దతుగా ఉంటామని ఇక నుండి భవిష్య త్తులో ఇసుక అక్రమాలపై అందర్నీ కలుపుకొని దశలవారీగా ఉద్యమాలు చేస్తామని వారు పేర్కొన్నారు. ఇసుక కోరిలో జెసిబి డ్రైవర్ మృతి చెందిన సంఘటనపై జిల్లా కలెక్టర్ ఎస్పీ డిఎస్పీల మీద మానవ హక్కుల సంఘానికి ఫిర్యాదు చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇఫ్టు, బీసీ సంఘం నాయకులు మధుసూదనారెడ్డి, సోమేశ్వర్ గౌడ్ రేణుక అక్షర మహిళ మండలి అధ్యక్షురాలు పుణ్యాం సరోజ, ఎండి షబానా, కోరి శ్యామల, రెడ్డబోయిన రేణుక, కన్నాపురం వసంత, శైలజ తదితరులు పాల్గొన్నారు.

## బహుజనుల రాజ్యాధికారమే మా లక్ష్యం

**ప్రశ్నించే గొంతుని ప్రజా ప్రతినిధిగా ఎంచుకుంటాం : మడత వెంకట్ గౌడ్**



**ఇల్లందు జనవరి 22 నినాదం:** బహుజనుల రాజ్యాధి కారమే లక్ష్యంగా ( ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ) రాష్ట్ర బీసీ జేఏసీ కన్వీనర్ మడత వెంకట్ గౌడ్ తెలి పారు. గురువారం ఏక్తా భవనం లో నిర్వహించినటు వం టి విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ కొత్తతరం నాయకత్వాన్ని , రాజకీయ చైతన్యం కలిగి ప్రజా సమస్యలపై ప్రశ్నించే గొంతుక కలిగినటువంటి వ్యక్తులను ఈసారి చట్టసభల్లో పంపించేందుకు బీసీ జేఏసీ వారి గెలుపును భుజస్కంధాలపై ఎత్తుకొని ఉందన్నారు. ఏ పార్టీలో అని అభ్యర్థులైన యువతరం నాయకత్వ లక్షణం రాజీలేని పోరాటం ప్రశ్నించే తత్వం జవాబుదారితనం కలిగినటువంటి వారికి మా పూర్తి సహాయ సహకారాలు అందుతాయి అన్నారు. అభ్యర్థులు కాంగ్రెస్ బిజెపి సిపిఐ బీఆర్ఎస్ సిపిఎం , ఎంఎల్ పార్టీ ఇలా ఏ పార్టీ అభ్యర్థులైన వారి గెలుపే లక్ష్యంగా 100% బహుజన రాజ్యాధికార కోసం పాటుపడతామన్నారు. ఇందుకోసం వార్డుల వారీగా ఈనెల 23 నుండి 26 వరకు బహుజన చైతన్య యాత్ర కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. రోజుకు కొన్ని వార్డుల చొప్పున ప్రతి వార్డులో పర్యటించి ఆయా అవార్డులో పోటీ చేస్తున్న బహుజనులందరికీ తమ మద్దతు తెలియజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం రాష్ట్ర నాయకత్వం పిలుపుమేరకు కొనసాగుతుందని దీనికి అందరి సహాయ సహకారాలు కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఏక్తా భవన్ సభ్యులు పాల్గొన్నారు.

# చంద్రబాబు క్రెడిట్ చోరీ దుర్మార్గం

- ఈ భూమండలంలో దారుణమైన చోరీ
- భూముల రీ సర్వే తానే మొదలు పెట్టా
- భూ సర్వేను ఒక మహాయజ్ఞంలా చేపట్టిన ఘనత మాది
- రైతుల గురించి ఏ మాత్రం చిత్తశుద్ధి లేని బాబు
- ఏ రాయి పెట్టి కొలవాలో కూడా తెలియని పెద్దమనిషి
- మీడియా సమావేశంలో మండిపడ్డ వైసిపి అధినేత జగన్



**అమరావతి, జనవరి 22 (నినాదం):**

భూముల రీ సర్వే అంశంలో సీఎం చంద్రబాబు నాయుడు క్రెడిట్ చోరీకి పాల్పడుతున్నారని వైసిపి అధినేత, మాజీ సిఎం జగన్ ఆరోపించారు. ఈ భూమండలంపై ఇంత దారుణమైన క్రెడిట్ చోరీ చేయగలవారు ఎవరూ ఉండరు అంటూ జగన్ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఈ మేరకు వైసీపీ అధినేత, ఏపీ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గురువారం మీడియా సమావేశంలో...ప్రజా సమస్యలు, తాజా రాజకీయ పరిణామాలపై వ్యాఖ్యానించారు. ముఖ్యంగా భూముల రీ సర్వే చేయాలన్న కనీస ఆలోచనైనా చంద్రబాబుకు ఎప్పుడైనా వచ్చిందా అని జగన్ ప్రశ్నించారు. రైతుల సమస్యలు తీర్చాలన్న చిత్తశుద్ధి బాబుకు లేదని వ్యాఖ్యానించారు. రైతులు ఎదుర్కొంటున్న భూ వివాదాలకు ఏకైక పరిష్కారం సమగ్ర భూ రీ సర్వేనేనని స్పష్టం చేశారు. 2019కు ముందు భూములు సర్వే చేయడానికి అవసరమైన ఆధునిక టెక్నాలజీనే లేదని, తన పాదయాత్ర సమయంలోనే భూముల రీ సర్వే చేయాలన్న నిర్ణయం తీసుకున్నానని జగన్ అన్నారు. 2019 ఎన్నికల మేనిఫెస్టోలో అధికారంలోకి వస్తే సమగ్ర భూ సర్వే చేపడతామని హామీ ఇచ్చామని, ఆ మాటకు కట్టుబడి పారదర్శకంగా భూముల రీ సర్వే నిర్వహించామని జగన్ అన్నారు. రైతులకు, భూ యజమానులకు వివాదాలు లేకుండా, ట్యాంపరింగ్‌కు అవకాశం లేని విధంగా శాశ్వత భూ పత్రాలు అందించామని తెలిపారు. భూ సర్వేను ఒక మహాయజ్ఞంలా చేపట్టినట్లు తెలిపారు. బ్రిటిషర్ల కాలంలో దాదాపు వందేళ్ల క్రితం జరిగిన భూ సర్వే తర్వాత మళ్లీ 2020 డిసెంబర్ 21న భూముల రీ సర్వే ప్రారంభించామని జగన్ గుర్తుచేశారు. నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా చేసిన చంద్రబాబు ఏనాడైనా ఇలాంటి సమగ్ర భూ సర్వే చేశారా అని ప్రశ్నించారు. క్రయవిక్రయాలు జరిగినా, కుటుంబాల మధ్య భూ పంపకాలు జరిగినా ఎలాంటి సమస్యలు తలెత్తకుండా వ్యవస్థను రూపొందించామని అన్నారు. అలాగే రాష్ట్రంలో 15 వేల గ్రామ సచివాలయాలు ఏర్పాటు చేయడం దేశంలోనే ఒక రికార్డని.. ప్రతి సచివాలయంలో 10 మంది ఉద్యోగులను నియమించడం, ఒక్క నోటిఫికేషన్‌తోనే 1.34 లక్షల ఉద్యోగాలు ఇవ్వడం కూడా చరిత్రలో నిలిచిపోయే నిర్ణయాలేనన్నారు. యూరప్, అమెరికాలో ఉపయోగించే అత్యాధునిక టెక్నాలజీతో భూముల రీ సర్వే నిర్వహించామని, గ్రామ సచివాలయాల్లోనే భూ రిజిస్ట్రేషన్లు జరిగేలా వ్యవస్థను తీసుకొచ్చామని జగన్ అన్నారు. భూ సర్వే అంటే ఏమిటో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి తెలియదన్నారు. సర్వే రాళ్లు లేకుండా.. చంద్రబాబు సర్వే చేయిస్తున్నారని విమర్శించారు చంద్రబాబు సర్వేలో అసలు సర్వే రాళ్లు లేవన్నారు. 'సర్వే రాళ్లు లేకుండా.. చంద్రబాబు సర్వే చేయిస్తున్నారు. ఏ రాయి పడితే ఆ రాయి పెట్టి సర్వే అంటున్నారు. పాస్ బుకలే విషయంలో మేం చేసిందే చేస్తున్నారు.. మేం ఇచ్చిన వాటికే కేవలం రంగు మార్చారంతే. ట్యాంపర్ చేయలేని పాస్‌బుకలూ ఇవ్వాలన్నదే మా తపన. పైగా వాటిల్లో విపరీతమైన తప్పులు ఉంటున్నాయి. కమీషన్లు తీసుకుని పట్టాదారు పాస్‌బుకలూఇస్తున్నారు. 22ఏ గురించి బాబు మాట్లాడం ఆశ్చర్యమేస్తోంది. 22ఏలో అడ్డగోలుగా భూములు పెట్టిన చరిత్ర బాబుది. 35లక్షల 40 వేల ఎకరాలపై 20.24 లక్షల మంది రైతులకు శాశ్వత హక్కులు కల్పించాం. 27.40 లక్షల ఎకరాల అసైన్డ్ భూములపై రైతులకు హక్కులు కల్పించాం. చుక్కల భూముల సమస్యలను కూడా మేం పరిష్కరించాం. ఇనాం భూములపై లక్షా 60 వేల మందికి హక్కులు కల్పించాం. 1.54 లక్షల ఆదివాసీలకు 3.26 లక్షల ఎకరాలపై హక్కులు కల్పించాం. రూ. 55.79కు మేం పట్టాదార్ పాస్‌బుక ఇస్తే.. చంద్రబాబు రూ. 76కు పాస్‌బుక ఇస్తున్నారు. మేం పాతిన రాళ్లపై ఉన్న పేర్లను తొలగిస్తున్నారు.. ఇందుకోసం రూ.15 కోట్లు ఖర్చు చేస్తున్నారు. సర్వే అంటే ఏంటో కూడా తెలియదు అన్నట్లు సాగుతోంది చంద్రబాబు సర్కార్ వ్యవహారం. సర్వే అంతిమ లక్ష్యాన్ని నీరుగారుస్తోంది చంద్రబాబు సర్కార్' అని ధ్వజమెత్తారు వైఎస్ జగన్. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ప్రజా సంక్షేమం కోసం తాను చేసిన ప్రయత్నాలు, తీసుకున్న చర్యలను జగన్ సవివరంగా వివరించారు. గ్రామాల్లో సచివాలయ నిర్మాణాలు మొదలుకొని, వాటిల్లో ఒక్కోదాంట్లో పది మంది సిబ్బంది నియామకాలను కూడా ఆయన గుర్తు చేశారు. సమగ్ర భూ సర్వే విజయవంతం అయ్యేందుకు రికార్డు స్థాయిలో 40 వేల మంది సిబ్బందిని పురమాయించామని చెప్పారు. సిబ్బంది మొత్తానికి ఆధునిక టెక్నాలజీపై శిక్షణ ఇప్పించేందుకు సర్వే ఆఫ్ ఇండియాతో ఒప్పందం కూడా చేసుకున్నామని, హెలికాప్టర్లు, డ్రోన్లతో సర్వే నిర్వహించామని జగన్ వివరించారు. 'మా హయాంలోనే మొదటిసారి డ్రోన్లతో సర్వే జరిగింది. కోట్ల సర్వే రాళ్లను ఉచితంగా రైతులకు అందించాం. వాటిపై భూసర్వే–భూరక్ష అని రాయించాం' అని తెలిపారు. సర్వేలో ఎక్కడా రాజీ పడలేదని, భూమి కొలతల్లో ఐదు సెంటీమీటర్ల తేడా కూడా లేకుండా కచ్చితమైన సర్వే చేశామన్నారు. ఇందుకోసం రూ.ఆరు వేల కోట్లు ఖర్చయినా వెనుకాడలేదని... ఈ కృషిని గుర్తించే కేంద్ర ప్రభుత్వం ప్లాటినమ్ గ్రేడ్ ఇచ్చిందని, రూ.400 కోట్ల రాయితీ కూడా వచ్చిందని తెలిపారు. 2023 డిసెంబర్‌లో పార్లమెంట్ సాక్షిగా కేంద్రమే ఈ ప్రకటన చేసిన విషయాన్ని గుర్తు చేశారు. అయినాసరే.. చంద్రబాబు తన పాత అలవాటు ప్రకారం 'అంతా నేను చేశాను' అంటున్నారని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్‌లో తన హయాంలో జరిగిన భూముల రీసర్వేను ఎన్నో రాష్ట్రాలు, కేంద్ర ప్రభుత్వ సంస్థలు కొనియాడాయని జగన్ తెలిపారు. కేరళ, ఉత్తరాఖండ్, మహారాష్ట్ర అధికారులు కూడా అధ్యయనం జరిపారని, సర్వే ఆఫ్ ఇండియా, నీతి ఆయోగ్, సర్వే ఆఫ్ ఇండియా డైరెక్టర్ ఈ సర్వేను ఎంతగానో మెచ్చుకున్నారని చెప్పారు.



## కాపీయింగ్‌కి వీలు లేకుండా
## కమాండ్ కంట్రోల్ సెంటర్

**మంత్రి సత్యకుమార్**

**విజయవాడ, జనవరి 22 (నినాదం):**

ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన వర్సిటీలో ఏర్పాటు చేసిన ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను మంత్రి సత్యకుమార్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా 37 వైద్య విద్య కళాశాలల్లో పరీక్షలను పర్యవేక్షించవచ్చని చెప్పారు. మాల్ ప్రాక్టీస్ వంటివి జరిగితే ఈ సెంటర్‌ద్వారా తక్షణం గుర్తించవచ్చని తెలిపారు. కాపీయింగ్, మాల్ ప్రాక్టీస్‌కు అవకాశం లేకుండా చేస్తామన్నారు. నాణ్యమైన విద్యను తీసుకురావాలన్నదే ప్రభుత్వం లక్ష్యమని చెప్పారు. హైక్వాలిటీ చిత్రీకరణతోపాటు 70 రోజులు వీటిని స్టోర్ చేసుకునే వెసులుబాటు ఉందన్నారు. నిత్య జీవితంలో సాంకేతికత కీలకంగా మారిందని తెలిపారు. ఈ సాంకేతికతను ఉపయోగించడం వల్ల పర్యవేక్షణ సిబ్బంది సంఖ్య తగ్గనున్నట్లు వివరించారు. ప్రస్తుతం 5 వైద్య విద్యా కళాశాలలను ఈ సెంటర్‌కింద తీసుకొస్తున్నట్లు మంత్రి తెలిపారు.

# జులై నాటికి శక్తిమంతమైన క్వాంటమ్ కంప్యూటర్

**దావోస్ వేదికగా మంత్రి లోకేశ్ వెల్లడి**

- ప్రపంచవ్యాప్తంగా క్వాంటమ్ నిపుణులకు తీవ్ర కొరత: మంత్రి లోకేశ్
- అమరావతిని క్వాంటమ్ హబ్‌గా మార్చి, కంప్యూటర్ల తయారీ, ఎగుమతే లక్ష్యమన్న లోకేశ్

**దావోస్, (నినాదం):**

క్వాంటమ్ కంప్యూటింగ్ రంగంలో ఆంధ్రప్రదేశ్ కీలక ముందడుగు వేయనుందని, 2026 జులై నాటికి దక్షిణాసియాలోనే అత్యంత శక్తివంతమైన క్వాంటమ్ కంప్యూటర్‌ను అమరావతిలో ఆవిష్కరించనున్నామని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ప్రకటించారు. స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక వేదిక (WEF) సదస్సులో ఆయన పాల్గొన్నారు. "నైపుణ్యాలు, సహకారంతో క్వాంటమ్ ఆవిష్కరణలను వేగవంతం చేయడం" అనే అంశంపై జరిగిన చర్చాగోష్ఠిలో లోకేశ్ ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్వాంటమ్ కంప్యూటింగ్ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న సాంకేతిక రంగమని తెలిపారు. 2024లో 1.3 బిలియన్ డాలర్లుగా ఉన్న ఈ మార్కెట్, 2030 నాటికి 41.8 శాతం వార్షిక సగటు వృద్ధి రేటుతో 20 బిలియన్ డాలర్లకు చేరుకుంటుందని అంచనా వేస్తున్నట్లు వివరించారు. అయితే, ఈ రంగానికి అవసరమైన నిపుణుల్లో ప్రపంచవ్యాప్తంగా మూడింట ఒకవంతు మాత్రమే అందుబాటులో ఉన్నారని, ఈ నైపుణ్యాల అంతరాన్ని పూడ్చడంపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని లోకేశ్ నొక్కిచెప్పారు.

**అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ**

ఐబీఎం, టీసీఎస్ భాగస్వామ్యంతో 133–క్విట్ హెరాన్ ప్రాసెసర్‌తో కూడిన ఐబీఎం క్వాంటమ్ సిస్టమ్ 2ను అమరావతిలో ఏర్పాటు చేయనున్నట్లు లోకేశ్ వెల్లడించారు. ఇది భారతదేశంలోనే తొలి డెడికేటెడ్ క్వాంటమ్ వ్యాలీ టెక్ పార్క్‌కు కేంద్రంగా ఉంటుందని తెలిపారు. 50 ఎకరాల్లో ఏర్పాటు చేయనున్న ఈ ఇన్నోవేషన్ జిల్లాలో అంతర్జాతీయ స్థాయి పరిశోధన కేంద్రాలు, ప్రముఖ కంపెనీలతో కలిసి పీహెచ్‌డీ ప్రోగ్రామ్‌లు, 50 వేల మందికి పైగా శిక్షణ అందించే వ్యవస్థలను ఏర్పాటు చేస్తామన్నారు.
2026 జనవరి నాటికి 100 క్వాంటమ్ అల్గోరిథంలను, ఆగస్టు 15 నాటికి 100 క్వాంటమ్ వినియోగ కేసులను పరీక్షించడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. అమరావతి నుంచి క్వాంటమ్ కంప్యూటర్లను తయారు చేసి, ప్రపంచానికి ఎగుమతి చేయాలనే స్పష్టమైన లక్ష్యంతో ముందుకెళుతున్నట్లు లోకేశ్ పేర్కొన్నారు.

**మూడంచెల నైపుణ్యాభివృద్ధి ప్రణాళిక**

క్వాంటమ్ రంగంలో నైపుణ్యాల కొరతను అధిగమించేందుకు ఏపీ ప్రభుత్వం మూడంచెల వ్యూహాన్ని అమలు చేయనుందని లోకేశ్ వివరించారు. తొలి దశలో 10 లక్షల మందికి క్వాంటమ్ అక్షరాస్యత కల్పించడం, రెండో దశలో పరిశ్రమలకు అవసరమైన నిపుణులను తయారు చేయడం, మూడో దశలో పరిశోధనలు, ఆవిష్కరణలను ప్రోత్సహించడం ద్వారా లక్ష మంది డెవలపర్లను సిద్ధం చేస్తామని తెలిపారు. భారత ప్రభుత్వం కూడా 'నేషనల్ క్వాంటమ్ మిషన్' ద్వారా రూ.6,000 కోట్లతో ఈ రంగాన్ని ప్రోత్సహిస్తోందని గుర్తుచేశారు.



**ఏపీలో డబ్ల్యూఈఎఫ్ సెంటర్**

దావోస్ పర్యటనలో భాగంగా మంత్రి లోకేశ్, వరల్డ్ ఎకనమిక్ ఫోరం గవర్నమెంట్ ఎఫైర్స్ హెడ్ మరూన్ ఖైరౌజ్‌తో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఏడాదిలోగా ఏపీలో డబ్ల్యూఈఎఫ్–సీ4ఐఆర్ (సెంటర్ ఫర్ ఫోర్త్ ఇండస్ట్రియల్ రెవల్యూషన్)ను కార్యాచరణలోకి తీసుకురావడంపై చర్చించారు. ఇంధన పరివర్తన, సైబర్ సెక్యూరిటీ, సరికొత్త సాంకేతిక పరిజ్ఞానం వంటి అంశాలపై ఈ కేంద్రం దృష్టి సారిస్తుంది. గత ఏడాది నవంబర్‌లో ఏపీ ప్రభుత్వం, డబ్ల్యూఈఎఫ్ మధ్య కుదిరిన ఒప్పందం మేరకు సాధ్యమైనంత త్వరగా ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని ఖైరౌజ్ హామీ ఇచ్చారు. ఈ ప్రయత్నాలన్నీ ఫలించి, చర్చలు వాస్తవ పెట్టుబడులుగా మారాలని ఆశిస్తున్నట్లు మంత్రి లోకేశ్ తన ప్రసంగంలో పేర్కొన్నారు.

## ఐదేళ్ల విధ్వంసానికి జగన్‌కు క్రెడిట్ ఇవ్వాల్సిందే

**జగన్ వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రి గొట్టిపాటి**

**అమరావతి, జనవరి 22 (నినాదం):**



అధికారంలో ఉన్న ఐదేళ్లలో జగన్ ఏం చేశారని క్రెడిట్ ఇవ్వాలని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రశ్నించారు. రాష్ట్రాన్ని అధోగతి పాలు చేయడంలోనే నీకు క్రెడిట్. అంటూ.. మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డిపై గొట్టిపాటి రవికుమార్ తీవ్ర విమర్శలు గుప్పించారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. క్యారెక్టర్ లేని జగన్ క్రెడిట్ గురించి మాట్లాడుతున్నా రన్నారు. ఆయనకు ఇవ్వాల్సిన క్రెడిట్ ఏమిటో ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి ప్రస్తావించారు. విద్యుత్ శాఖను సర్వనాశనం చేసినందుకు జగన్ రెడ్డికి కచ్చితంగా క్రెడిట్ ఇవ్వాల్సిందే' అని వ్యంగాస్త్రాలు సంధించారు. రూ.30 వేల కోట్ల భారాన్ని ప్రజలపై వేసినందుకు జగన్‌కు క్రెడిట్ ఇవ్వాలని మంత్రి గొట్టిపాటి ఎద్దేవా చేశారు. 9 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచినందుకు.. పీపీఏలను రద్దు చేసినందుకు కచ్చితంగా మరో క్రెడిట్ ఇవ్వాలంటూ విమర్శలు గుప్పించారు. మళ్లీ ఏ మోహం పెట్టుకుని.. 'జగనే ఉండి ఉంటే...' అని మాట్లాడుతున్నావంటూ మాజీ సీఎంపై మండిపడ్డారు. జగన్ ఉండి ఉంటే ఆంధ్రప్రదేశ్ అప్పుల కుప్పగా మారేదని, విద్యుత్ వ్యవస్థ నిర్వీర్యం అయ్యేదని తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు గొట్టిపాటి. రాష్ట్రాన్ని చోరీ చేసిన జగన్.. క్రెడిట్ చోరీ గురించి మాట్లాడితే జనం నవ్వుతున్నారంటూ తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు మంత్రి.

## మహిళా కానిస్టేబుల్ జయశాంతిని
# సత్కరించిన హోంమంత్రి అనిత

**సంక్రాంతి వేళ అంబులెన్స్‌కు దారి కల్పించిన వైనం**
**విజయవాడ క్యాంప్ కార్యాలయంలో కుటుంబసభ్యులతో కలిసి సన్మానం**
**పోలీస్ కుటుంబాలకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ**



**అమరావతి, జనవరి 22 (నినాదం):**

ఇటీవల రద్దీగా ఉన్న రోడ్డుపై, చేతిలో చంటిబిడ్డతో ట్రాఫిక్ క్లియర్ చేసి అంకిత భావం ప్రదర్శించిన మహిళా కానిస్టేబుల్ జయశాంతిని ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి వంగలపూడి అనిత అభినందించి, సత్కరించారు. గురువారం విజయవాడలోని తన క్యాంప్ కార్యాలయంలో జయశాంతిని, ఆమె కుటుంబసభ్యులను మంత్రి స్వయంగా కలిసి ఈ సత్కారం చేశారు. గత సంక్రాంతి పండుగ సమయంలో కాకినాడ కెనాల్ రోడ్డుపై జయశాంతి చేసిన పని అందరి ప్రశంసలు అందుకుంది. చేతిలో చంటిబిడ్డతో ఉంటూనే ట్రాఫిక్‌ను నియంత్రిస్తూ, ఓ అంబులెన్స్‌కు దారి సుగమం చేసేందుకు ఆమె కృషి చేశారు. పైగా, ఆ రోజు ఆమె డ్యూటీలో లేరు. అయినప్పటికీ సామాజిక బాధ్యతతో ట్రాఫిక్ క్లియర్ చేశారు. ఈ విషయం తన దృష్టికి రావడంతో, మంత్రి అనిత స్వయంగా జయశాంతికి ఫోన్ చేసి అభినందనలు తెలిపారు. ఆ సంభాషణలోనే మంత్రిని కలవాలన్న తన ఆకాంక్షను జయశాంతి వ్యక్తం చేయగా, తాజాగా ఆ కోరికను నెరవేర్చారు. ఈ సందర్భంగా మంత్రి అనిత స్పందిస్తూ "విధి నిర్వహణలో నిబద్ధతతో పనిచేసే మన పోలీస్ సోదరీమణుల పట్ల నాకు ఎప్పుడూ ప్రత్యేక గౌరవం ఉంటుంది" అని అన్నారు. రాష్ట్ర రక్షణ వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న ప్రతి పోలీస్ కుటుంబానికి కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని ఆమె భరోసా ఇచ్చారు. ఈ మేరకు కానిస్టేబుల్ జయశాంతిని కలిసినప్పటి ఫొటోలను కూడా హోంమంత్రి అనిత పంచుకున్నారు.

## నంద్యాల జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం..
# ప్రైవేట్ బస్సు దగ్ధం.. ముగ్గురి సజీవ దహనం

**బస్సు అద్దాలు పగలగొట్టి ప్రయాణికులను కాపాడిన డీసీఎం డ్రైవర్**

**సురక్షితంగా బయటపడ్డ 36 మంది ప్రయాణికులు.. పది మందికి గాయాలు**



**నంద్యాల, జనవరి 22 (నినాదం):**

నంద్యాల జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ప్రైవేటు బస్సు టైరు పేలడంతో అదుపుతప్పి ఎదురుగా వస్తున్న లారీని ఢీకొట్టింది. ఈ దుర్ఘటనలో బస్సు, లారీ డ్రైవర్లతో సహా ముగ్గురు అక్కడికక్కడే సజీవ దహనమయ్యారు. అయితే, ఓ డీసీఎం డ్రైవర్ సమయస్ఫూర్తితో వ్యవహరించడంతో బస్సులోని 36 మంది ప్రయాణికులు ప్రాణాలతో బయటపడ్డారు. వివరాల్లోకి వెళితే.. నెల్లూరు నుంచి 36 మంది ప్రయాణికులతో హైదరాబాద్ వెళుతున్న ట్రావెల్స్ బస్సు, శిరివెళ్లమెట్ట వద్దకు రాగానే దాని టైరు ఒక్కసారిగా పేలిపోయింది. దీంతో అదుపుతప్పిన బస్సు డివైడర్‌ను దాటి ఎదురుగా వస్తున్న కంటైనర్ లారీని బలంగా ఢీకొట్టింది. ఢీకొన్న వెంటనే బస్సులో మంటలు చెలరేగాయి. అదే సమయంలో అటుగా వెళుతున్న ఓ డీసీఎం డ్రైవర్ దైవదూతలా స్పందించాడు. తన వాహనాన్ని ఆపి, బస్సు అద్దాలు పగలగొట్టి ప్రయాణికులను బయటకు దూకాలని అప్రమత్తం చేశాడు. దీంతో ప్రయాణికులంతా కిటికీల నుంచి దూకి ప్రాణాలను కాపాడుకున్నారు. ఈ క్రమంలో పది మందికి పైగా ప్రయాణికులకు స్వల్ప గాయాలయ్యాయి. ప్రమాద తీవ్రతకు బస్సు, లారీ పూర్తిగా దగ్ధమయ్యాయి. ప్రయాణికుల లగేజీ మొత్తం కాలి బూడిదైంది. బస్సు డ్రైవర్, లారీ డ్రైవర్, క్లీనర్ల మృతదేహాలు గుర్తుపట్టలేని విధంగా కాలిపోయాయి. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. కాగా, డీసీఎం డ్రైవర్ సకాలంలో స్పందించడంతో పెను ప్రమాదం తప్పిందని, లేదంటే మృతుల సంఖ్య భారీగా ఉండేదని అధికారులు, ప్రయాణికులు చెబుతున్నారు.

## జగన్ పాదయాత్రకు ముహూర్తం ఫిక్స్

**ఏడాదిన్నర తర్వాత పాదయాత్ర ప్రారంభిస్తానన్న వైఎస్ జగన్**

**అమరావతి, జనవరి 22 (నినాదం):**

ఏలూరులో పార్టీ కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాదయాత్రకు సంబంధించి కీలక ప్రకటన చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేసిందని, ఏ వర్గానికీ మేలు చేయలేదని విమర్శించారు. ప్రజల్లో ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత పెరిగిందని, "జగన్ ఉంటే బాగుండేదని" ఇప్పుడు ప్రతి ఇంట్లో చర్చ జరుగుతోందని పేర్కొన్నారు. ఈ ప్రభుత్వానికి మిగిలింది ఇంకో మూడేళ్లేనని అన్నారు. ఇక తాను ఏడాదిన్నర తర్వాత పాదయాత్ర ప్రారంభిస్తానని జగన్ స్పష్టం చేశారు. ఈ ఏడాదిన్నర పాటు పూర్తిగా ప్రజల్లోనే ఉంటానని, ప్రతి వారం ఒక నియోజకవర్గ కార్యకర్తలతో భేటీ అవుతానని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని ఏలూరు నియోజకవర్గంతో మొదలు పెడుతున్నామని తెలిపారు. చంద్రబాబు పాలన మొత్తం అబద్ధాలు, మోసాలేనని ఆరోపించిన జగన్..



ప్రశ్నిస్తే కేసులు పెట్టి వేధిస్తున్నారని మండిపడ్డారు. రెడ్‌బుక్ రాజ్యాంగంతో ఎవరితోనైనా ఎలా కావాలంటే అలా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. పోలీస్ వ్యవస్థను కూడా దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు. అలాగే, ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి దారుణంగా మారిందని జగన్ అన్నారు. ఒకప్పుడు ప్రభుత్వ స్కూళ్లకు డిమాండ్ ఉండేదని, ఇప్పుడు విద్యార్థులు భారీగా చదువు మానేస్తున్నారని పేర్కొన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని, గత ప్రభుత్వం హయాంలో చేపట్టిన మెడికల్ కాలేజీలను కూడా ఈ ప్రభుత్వం ప్రైవేటీకరిస్తోందని జగన్ ఆరోపించారు.



## పర్యాటక ప్రాజెక్టులకు
# పారిశ్రామిక హోదా

**పర్యాటకానికి ఏపీ అన్‌లాక్: సీఎం చంద్రబాబు**
**ఆతిథ్య రంగంలో పెట్టుబడులపై తమారా లీజర్ సంస్థతో చర్చలు**
**విశాఖలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటుకు కాలిబో ఏఐ సంస్థకు పిలుపు**

**దావోస్, (నినాదం):**

ఏపీలో పర్యాటక రంగంలో పెట్టుబడులకు విస్తృత అవకాశాలు ఉన్నాయని, ఇందుకోసం రాష్ట్రాన్ని పూర్తిగా అన్‌లాక్ చేశామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సులో భాగంగా ఆయన పలువురు పారిశ్రామికవేత్తలతో సమావేశమయ్యారు. రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో పర్యాటకం, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగాలపై ప్రధానంగా దృష్టి సారించారు. సదస్సులో భాగంగా తమారా లీజర్ సీఈఓ సృష్టి శిబులాల్‌తో సీఎం చంద్రబాబు భేటీ అయ్యారు. రాష్ట్రంలోని ఆతిథ్య రంగంలో పెట్టుబడి అవకాశాలను ఆమెకు వివరించారు. పర్యాటక ప్రాజెక్టులకు ఇప్పటికే పారిశ్రామిక హోదా కల్పించామని, పెట్టుబడిదారులకు అన్ని విధాలా ప్రోత్సాహం అందిస్తామని తెలిపారు. పోలవరం నుంచి భద్రాచలం వరకు గోదావరి తీరంలో, అలాగే కోనసీమ, గండికోట, అరకు, లంబసింగి వంటి ప్రాంతాల్లో టూరిజం ప్రాజెక్టులు అభివృద్ధి చేయడానికి అపార అవకాశాలు ఉన్నాయని సీఎం పేర్కొన్నారు. దీనిపై స్పందించిన తమారా ప్రతినిధులు, గిరిజన ప్రాంతాల్లో ఎకో టూరిజం పార్కులు, విశాఖ వంటి నగరాల్లో హోమ్ స్టే ప్రాజెక్టులు చేపట్టేందుకు ఆసక్తిగా ఉన్నామని తెలిపారు. మరోవైపు కాలిబో ఏఐ అకాడెమీ వ్యవస్థాపకులు రాజ్ వట్టికూటితోనూ ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. ఇప్పటికే అమరావతిలోని ఓ ప్రైవేట్ విశ్వవిద్యాలయంలో తమ సంస్థ యువతకు ఏఐలో శిక్షణనిస్తోందని కాలిబో ప్రతినిధులు సీఎంకు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్రంలోని ఇతర విశ్వవిద్యాలయాలకు కూడా విస్తరించాలని చంద్రబాబు సూచించారు. విశాఖపట్నంలోని మధురవాడ ఐటీ సెజ్‌లో ఒక "సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్" కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కాలిబో ఏఐ సంస్థను ఆయన ఆహ్వానించారు. ఈ సమావేశంలో మంత్రి టీజీ భరత్ కూడా పాల్గొన్నారు.



## దుష్ప్రచారాలను పార్టీ శ్రేణులు ఖండించాలని సూచన

**పార్టీ నేతలకు కీలక సూచన చేసిన పవన్ కల్యాణ్**

**అమరావతి, జనవరి 22 (నినాదం):**

జనసేన పార్టీపై ఎటువంటి దుష్టశక్తుల ప్రభావం పడకుండా జనసైనికులు, వీర మహిళలు, పార్టీ నాయకులు కాపు కాస్తున్నారని... పార్టీ పట్ల వారికున్న నిబద్ధత చాలా గొప్పదని ఏపీ డిప్యూటీ సీఎం ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ అన్నారు. పార్టీకి చెందిన కొందరు కీలక నాయకులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా.. సంస్థాగత అంశాలపై నేతలకు ఆయన దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ.. ఇటీవలి కాలంలో వ్యక్తుల మధ్య జరిగే ఘర్షణలు, ఆర్థిక లావాదేవీలు, మానసిక బలహీనతలు, వ్యక్తిగత కుల విభేదాలను జనసేన పార్టీకి ఆపాదించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కిరాయి వక్తలు, కిరాయి మాధ్యమాలు కలిసి పార్టీ ప్రతిష్ఠను దెబ్బతీయాలనే ఉద్దేశంతో ఇలాంటి దుష్ప్రచారాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ప్రత్యేకంగా వివాహేతర సంబంధాలు వంటి వ్యక్తిగత అంశాలను కూడా జనసేనపై రుద్దే ప్రయత్నాలు జరుగుతున్నాయని పవన్ పేర్కొన్నారు. ప్రజల దృష్టిని మళ్లించేందుకే ఈ విధమైన నీచ రాజకీయాలు చేస్తున్నారని ఆయన విమర్శించారు. ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ఇలాంటి దుష్ప్రచారాలను పార్టీ శ్రేణులు తీవ్రంగా ఖండించాలని సూచించారు.

**కోటప్పకొండ స్వామిని దర్శించుకున్న పవన్... ఆలయంలో ప్రత్యేక పూజలు**

డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కు దైవ భక్తి చాలా ఎక్కువ అనే సంగతి అందరికీ తెలిసిందే. వీలున్నప్పుడల్లా ఆయన దేవాలయాలను దర్శిస్తూనే ఉంటారు. తాజాగా ఆయన కోటప్పకొండ త్రికోటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. హెలికాప్టర్ లో అక్కడకు చేరుకున్న పవన్ కు ఆలయ అధికారులు, ప్రజాప్రతినిధులు స్వాగతం పలికారు. అనంతరం ఆయన ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఆయనకు తీర్థప్రసాదాలను అందించారు. కాసేపట్లో ఆయన కోటప్పకొండ–కొత్తపాలెం రోడ్డును ప్రారంభించారు.

## మద్యం కుంభకోణం కేసులో ఈడీ విచారణకు విజయసాయి

**విజయసాయిని ఏ5గా చేర్చిన సిట్**
**నేడు విచారణకు హాజరుకానున్న మిథున్ రెడ్డి**

**అమరావతి, జనవరి 22 (నినాదం):**



ఆంధ్రప్రదేశ్‌లో గత వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన మద్యం కుంభకోణం కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ED) దర్యాప్తును మరింత వేగవంతం చేసింది. దాదాపు రూ.3,500 కోట్ల అవినీతి జరిగిందన్న అనుమానాలతో ఈడీ లోతుగా దర్యాప్తు చేస్తోంది. ఈ కేసులో భాగంగా మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి ఈరోజు ఈడీ విచారణకు హాజరయ్యారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన సిట్ ఈ కేసులో విజయసాయిరెడ్డిని ఏ5 నిందితుడిగా చేర్చిన సంగతి తెలిసిందే. గతేడాది మేలో మనీలాండరింగ్ చట్టం కింద ఈడీ కేసు నమోదు చేయగా, ఇప్పుడు విచారణను ముమ్మరం చేసింది. 2019 నుంచి 2024 మధ్య రూపొందించిన మద్యం విధానంలో విజయసాయిరెడ్డి పాత్ర ఏమిటి? మద్యం కంపెనీల నుంచి వచ్చిన లంచాలు, షెల్ కంపెనీల ఏర్పాటు, వాటి ద్వారా విదేశాలకు నిధుల మళ్లింపు వంటి అంశాలపై ఈడీ అధికారులు ప్రశ్నించనున్నట్టు సమాచారం. ఈ విచారణలో ఆయన వాంగ్మూలాన్ని కూడా నమోదు చేయనున్నారు. ఇదే కేసులో రాజంపేట వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డిని నేడు విచారణకు హాజరుకావాలని అధికారులు పిలిచారు. ఇప్పటికే సిట్ అరెస్ట్ చేసి, బెయిల్‌పై ఉన్న మిథున్ రెడ్డిని ఇప్పుడు మనీలాండరింగ్ కోణంలో ప్రశ్నించనున్నారు. వరుసగా ఇద్దరు కీలక నేతలు ఈడీ విచారణ ఎదుర్కొంటుండటంతో ఏపీ రాజకీయాల్లో ఈ లిక్కర్ స్కామ్ కేసు మరింత హాట్ టాపిక్‌గా మారింది. రానున్న రోజుల్లో ఈ కేసు ఇంకెన్ని మలుపులు తిరుగుతుందోనన్న ఆసక్తి పెరుగుతోంది.

## గిరిజన జాతర.. మేడారం !



కొయ్య సెక్కితే బొమ్మరా..కొలిచి మొక్కితే అమ్మరా..! అంటూ కవి అందెశ్రీ పాడిన పాట ఎంతో అద్భుత మైనది. అందులో ఆధ్యాత్మిక తత్వ చింతనను బాగావెలవరించారు.భారతదేశ పురాణెతిహాసాల్లో విగ్రహాలు, దేవుళ్లు, పూజలు కూడా అంతా నమ్మకం, విశ్వాసం, భక్తిపైనే ఆధారపడి ఉన్నాయి. అందుకే చెట్టు, పుట్ట, గాలీ, నీరు, రాయిరప్పా అన్నీ మనకు దైవాలే. మనకు మేలుచేస్తున్న ప్రకృతిని దైవంగా కొలవడం ఒక్క భారతీయ సంస్కృతిలోనే చూస్తున్నాం. నమ్మకంతో పూజించడం మనఆచారం.అది దేవత కావచ్చు.. మైసమ్మ, మారెమ్మ ఇలా ఏరూపంలో అయినా గ్రామదేవతనలు కొలవడం ఆచారంగా వస్తోంది. అలాంటి ఓ అద్భుతమైన ఆచారంతో కోట్లాదిమంది ఆరాధ్య దైవాలుగా వెలిసిన వారే సమ్మక్క- సారలమ్మలు. సామాన్యమైన గిరిజన కుటుంబానికి చెందిన వీరు అసామాన్యంగా భక్తులు మనస్సులో నిలిచిపో యారు. కేవలం గిరిజనుల నమ్మకం ఇప్పుడు సమస్త జనజాతికి నమ్మకంగా, ఆరాధ్యంగా ఆ దేవతలు వెలిశారు. రెండేళ్లకోమారు జరిగే మేడారాం గిరిజన జాతర చూస్తే..ఆ అమ్మలు జనహృదయంలో ఎంతగా గూడుకట్టుకున్నారో చెప్పలేం. ఇదంతా అమ్మల మీద ఉన్న గౌరవం కావచ్చు..నమ్మకం కావచ్చు.. విశ్వాసం కావచ్చు... కొలిచి మొక్కిన వారికి కొండంత వేల్పులుగా వారు నిలిచి పోయారు. గుడిలేదు..గంటలు లేవు...కట్టుబాట్లు లేవు..పూజలు, ఆరాధ నలు.. హారతులు వంటివి ఏవీ లేకుండా నేరుగా అమ్మలను తలచుకుని మొకకకుని రావడం అన్న ఆధ్యాతిక జాతర బహుశా ప్రపంచంలో ఎక్కడా కానరాదు. ప్రపంచం లోనే అతిపెద్ద గిరిజన జాతర అయిన మేడారం సమ్మక్క-సారక్క జాతర ప్రారంభం కాబోతున్నది. ప్రారంభానికి ముందే వేలాదిగా భక్తులు తరలివచ్చి గద్దెల వద్ద మొక్కులు తీర్చుకుంటున్నారు. మేడారం అంటే గొప్ప జాతర .. రెండేళ్లకొకసారి వన దేవతలు భక్తులకు దర్శనమిచ్చి ఆశీర్వదిస్తారు. ఇది కేవలం జాతర మాత్రమే కాదు.. ప్రపంచం లోనే అతిపెద్ద గిరిజన పండు గగా ప్రసిద్దికెక్కింది. జాతర వచ్చిందంటే తెలుగు రాష్ట్రాలతో పాటు.. భారత దేశం.. ప్రపంచవ్యాప్తంగా భక్తులు మేడారంలో సమ్మక్క సారలమ్మ అమ్మవార్లను దర్శించుకుంటారు. కుంభమేళా తర్వాత కోట్లసంఖ్యలో భక్తులను ఆకర్షించే అతిపెద్ద ఉత్స వంగా నిలిచింది. నాలుగు రోజుల జాతరలో పాల్గొనేందుకు ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివస్తారు. ఈ ఏడాది జనవరి 28వ తేదీ నుంచి 31వ తేదీ వరకు నాలుగు రోజులపాటు అంగరంగ వైభవంగా జాతర నిర్వహించేందుకు ప్రభుత్వం అన్ని రకాల ఏర్పాట్లు చేసింది. ఈ ఏడాది గద్దెలను అభివృద్ధి చేశారు. జాతరకు నెల ముందు నుంచే లక్షలాది మంది మేడారానికి పోటెత్తారు. నిజానికి వనదేవతలైన సమ్మ క్క, సారలమ్మ తల్లి-కూతుర్లు... తెలంగాణ ప్రాంతాన్ని కాకతీయ రాజులు సుమారు 700 సంవత్సరాలు పరిపా లించారు. సమ్మక్క సారలమ్మలు జగిత్యాల జిల్లా ప్రాంతా నికి చెందిన గిరిజన జాతికి చెందినవారు. గిరిజనుల దొర మేడరాజు అడవిలో వేటాడుతుండగా.. ఒక పుట్టపై పులు లు, సింహాలు కాపలాగా ఉన్న పసిపాప సమ్మక్కను చూసి.. ఆ పాపను తీసుకెళ్లి పెంచుకున్నాడని చరిత్ర ద్వారా తెలు స్తుంది. అప్పటి వరకు కరువు.. కాటకాలతో ఇబ్బంది పడుతున్న ప్రజలు... సమ్మక్క రాకతో సమస్యలు తగ్గిపోయాయి. అంతేకాదు.. ఎలాంటి జబ్బునైనా ఆమె చేతి పసరుతో రోగాలు నయమయ్యా యని చెబుతుంటారు. యుక్తవయస్సు వచ్చిన తర్వాత సమ్మక్కను మేడారం పాలకుడు.... గిరిజన దొర...తన మేనల్లుడు అయిన పగిడిద్ద రాజుకు ఇచ్చి వివాహం చేశారు. వీరి దాంపత్య జీవనంలో సారలమ్మ, నాగులమ్మ అనే ఇద్దరు కుమార్తెలు, జంపన్న అనే కుమారుడు కలిగారు. మేడరాజు పొలవాస ప్రాంతానికి కోయ రాజు కాగా... పగిడిద్ద రాజు మేడారాన్ని పాలించాడని చరిత్ర చెబుతోంది. కాకతీయ సామ్రాజ్యం విస్తరణలో భాగంగా, కాకతీయ మొదటి ప్రభువు మేడరాజు పాలించిన ప్రాంతాన్ని ఆక్రమించేందుకు దండెత్తాడు. ఈ దాడిని తట్టుకోలేక మేడరాజు తన కుమార్తె సమ్మ క్క దగ్గర మేడారంలో ఆశ్రయం పొందుతాడు. పగిడిద్ద రాజు కాకతీయుల సామంతుడిగా ఉంటూ, వారికి ప్రతి నెలా కప్పం కట్టేవాడు. 3సంవత్సరాలుగా ఏర్పడిన కరువుల వల్ల కప్పం కట్టలేకపోవడం... మేడరాజుకు ఆశ్రయం ఇవ్వడం వంటి కారణాలతో కాకతీయులు ఆగ్రహించి మేడారంపై దండెత్తారు. కాకతీయ సైన్యాన్ని ఎదుర్కొనేంత బలం లేకపోయినా.. పగిడిద్ద రాజు, సమ్మక్క, సారక్క, వారి పిల్లలు సారలమ్మ, నాగులమ్మ, జంపన్నతో సహా కోయ ప్రజలంతా యుద్ధానికి సిద్ధమయ్యారు. బలమైన ఆయుధాలు, గుర్రాలు, ఏనుగులతో వచ్చిన కాకతీయ సైన్యంతో వందల సంఖ్యలో ఉన్న కోయ ప్రజలు బాణాలు, మొండి కత్తులతో భీకరంగా పోరాడారు. ఈ యుద్ధంలో పగిడిద్ద రాజు, సారలమ్మ, నాగులమ్మ వీరమరణం పొందారు. కుటుంబ సభ్యుల మర ణాలను చూసిన జంపన్న.. అవమానాన్ని భరించలేక పక్కనే ఉన్న సంపెంగ వాగులోకి దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. అప్పటి నుంచి ఆ వాగును జంపన్న వాగుగా పిలుస్తున్నారు. తన కుటుంబ సభ్యులందరూ మరణించారని తెలిసిన సమ్మక్క, ఏమాత్రం వెనుకాడకుండా కాళీమాతలా విజృంభించి శత్రువులను ఎదుర్కొంది. అయితే, వెనుక నుంచి ఒక సైనికుడు దొంగచాటున పొడిచి సమ్మక్కను తీవ్రంగా గాయపరిచాడు. రక్తం కారుతుండగానే ఆమె చిలుకల గుట్ట వైపు వెళ్లి, నెమలినార చెట్టు కింద ఉన్న పుట్ట దగ్గర కుంకుమ భరిణెగా మారి అదృశ్యమైందని చెబుతుంటారు. సమ్మక్క అదృశ్యమైన తర్వాత, గిరిజన ప్రజలకు ఆకాశం నుంచి కొన్ని మాటలు వినిపించాయి. 'ఈ గడ్డమీద పుట్టిన ప్రతి ఒక్కరూ వీరుడిలా రాజ్యాన్ని పాలించాలని, ఇక్కడ రెండు గద్దెలు కట్టి రెండేళ్లకొకసారి ఉత్సవం జరిపిస్తే వారి కోరికలు నెరవేరుస్తాను' అని ఆ మాటల సారాంశం. ఈ మాటలను అమ్మ ఆదేశంగా భావించిన గిరిజనులు.. అప్పటి నుంచి అమ్మలకు జాతర నిర్వహిస్తు న్నారు. ప్రతి రెండేళ్లకోసారి మాఘ శుద్ధ పౌర్ణమి రోజున మేడారంలో ఈ మహా జాతర జరుగుతుంది. నాలుగు రోజుల పాటు జరిగే ఈ జాతరలో అనేక సంప్రదాయాలు పాటిస్తారు. మొదటి రోజు కన్నెపల్లి నుంచి సారలమ్మను గద్దెకు తీసుకొస్తారు. రెండవరోజు చిలుకలగుట్టలోని కుంకుమ భరిణె రూపంలో ఉన్న సమ్మక్కను తీసుకొచ్చి గద్దెపై ప్రతిష్టిస్తారు.ఈదేవతలను గద్దెలపై ప్రతిష్ఠించే సమయంలో భక్తులు పూనకంతో ఊగిపోతారు.3వరోజు అమ్మవార్లు సమ్మక్క, సారక్క ఇద్దరూ గద్దెలపై కొలువుతీరి భక్తులకు దర్శనమిస్తారు. నాలుగవ రోజు సాయంత్రం వారికి ఆవాహన పలికి తిరిగి వనప్రవేశం చేయిస్తారు. దీంతో మేడారం జాతర ముగుస్తుంది. ఈపూ జలను వంశపారంపర్యంగా గిరిజన పూజారులే నిర్వహి స్తారు. అమ్మవార్లకు బంగారంగా బెల్లాన్ని సమర్పించు కోవడం ఇక్కడి ప్రత్యేక ఆచారం.

ఎడిటోరియల్

## సమ్మక్క సారలమ్మ పోస్టర్‌ను ఆవిష్కరించిన ఏసీపీ మాధవి



**జమ్మికుంట, జనవరి 22 (నినాదం):** మండలంలోని తనుగుల, గండ్రపల్లి, శంబునిపల్లి గ్రామాల్లో గత 50 ఏళ్లుగా జరుగుతున్న సమ్మక్క సారలమ్మ జాతర పోస్టర్ ను హుజురాబాద్ ఏసీపీ మాధవి, జమ్మికుంట పట్టణ సీఐ రామకృష్ణ గౌడ్ జాతర కమిటీ చైర్మన్ బుర్ర శ్రీనివాస్ గౌడ్,వైస్ చైర్మన్ బత్తుల పాండు తనుగుల, గండ్రపల్లి, శంబునిపల్లి గ్రామాల సర్పంచ్‌ల ఆధ్వర్యంలో సమ్మక్క సారలమ్మ జాతర పోస్టర్‌ను గురువారం ఆవిష్కరించారు.ఈసందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అవాంఛనియా సంఘటనలు కలుగకుండా బందోబస్త్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.జాతరను ఎలాంటి అల్లర్లు జరగకుండా ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు.అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు చైర్మన్ బుర్ర శ్రీనివాస్ తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు జక్కె కిరణ్, తోట లక్ష్మణ్, నాయకులు సదానందం,వెంకట్ రెడ్డి, రజినీకాంత్, బీరేందర్, రాజేశ్వర్ రావు,సమ్మారావు, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## సమ్మక్క సారలమ్మ జాతర పోస్టర్ ఆవిష్కరణ

**జాతర ఏర్పాట్లు అభినందనీయం..**
**ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ కనవేన తిరుపతి**




జమ్మికుంట,జనవరి 22 (నినాదం): జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 15వ వార్డు కేశవపూర్‌లో కొలువై ఉన్న శ్రీసమ్మక్క సారలమ్మ జాతర పోస్టర్‌ని హుజురాబాద్ జమ్మికుంట బ్రాంచ్, ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ కనవేన తిరుపతి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర నాయకులు పొన్నగంటి మల్లయ్య. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సుంకరి రమేష్ మహిళా అధ్యక్షురాలు పూదరి శివకుమార్ మాట్లాడుతూ మరోమేడారం జాతరగా పిలుచుకునే కేశవపురం సమ్మక్క సారలమ్మ జాతరకు వచ్చే భక్తులకు ఉత్సవ కమిటీ సభ్యులు సకల ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. మున్సిపల్ పరిధిలో జరిగే అతిపెద్ద జాతర అని భారీ సంఖ్యలో ఇక్కడికి భక్తులు వస్తారని వారి కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరిగిందని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 15వ వార్డు అధ్యక్షులు మైస సురేష్, వార్డు నాయకులు పాతకాల ప్రవీణ్, పాతకాల రమేష్, పాతకాల రాజకుమార్, ఎల్కపెల్లి వెంకటేష్, ఎల్కపెల్లి ప్రమోద్, సందీప్,వేల్పుల అనిల్ గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది.

# గ్రీన్‌లాండ్‌పై ట్రంప్ వ్యాఖ్యల దుమారం

**అక్కడ ఏం జరుగుతుందో మాకనవసరం**
**ట్రంప్ వ్యాఖ్యలకు రష్యా అధినూత కౌంటర్**





**మాస్కో:** స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సులో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. గ్రీన్‌లాండ్ భద్రతకు చైనా, రష్యా నుంచి ముప్పు పొంచి ఉందని చేసిన ఆరోపణలను మాస్కో తిప్పికొట్టింది. ట్రంప్ చేసిన వ్యాఖ్యలకు రష్యా అధ్యక్షుడు వ్లాదిమర్ పుతిన్ కౌంటర్ ఇచ్చా రు. ఈ మేరకు జాతీయ భద్రతా మండలి సమా వేశంలో పుతిన్ స్పందిస్తూ.. పలు కీలక వ్యాఖ్యలు చేశారు. 'గ్రీన్‌లాండ్‌లో ఏం జరుగుతుందో మాకు అనవసరం. మొదటి నుంచి గ్రీన్‌లాండ్‌ను డెన్మార్క్ ఒక చిన్న ప్రాంతంగానే చూసింది. ప్రస్తుతానికి ఈ అంశంపై ఎవరికీ పట్టింపు, ఆసక్తి లేదని నా ఉద్దేశం' పుతిన్ చెప్పారు. ఎవరెన్ని రకాలుగా బెది రించినా.. ఈ విషయంలో రష్యా ఎలాంటి ఆందో ళన చెందాల్సిన అవసరం లేదన్నారు. గ్రీన్‌లాండ్ వ్యవహారం అమెరికా, డెన్మార్క్‌లు కలిసి పరిష్కరిం చుకుంటాయని పుతిన్ చెప్పారు. 1917లో డెన్మార్క్..వర్జిన్ దీవులను అమెరికాకు విక్రయిం చింది. 1867లో రష్యా.. అలస్కాను యూఎస్‌కు 7.2మిలియన్ డాలర్లరకు అమ్మిందని ఈ సంద ర్భంగా గుర్తు చేశారు పుతిన్. గాజాలో యుద్ధాన్ని అంతం చేయడానికి ట్రంప్ ప్రతిపాదించిన 'బోర్డ్ ఆఫ్ పీస్'పై కూడా పుతిన్ స్పందించారు. ఈ విషయంపై విదేశాంగ మంత్రిత్వ శాఖకు అందిన పత్రాలను పరిశీలించాలని ఆయన తెలిపారు. అంతర్జాతీయ స్థిరత్వాన్ని బలోపేతం చేయడం, ప్రపంచ శాంతి భద్రత కోసం చేసే ప్రయత్నాలకు రష్యా ఎప్పుడూ మద్దతిస్తుంద న్నారు. గాజా శాంతి ప్రణాళికకు 1 బిలియన్ డాలర్ల సొమ్ము విరాళంగా ఇవ్వనున్నట్లు ఈ సందర్భంగా పుతిన్ ప్రకటించారు.

# చదువులతల్లి సరస్వతి పుట్టిన రోజు

**వసంత పంచమి పుణ్యతిథి శుభప్రదం.. అక్షరాభ్యాసాలకు ప్రత్యేకం**

**బాసర, జనవరి 22(నినాదం): మాఘ మాసం అం టేనే పర్వదినాలను మోసుకొచ్చేది. ఈ మాసంలో వచ్చే వసంత పంచమితో ఈ పర్వదినాలు ప్రారంభమవుతాయి. ఈవసంత పంచమిని శ్రీపం చమి అని కూడా అంటారు. ఈ ఏడాది జనవరి 23న శుక్రవారం వసంత పంచమి వచ్చింది. సాక్షాత్తూ చదువుల తల్లి సరస్వతీ దేవి ఈ రోజే జన్మించిందని పురాణాలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో తెలుగు రాష్ట్రాల్లోని అన్ని ప్రముఖ దేవాల యాలు.. బాసర, వర్గల్, విజయవాడలోని కనక దుర్గమ్మ దేవాలయాలకు భక్తులు పోటెత్తనున్నారు. ఈ రోజు చిన్న పిల్లలకు అక్షరాభ్యాసం చేయిస్తే.. వారికి విద్యాబుద్ధులు వికసించి.. భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరతారని నమ్మిక. అందుకే ఈ రోజు తమ పిల్లలకు అక్షరాభ్యాసం చేయించేందుకు తల్లిదండ్రులు ఉత్సాహం చూపుతారు.**

ఈ ఏడాది పంచమి తిథి జనవరి 23 శుక్రవారం తెల్లవారుజామున 2.28 గంటలకు ప్రారం భమ వుతుంది. మర్నాడు అనగా.. శనివారం తెల్లవారు జామున 1.46 గంటలకు ముగుస్తుంది. సూర్యో దయంతిథిని ప్రామాణికంగా తీసుకుంటారు కనుక.. జనవరి 23న వసంత పంచమి జరుపుకో వాలని పండితులు స్పష్టం చేస్తున్నారు. ఆ రోజు ఉదయం 7:15 నుంచి మధ్యాహ్నం 12:33 గంటలలోపు సరస్వతీ పూజకు మంచి సమయ మని భక్తులకు సూచిస్తున్నారు. పురాణాల ప్రకారం.. బ్రహ్మదేవుడు యావత్ సృష్టికి వాక్కును అందించడానికి సరస్వతీ దేవిని ఈ రోజే.. వసంత పంచమి వేళ సృష్టించారని చెబుతారు. అందుకే ఈ మాఘ శుద్ధ పంచమి సరస్వతీ దేవి జన్మదినంగా





పరిగణిస్తారు. విద్యార్థినీ విద్యార్థులతోపాటు సంగీత, సాహిత్య కళాకారులకు ఈ శ్రీ పంచమి గొప్ప పర్వదినమని అభివర్ణిస్తారు. ఆ క్రమంలోనే తమ చిన్నారులతో అమ్మవారి దేవాలయాలకు తల్లిదండ్రులు తరలివెళ్తారు. ఈ వసంత పంచమి వేళ జరిపే పూజల్లో పసుపు వర్ణానికి అధిక ప్రాధాన్యమిస్తారు. పసుపు రంగు.. వసంతకాలం రాకకు సంకేతంగా భావిస్తారు. అలాగే మనలోని జ్ఞానానికి పసుపు వర్ణం సంకే తం.అందుకే ఈరోజు సరస్వతీ దేవిని దర్శించుకునేభక్తులంతా పసుపురంగు దుస్తులు ధరిస్తారు. అంతేకాకుండా ఈరోజు పలు శుభకార్యాలకు అనుకూలమైన తిథిఅని పండితులు వివరిస్తారు. అమ్మవారికి..పసుపురంగులో ఉండే కేసరి, పులిహోర, పసుపురంగు తీపి పదార్థాలను నైవేద్యంగా నివేదిస్తారు. వసంత పంచమి రోజు పిల్లలకు అక్షరాభ్యాసం చేయించడం ఎంతో శుభప్రదం.అందుకే తెలంగాణలోని నిర్మల్ జిల్లాలోని బాసర క్షేత్రంలో ఈ వసంత పంచమి రోజు పిల్లలకు అక్షరాభ్యాసం చేయించడం కోసం వేలా దిగా భక్తులు తరలి వస్తారు. ఈరోజు కేవలం అక్షరాభ్యాసాలకు మాత్రమే కాదు.. కొత్త పని ప్రారంభాలకు, వ్యాపారం ప్రారంభానికి, పిల్లలకు పుట్టి వెంట్రుకలు తీయడానికి, అన్నప్రాసన చేయడానికి, నూతన గృహప్రవేశాలు వంటి అనేక శుభకార్యాలకు అత్యంత అనుకూలమైన తిథిగా పండితులు చెబుతారు. ఈరోజున సరస్వతి గుడికి వెళ్లి అమ్మవారికి పూజలు చేయడం, ఇంట్లో సరస్వతీ దేవిపూజ చేయడం, సరస్వతి మంత్రాలు చదవడం, చదువుకునే పిల్లలు మనసులో కోరికలను అమ్మవారికి చెప్పుకోవడం వల్ల సరస్వతీ దేవి అనుగ్రహం కలుగుతుందని విశ్వాసం. అంతే కాకుండా ఈ వసంత పంచమి రోజు ఎవరైతే సరస్వతి దేవికి పూజ చేస్తారు వారికి అమ్మవారి ఆశీస్సులతో పాటు ఏకాగ్రత, పట్టుదల, జ్ఞాపకశక్తి పెరిగి చదువులపై మనసు లగ్నం చేయగలుగుతారని మన పురాణాల్లో చెప్పబడింది. అంతేకాకుండా ఈరోజు చేసే దానాలకు కూడా విశేషమైన ప్రాముఖ్యతఉంది.అందుకే ఈ వసంత పంచమి రోజు విద్యార్థులు పెన్నులు, బలపాలు, పుస్తకాలు, పెన్సిళ్లు వంటివి తోటి విద్యార్థులకు దానం చేస్తారు.వసంత పంచమి రోజున పిల్లలకు అక్షరాభ్యాసం చేయించడం అత్యంత శుభప్రదమని పండితులు చెబుతు న్నారు. ఈ రోజున చదువు ప్రారంభిస్తే పిల్లలు విద్యలో రాణించి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకుంటారని పండితులు చెబు తున్నారు. పురాణాల ప్రకారం వసంత పంచమి అనేది జ్ఞాన దేవత సరస్వతి దేవి పుట్టిన రోజు కావడంతోపాటు వసంత రుతువు కూడా ప్రారం భమవుతుంది. అక్షరాభ్యాసానికి ముహూ ర్తంతో సంబంధం లేకుండా చూడకుండా అక్షరాభ్యా సాలు చేస్తారు.ఆరోజు సరస్వతిదేవి చదువుల తల్లి పుట్టిన రోజు కాబట్టి సరస్వతీదేవి ఆరాధన వల్ల వాక్శుద్ధి కలుగుతుంది. సరస్వతి దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించి, పుస్తకాలు, పెన్నులు, బలపాలు వంటి విద్యాసంబంధిత వస్తు వులను దానం చేయడం ఆనవాయితీగా వస్తోంది. ఆలోచన, ప్రతిభ, ధారణ, ప్రజ్ఞ, స్ఫురణ శక్తి...వీటి స్వరూపమే సరస్వతీదేవి. అమ్మ అనుగ్రహం ఉంటే సద్బుద్ధిని పొందుతారు..

## గాయని జానకి ఇంటి విషాదం కుమారుడు మురళీకృష్ణ అస్తమయం



**చెన్నై, జనవరి22(నినాదం):** దక్షిణాది ప్రముఖ గాయని ఎస్.జానకి ఇంట విషాదం చోటు చేసుకుంది. ఆమె ఏకైక కుమారుడు మురళీకృష్ణ (65) కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన,పరిస్థితి విషమించడంతో గురువారం ఉదయం తుదిశ్వాస విడిచారు. ఈ విషయాన్ని గాయని కె.ఎస్ చిత్ర సోషల్ మీడియా వేదికగా తెలిపారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. 'మేమంతా ఎంతో ఇష్టపడే సోదరుడు, మన ప్రియమైన జానకి అమ్మగారి ఏకైక కుమారుడు మురళీ ఆకస్మికంగా మరణం ఎంతో షాక్‌కి గురి చేసింది. మంచి సోదరుడిని కోల్పోయాం. భరించలేని ఈ దుఃఖాన్ని, విషాదాన్ని అధిగమించేందుకు జానకమ్మకు ఆ భగవంతుడు అపారమైన శక్తిని ఇవ్వాలని ప్రార్థిస్తున్నాను. మురళీ ఆత్మ శాంతించాలని కోరుకుంటున్నా' అని చిత్ర పోస్ట్‌లో పేర్కొన్నారు. మురళీకృష్ణ జానకి కుమారుడిగానే కాకుండా తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్నారు. ఆయన సుప్రసిద్ధ భరతనాట్య కళాకారుడు. శాస్త్రీయ నృత్యంలో మంచి ప్రావీణ్యం ఉన్న ఆయన, పలువురు విద్యార్థులకు శిక్షణ కూడా ఇచ్చారు. అంతేకాకుండా, నటనపై ఉన్న ఆసక్తితో 'వినాయకుడు', 'మల్లెపువ్వు' వంటి చిత్రాల్లో నటించారు.కన్నడ సినిమా 'కూలింగ్ గ్లాస్'కు రచయితగానూ వర్క్ చేశారు. మురళీకృష్ణకు భార్య ఉమ, ఇద్దరు కుమార్తెలు వర్ష, అప్సర ఉన్నారు.

## పారమితలో అన్నదాన కార్యక్రమం




**కరీంనగర్, జనవరి 22(నినాదం):** పారమిత విద్యా సంస్థల డైరెక్టర్ ఇనుగంటి ప్రసూన ప్రసాదరావు జన్మదినాన్ని పురస్కరించుకుని గురువారం, మార్కెట్ వెంకటేశ్వరస్వామి ఆలయం సమీపంలో 300 మంది కి మీల్స్ ఆన్ వీల్స్ అనే మానవతా సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు.ప్రసూన ప్రసాదరావు జన్మదినోత్సవం సందర్భంగా మీల్స్ ఆన్ వీల్స్ అనే మానవతా సేవా కార్యక్రమంలో పేదల ఆకలి నివారణ కార్యక్రమంలో భాగంగా, పేదలు, రోజువారీ వేతన కార్మికులు, వృద్ధులు, నిరాశ్రయులకుభోజనాన్ని అందించారు. పెద్ద సంఖ్యలో లబ్ధిదారులు వేదిక వద్దకు ఆహారాన్ని ప్రేమతో స్వీకరించారు. మేము సేవ చేస్తాము అనే నినాదాన్ని ప్రతిబింబిస్తూ గౌరవంగా పారమిత డైరెక్టర్లు స్వయంగా ప్రేమ, కరుణతో వారికి వడ్డించారు. కార్యక్రమలో పారమిత పాఠశాలల డైరెక్టర్స్ ప్రసూన ప్రసాదరావు అనుకర్‌రావు లయన్ క్లబ్ నిర్వాహకులు పెద్ది విద్యాసాగర్ చైర్మన్‌బోడ్ల రవీందర్,ముక్కా శరత్ కృష్ణ,ఎంజేఫ్ అధ్యక్షుడు, లయన్ మ్యాడం శివకాంత్ పీఎంజేఫ్ చీఫ్ కో-ఆర్డినేటర్, లయన్ బట్టు వినోద్ ఎంజేఫ్ ఫైనాన్స్ కోఆర్డినేటర్ పారమిత ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## జననం తప్ప మరణం లేని గొప్ప స్వాతంత్ర సమర యోధులు నేతాజీ



నాకు రక్తాన్ని ఇవ్వండి స్వేచ్ఛను మీకు ఇస్తానన్న సుభాష్ చంద్ర బోస్ గొప్ప యోధులు స్వేచ్ఛ ఎవరికి ఇవ్వబడదు మనకు మనమే తీసుకోవాలి మనం ఎప్పటికీ గుర్తుంచు కోవాలి అన్యాయంతో రాజీ పడడం అంటే అతి పెద్ద నేరం చేసినట్టే ఇవన్నీ నేతాజీ చెప్పిన మాటలునేతాజీ సుభాష్ చంద్రబోస్ భారత స్వాతంత్ర్య సమరయోధుడు. దిల్లీ చలో", "జై హింద్", "నాకు రక్తాన్ని ఇవ్వండి, నేను మీకు స్వేచ్ఛను ఇస్తాను" అనేవి నేతాజీ సుభాష్ చంద్రబోస్ ప్రసిద్ధ నినాదము సాయుధ పోరాటం ద్వారా ఆంగ్లేయులను దేశం నుంచి తరిమి కొట్టవచ్చునని నమ్మి, అది ఆచరణలో పెట్టిన వాడు. ఇతని మరణం ఇప్పటికీ ఒక రహస్యంగా మిగిలిపోయింది. జానకీనాథ బోస్, ప్రభాబతి బోస్.బోసుకి 2సార్లు భారత జాతీయ కాంగ్రెస్కు అధ్యక్షుడిగా ఎన్నికైనా గాంధీతో సిద్ధాంత పరమైన అభిప్రాయ భేదాల వలన ఆ పదవికి రాజీనామా చేశాడు. గాంధీ అహింసావాదం మాత్రమే స్వాతంత్ర్య సాధనకు సరిపోదని, పోరుబాట కూడా ముఖ్యమని బోసు భావన. ఈ అభిప్రాయాలతోనే ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ (ఆల్ ఇండియా యూత్ లీగ్) అనే రాజకీయ పార్టీని కూడా స్థాపించాడు. ఈయనను ఆంగ్లేయులు దాదాపు 11 సార్లు కారాగారంలో నిర్బంధించారు. 1939లో రెండవ ప్రపంచ యుద్ధం మొదలైంది. ఆంగ్లేయులను దెబ్బ తీయటానికి బోసు దీన్ని ఒక సువర్ణవకాశంగా భావించాడు. యుద్ధం ప్రారంభం కాగానే ఆంగ్లేయులపై పోరాడేందుకు కూటమి ఏర్పాటు చేసే ఉద్దేశంతో రష్యా, జర్మనీ, జపాను దేశాలలో పర్యటించాడు. జపాను సహా యంతో భారతయుద్ధ ఖైదీలు,రబ్బరుతోట కూలీ లు, ఔత్సాహికులతో భారత జాతీయ సైన్యాన్ని ఏర్పాటు చేశాడు. జపాను ప్రభుత్వం అందించిన సైనిక, ఆర్థిక, దౌత్య సహకారాలతో సింగపూర్ లో ఆజాద్ హింద్ ప్రభుత్వాన్ని ఏర్పరచాడు. బోసు మరణం వివాదాస్పదమైంది. 1945 ఆగస్టు 18 లో తైవాన్లో జరిగిన విమాన ప్రమాదంలో బోసు మరణించాడని ప్రకటించినప్పటికీ, అతను ప్రమాదం నుంచి బయట పడి అజ్ఞాతంలోకి వెళ్ళాడని అధిక సంఖ్యాకుల అభిప్రాయం. సుభాష్ చంద్రబోస్ 1897 జనవరి 23 న లో, భారతదేశంలోని ఒడిషా లోని కటక్ పట్టణంలో జన్మించాడు. అతని తండ్రి జానకినాథ్ బోస్ గొప్ప లాయరు. గొప్ప జాతీయవాది. బెంగాల్ శాసనమండలికి కూడా ఎన్నికయ్యాడు. తల్లి పేరు ప్రభాబతి బోస్. బోస్ విద్యాభ్యాసం కటక్లోని రావెన్షా కాలేజియేట్ స్కూలులోను, కలకత్తాలోని స్కాటిష్ చర్చి కాలేజిలోను, ఫిట్జ్ విలియమ్ కాలేజిలోను సాగింది. 1920 లో బోస్ భారతీయ సివిల్ సర్వీసు పరీక్షలకు హాజరై అందులో నాలుగవ స్థానంలో నిలిచాడు. ఇంగ్లీషులో అత్యధిక మార్కులు సాధించాడు. అయినా 1921 ఏప్రిల్?లో ఎంతో ప్రతిష్ఠాత్మకమైన ఇండియన్ సివిల్ సర్వీసు నుండి వైదొలగి భారత స్వాతంత్ర్య సంగ్రామంలో పాల్గొననారంభించాడు. భారత జాతీయ కాంగ్రెస్ యువజన విభాగంలో చురుకైన పాత్ర నిర్వహించసాగాడు.సహాయ నిరాకరణోద్యమం సమయంలో మహాత్మా గాంధీ బోస్?ను కలకత్తా పంపాడు. అక్కడ చిత్తరంజన్ దాస్ తో కలసి బోస్ బెంగాల్?లో ఉద్యమం నిర్వహించాడు. ఐరోపాలో ఉన్న సమయంలో బోస్ ఆలోచనలలో క్రొత్త భావాలు చోటు చేసుకొన్నాయి. స్వతంత్ర దేశంగా అవతరించడానికీ, మనడానికీ భారత దేశానికి ఇతర దేశాల సహకారం, దౌత్య సమర్థన, ప్రత్యేక సైన్యం ఉండాలని గ్రహించాడు. 1937 డిసెంబరు 26న బోస్ ఎమిలీ షెంకెల్ అనే తన కార్యదర్శిని వివాహం చేసుకొన్నాడు. ఈమె ఆస్ట్రియాలో జన్మించింది. వారికి 1942 లో పుట్టిన కూతురు పేరు అనిత. బోస్ తన భార్యకు వ్రాసిన అనేక ఉత్తరాలను తరువాత లెటర్స్ అనే సంకలన పుస్తకంగా శిశిర్ కుమార్ బోస్, సుగాతా బోస్ ప్రచురించారు.

స్వాతంత్ర్యానికి బోస్ ప్రణాళిక

జర్మనీలోభారత జాతీయ సైన్యం అదృశ్యం, అనుమానాస్పద మరణమును రెంకోజీ ఆలయం (జపాన్) అధికారికంగా ప్రకటించిన దాని ప్రకారం బోస్ ఆగష్టు 18, 1945లో తైవాన్ మీదుగా టోక్యోకు ప్రయాణిస్తుండగా విమాన ప్రమాదంలో మరణించాడు. కానీ ఆయన శవం మాత్రం దొరకలేదు. దీని వల్ల ఆయన బతికి ఉండవచ్చునని ఎన్నో కథలు ప్రాచుర్యంలో ఉన్నాయి. వాటిలో ఒకటి బోస్ సోవియట్ యూనియన్కు బందీగా ఉండగా సైబీరియాలో మరణించాడని. దీనిని విచారించడానికి భారత ప్రభుత్వం చాలా కమిటీలను ఏర్పాటు చేసింది. 1956 మే నెలలో నలుగురు సభ్యులతో కూడిన షానవాజ్ కమిటీ బోస్ మరణాన్ని గురించి విచారించడానికి జపాన్కు వెళ్ళింది. అప్పట్లో భారత్ కు తైవాన్ తో మంచి సంబంధాలు లేకపోవడంతో వారి సహకారం కొరవడింది. దాంతో ఇది ఆశించినంత ఫలితాలు ఇవ్వలేదు. కానీ 1999-2005 లో విచారణ చేపట్టిన ముఖర్జీ కమిషన్ తైవాన్ ప్రభుత్వంతో చేతులు కలిపి బోసు ప్రయాణిస్తున్న ఏ విమానమూ అక్కడ కూలిపోలేదని నిర్ధారణకు వచ్చింది.అంతే కాకుండా అమెరికా ప్రభుత్వం కూడా దీన్ని సమర్థిస్తూ ఈ కమిషన్ కు లేఖను పంపడం జరిగిందిఈ కమిషన్ తన నివేదికను నవంబర్ 8, 2005 ప్రభుత్వానికి సమర్పించింది. దీన్ని ప్రభుత్వం మే 17, 2006లో పార్లమెంటులో ప్రవేశపెట్టింది. ఈ కమిషన్ నివేదిక ప్రకారం బోస్ విమాన ప్రమాదంలో చనిపోలేదనీ, రెంకోజీ గుడిలో ఉన్నది ఆయన చితాభస్మం కాదని తేలింది. అయితే భారత ప్రభుత్వం మాత్రం ఈ కమిషన్ నివేదికను తిరస్కరించింది. చరిత్ర ఉన్నంత కాలం బోస్ భారత ప్రజల గుండెల్లో ఉంటారు నేటి యువతరము నేతాజీ ని స్ఫూర్తిగా తీసుకోవాలి వారి చరిత్రను అధ్యయనం చేయాలి.


**- కామిడి సతీష్ రెడ్డి,**
**జయశంకర్ భూపాల్ పల్లి జిల్లా**
**9848445134**

# హైవేలపై డేగ కన్ను... ఇక ట్రాఫిక్ ఉల్లంఘనల ఆటకట్టు!

## సురక్షిత ప్రయాణానికి సీసీ కెమెరాల అండ!

జాతీయ రహదారులపై ప్రయాణాన్ని మరింత సురక్షితం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం మరియు నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా తీసుకున్న నిర్ణయం దేశ రవాణా రంగంలో ఒక సరికొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టింది. అభివృద్ధి చెందుతున్న భారతదేశంలో రహదారులు ప్రగతికి సంకేతాలుగా మారుతున్న తరుణంలో, అదే స్థాయిలో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలు ఆందోళన కలిగిస్తున్నాయి. నిత్యం వేల సంఖ్యలో జరుగుతున్న ప్రమాదాలు అమాయకుల ప్రాణాలను బలి తీసుకోవడమే కాకుండా, ఎన్నో కుటుంబాలను సామాజికంగా మరియు ఆర్థికంగా కోలుకోలేని దెబ్బ తీస్తున్నాయి. ఈ మృత్యుపాశాల నుంచి ప్రయాణికులను రక్షించేందుకు ప్రభుత్వం ఇప్పుడు 'డిజిటల్ రక్షణ కవచాన్ని' సిద్ధం చేస్తోంది. ఇందులో భాగంగా ప్రతి కిలోమీటరుకు ఒక అత్యాధునిక సీసీ కెమెరాను ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదన రహదారి నిఘా వ్యవస్థను సమూలంగా మార్చివేయనుంది. దేశవ్యాప్తంగా అమలవుతున్న ఈ బృహత్తర ప్రాజెక్టులో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో పనులు ఇప్పటికే యుద్ధ ప్రాతిపదికన సాగుతున్నాయి. ముఖ్యంగా ఉత్తర తెలంగాణ ముఖద్వారమైన ఆదిలాబాద్ మరియు నిర్మల్ జిల్లాల గుండా వెళ్లే 44వ జాతీయ రహదారిపై ప్రాథమికంగా ఈ వ్యవస్థను అందుబాటులోకి తెస్తున్నారు. ఇది పూర్తయిన వెంటనే హైదరాబాద్-విజయవాడ మరియు హైదరాబాద్-బెంగళూరు వంటి కీలక రహదారులతో పాటు రాష్ట్రంలోని మిగిలిన అన్ని ప్రధాన మార్గాల్లోనూ ఈ కెమెరాల ఏర్పాటును పూర్తి చేయనున్నారు.

?ఈ ఆధునిక నిఘా వ్యవస్థ కేవలం ట్రాఫిక్ ఉల్లంఘనలను గుర్తించి జరిమానాలు వేయడానికే పరిమితం కాకుండా, ప్రమాదం జరిగిన తక్షణమే స్పందించే ఒక సమగ్ర అత్యవసర సహాయక యంత్రాంగంగా పనిచేస్తుంది. సాధారణంగా



జాతీయ రహదారులపై ప్రమాదాలు జరిగినప్పుడు సమాచారం ఆలస్యంగా అందడం వల్ల, బాధితులకు 'గోల్డెన్ అవర్'లో అంటే ప్రమాదం జరిగిన మొదటి గంటలోపు వైద్యం అందక మరణాల శాతం పెరుగుతోంది. ఈ కొత్త వ్యవస్థ ద్వారా ప్రతి కిలోమీటరుకు ఒక హై-డెఫినిషన్ కెమెరా ఉండటం వల్ల, సమీపంలోని టోల్ ప్లాజా వద్ద ఉండే కంట్రోల్ రూమ్ సిబ్బంది నిరంతరం రహదారిని పర్యవేక్షించే అవకాశం ఉంటుంది. ఎక్కడైనా వాహనం నిలిచిపోయినా, టైర్ పేలిపోయినా లేదా చిన్నపాటి ప్రమాదం జరిగినా, ఆ సమాచారం క్షణాల్లో కంట్రోల్ రూమ్?కు చేరుతుంది. అక్కడి నుండి వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్?కు, పెట్రోలింగ్ వాహనాలకు మరియు అంబులెన్స్ సిబ్బందికి సమాచారం అందుతుంది. దీనివల్ల సహాయక చర్యలు వేగవంతమై ఎన్నో ప్రాణాలను కాపాడవచ్చు. అలాగే రహదారులపై ఏర్పాటు చేస్తున్న ఓవర్ హెడ్ డిజిటల్ ఆర్చిలు వాహనదారులకు అడుగడుగునా మార్గనిర్దేశనం చేస్తాయి. వీటిపై రాబోయే పట్టణాలు, గ్రామాల వివరాలు, దూరం మరియు రహదారిపై ఉన్న ట్రాఫిక్ పరిస్థితులను ఎప్పటికప్పుడు ప్రదర్శిస్తారు. ఇది డ్రైవర్లలో ఉన్న అయోమ్యాన్ని తొలగించి సురక్షిత ప్రయాణానికి దోహదపడుతుంది.

?తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన 'విజన్ - 2047' ప్రణాళికలో రోడ్డు భద్రతను అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశంగా చేర్చారు. రాష్ట్రాన్ని ఆర్థికంగా బలోపేతం చేయడంతో పాటు, పౌరుల ప్రాణాలకు భరోసా కల్పించడం ఈ లక్ష్యం యొక్క ముఖ్య ఉద్దేశ్యం. జాతీయ రహదారులపై మరణాలను సున్నాకు తగ్గించడం (జీరో యాక్సిడెంట్ డెత్స్) అనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోంది. గణాంకాలను పరిశీలిస్తే పరిస్థితి తీవ్రత అర్థమవుతుంది. తెలంగాణ రాష్ట్రంలో ఏటా సుమారు ఇరవై మూడు వేలకు పైగా రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయి. వీటిలో దాదాపు ఏడున్నర వేల మంది ప్రాణాలు కోల్పోతుండగా, వేల సంఖ్యలో ప్రజలు శాశ్వత అంగవైకల్యానికి గురవుతున్నారు. ఈ మరణాలలో అధిక శాతం కేవలం అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించకపోవడం మరియు కార్లలో సీటు బెల్టు పెట్టుకోకపోవడం వల్లనే జరుగుతున్నాయి. నిఘా కెమెరాల ఏర్పాటు వల్ల వాహనదారులలో ఒక రకమైన సామాజిక బాధ్యత మరియు భయం పెరుగుతాయి. రహదారిపై ప్రతి అడుగులోనూ తాము పర్యవేక్షణలో ఉన్నామన్న స్పృహ డ్రైవర్లలో క్రమశిక్షణను పెంచుతుంది, తద్వారా నిబంధనల ఉల్లంఘనలు తగ్గుముఖం పట్టే అవకాశం ఉంది.

?ప్రస్తుతం రహదారులపై ప్రయాణించే వారిలో నిబంధనలను పాటించకపోవడం అనేది ఒక సాధారణ అలవాటుగా మారింది. రహదారి భద్రత అనేది కేవలం ప్రభుత్వాల బాధ్యత మాత్రమే కాకుండా, ప్రతి పౌరుడి నైతిక కర్తవ్యం కూడా అన్న విషయాన్ని గుర్తించాలి. అభివృద్ధి చెందిన దేశాలలో రహదారులపై నిఘా వ్యవస్థ అత్యంత పటిష్టంగా ఉండటం వల్లే అక్కడ ప్రమాదాల సంఖ్య తక్కువగా ఉంటుంది. ఇప్పుడు భారతదేశం కూడా అదే బాటలో పయనిస్తోంది. ఈ సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి రావడం వల్ల క్షేత్రస్థాయిలో ఉన్న పోలీసు సిబ్బందికి కూడా పనిభారం తగ్గుతుంది. ప్రతి మలుపులోనూ పోలీసులను ఉంచడం సాధ్యం కాదు కాబట్టి, ఈ 'డిజిటల్ కళ్లు' నిరంతరం అప్రమత్తంగా ఉండి నిబంధనలు అతిక్రమించే వారిని కెమెరాల్లో బంధిస్తాయి. దీనికి తోడు రాబోయే రోజుల్లో ఈ వ్యవస్థను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ూ×) తో అనుసంధానం చేయనున్నారు. దీనివల్ల ప్రమాదాలు ఎక్కువగా జరిగే 'బ్లాక్ స్పాట్స్'ను ముందుగానే గుర్తించి, అక్కడ వాహనదారులను హెచ్చరించడం లేదా రహదారి డిజైన్?లో మార్పులు చేయడం వంటివి సులభమవుతాయి.

?స్మార్ట్ హైవేల దిశగా భారత్ వేస్తున్న ఈ అడుగులు కేవలం భద్రతకే పరిమితం కాకుండా పారిశ్రామిక, లాజిస్టిక్ మరియు పర్యాటక రంగాలకు కూడా ఊతాన్నిస్తాయి. సురక్షితమైన ప్రయాణం అందుబాటులోకి వస్తే వస్తు రవాణా వేగవంతమవుతుంది, ఇది దేశ ఆర్థిక వ్యవస్థకు బలాన్నిస్తుంది. అయితే, ఎంత ఆధునిక సాంకేతికత అందుబాటులోకి వచ్చినా, వాహనదారులు తమ బాధ్యతను గుర్తించకపోతే ఆశించిన ఫలితాలు రావు. ప్రతి డ్రైవర్ తన ప్రయాణం వెనుక తన కుటుంబ సభ్యుల నిరీక్షణ ఉందని గుర్తుంచుకోవాలి. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ భద్రతా వలయాన్ని సద్వినియోగం చేసుకుంటూ, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను తూచా తప్పకుండా పాటించినప్పుడే రహదారులు మృత్యుపాశాలు కాకుండా ప్రగతి మార్గాలుగా మారుతాయి. సాంకేతికత మరియు మానవ బాధ్యత కలిసినప్పుడే రోడ్డు ప్రమాద రహిత సమాజం కల సాకారమవుతుంది. ఈ ప్రాజెక్టు విజయవంతం కావడం వల్ల భవిష్యత్తులో మన జాతీయ రహదారులు ప్రపంచస్థాయి భద్రతా ప్రమాణాలతో అలరారుతాయని ఆశించవచ్చు.



**వెంక గారి భూమయ్య,**
**సీనియర్ జర్నలిస్ట్ విశ్లేషణ**
**9848559863**



రాష్ట్ర స్థాయిలో రాణించి పోలీసు శాఖకు

## గౌరవం తీసుకురావాలి

### జిల్లా ఎస్పీ సునీతా రెడ్డి విజ్ఞప్తి

**వనపర్తి ప్రతినిధి, జనవరి 22(నినాదం)**

రాష్ట్ర స్థాయిలో రాణించి పోలీసు శాఖకు గౌరవం తీసుకురావాలని జిల్లా ఎస్పీ డి.సునీతా రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఫిబ్రవరి 2 నుంచి జరుగనున్న తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీసు స్పోర్ట్స్ & గేమ్స్ మీట్‌కు అథ్లెటిక్స్ (రన్నింగ్) విభాగంలో ఎంపికైన కానిస్టేబుళ్లకు గురువారం వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ సునీతా రెడ్డి స్పైక్ షూస్ అందజేసి ప్రత్యేకంగా ప్రోత్సహించారు. ఈ సందర్భంగా ఎస్పీ క్రీడాకారులను అభినందిస్తూ రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రదర్శన కనబర్చి పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనడం ప్రతి క్రీడాకారుడికి లభించే అరుదైన, గౌరవప్రదమైన అవకాశం అని తెలిపారు. అంకితభావం, నిరంతర సాధన, పట్టుదలతో పోటీల్లో పాల్గొని ఉత్తమ ప్రతిభను ప్రదర్శించి విజయాన్ని సాధించాలని క్రీడాకారులకు సూచించారు. మీ విజయం ద్వారా జోగులాంబ జోన్‌కు, వనపర్తి జిల్లాకు రాష్ట్ర స్థాయిలో మంచి పేరు తీసుకురావాలని కోరారు. మీ కృషి, విజయాలు ఇతర పోలీసు సిబ్బందికి ప్రేరణగా నిలిచి క్రీడల పట్ల ఆసక్తిని మరింత పెంచుతాయని ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ వీరారెడ్డి, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు అప్పలనాయుడు, శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

### చర్మ సుఖ వ్యాధుల పైన అవగాహన కార్యక్రమం

**మహబూబాబాద్, జనవరి 22(నినాదం):**

గురువారం జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్ ఆదేశానుసారం, గంధంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని,సబ్ సెంటర్ కంబాలపల్లి గ్రామపంచాయతీ, కోయగూడెం ఆమ్లెట్ విలేజ్ సుద్ద రేవు నందు మెడికల్ క్యాంపు నిర్వహించారు. ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ విజయ కుమార్ మాట్లాడుతూ, స్పర్శ లేని రాగి వర్ణం గల మచ్చలు ఉన్నట్లయితే, దగ్గరలోని ప్రాథమిక వైద్యాధికారిని సంప్రదించాలని, చర్మ వ్యాధులు, సుఖ వ్యాధుల మరియు సాధారణ జబ్బులు, దీర్ఘకాలిక జబ్బుల పైన అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చర్మ వ్యాధి వైద్య నిపుణులు డాక్టర్ అర్జున్, గంధంపల్లి పి హెచ్ సి డాక్టర్ ఉస్మాన్, జిల్లాపారామెడికల్ ఆఫీసర్ అంగిడి మల్లయ్య, డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ వాల్యా నాయక్, డిప్యూటీ ఆఫీసర్ మధుపాక ఎల్లయ్య, ఎమ్ ఎల్ హెచ్ పి వెన్నెల, కావేరి,శ్వేత, సూపర్వైజర్ కృష్ణ చైతన్య, హెల్త్ అసిస్టెంట్ ఉపేంద్ర బాయ్, ఐ సి టి సి మానస, మధు ఆశా కార్యకర్తలు ఈశ్వరి,లలిత, సీతమ్మ,భద్రమ్మ శ్వేత తదితరులు పాల్గొన్నారు.



## మార్కెట్




## ఇండిగోకు 'డిసెంబర్' దెబ్బ..

### లాభంలో 78 శాతం క్షీణత

ఇండిగో మాతృ సంస్థ ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్ గురువారం త్రైమాసిక ఫలితాలను ప్రకటించింది. డిసెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో కంపెనీ రూ.549.1 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది. గతేడాది ఇదే త్రైమాసికంలో నమోదైన రూ.2448.8 కోట్ల లాభంతో పోలిస్తే 78 శాతం క్షీణత నమోదైంది. కొత్తగా తీసుకొచ్చిన లేబర్ కోడ్‌లు, గతేడాది డిసెంబర్‌లో తలెత్తిన విమాన సేవల్లో అంతరాయం వంటివి లాభాలపై ప్రభావం చూపాయి. కొత్త కార్మిక చట్టాల అమలుకు రూ.969 కోట్లు, కార్యకలాపాల అంతరాయాల కారణంగా రూ.577 కోట్లు ఖర్చయినట్లు కంపెనీ తన రెగ్యులేటరీ ఫైలింగ్‌లో పేర్కొంది. మొత్తంగా ఈ త్రైమాసికంలో రూ.1546 కోట్లు ప్రభావం పడినట్లు పేర్కొంది. కరెన్సీ లావాదేవీలకు సంబంధించి డాలర్ ఆధారిత భవిష్యత్ చెల్లింపుల కోసం మరో రూ.1,035 కోట్లను డిసెంబర్ త్రైమాసికంలో మినహాయించినట్లు ఇండిగో పేర్కొంది. మొత్తం ఆదాయం రూ.24,540.6 కోట్లుగా నమోదైంది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.22,992.8 కోట్లతో పోలిస్తే కాస్త పెరిగింది. గతేడాది డిసెంబర్‌లో వందలాది విమాన సర్వీసులను ఇండిగో రద్దు చేసిన సంగతి తెలిసిందే. దీంతో వేలాది మంది ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ క్రమంలో టికెట్ మొత్తాలను కంపెనీ రిఫండ్ చేసింది. ప్రయాణికులకు పరిహారం చెల్లించడంతో పాటు, గుడ్‌వెల్ గెశ్చర్ ఓచర్ల కింద ఒక్కో ప్రయాణికుడికి రూ.10వేలు చొప్పున చెల్లిస్తామని హామీ ఇచ్చింది. దీంతో పాటు ఇటీవల డీజీసీఏ ఇండిగోకు రూ.22 కోట్ల జరిమానా విధించడంతో పాటు రూ.50 కోట్లు బ్యాంక్ గ్యారెంటీ చెల్లించాలని ఆదేశించింది. ఫిబ్రవరి 10 వరకు వింటర్ షెడ్యూల్‌లో 10 శాతం కోత పెట్టింది. ఈ ప్రభావం తాజా త్రైమాసిక ఫలితాల్లో కనిపించింది. రాబోయే త్రైమాసికంలోన ఈ ప్రభావం పడొచ్చని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.




ప్రజలకు నిరంతరం నాణ్యమైన

# విద్యుత్ సరఫరాకు కృషి

### రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క

**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, జనవరి 22 (నినాదం):**

ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థ ఆధ్వర్యంలో ఎలాంటి అంతరాయం లేకుండా ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. జిల్లాలోని లింగాపూర్ మండల కేంద్రం, కెరమెరి ధనోరా, ఆసిఫాబాద్ మండలం వావుడం, చింతల మానేపల్లి మండలం గూడెం, జిల్లా కేంద్రంలో సబ్ స్టేషన్లు, విద్యుత్ సూపరింటెండెంట్ ఇంజనీరింగ్ కార్యాలయం నిర్మాణాలకు సంబంధించి గురువారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన ఆవరణలో ఏర్పాటు చేసిన శిలాఫలకాలను శాసనమండలి సభ్యులు దండే విఠల్, ఆసిఫాబాద్, సిర్పూర్ నియోజకవర్గాల శాసనసభ్యులు కోవ లక్ష్మి, పాల్వాయి హరీష్ బాబు, ట్రైకార్ చైర్మన్ బెల్లయ్య నాయక్, జి. సి. సి. చైర్మన్ కొట్నాక తిరుపతి, ఎన్.పి.డి.సి.ఎల్. సిఎంసి కర్నాటి వరుణ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ కె. హరిత, ఎస్. పి. నితికా పంత్, అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, ఎం. డేవిడ్, జిల్లా అటవీశాఖ అధికారి నీరజ్ కుమార్ లతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టి అధికార యంత్రాంగం సమన్వయంతో సమర్థవంతంగా అమలు చేస్తుందని, అర్హులైన ప్రతి లబ్ధిదారులకు సంక్షేమ ఫలాలు అందే విధంగా క్షేత్రస్థాయిలో కృషి చేస్తామన్నారు. జిల్లాలోని లింగాపూర్ మండల కేంద్రంలో 3 కోట్ల 99 లక్షల రూపాయలతో 33/11 విద్యుత్ ఉపకేంద్రం, కెరమెరి కెరమెరి మండలం ధనోరా గ్రామంలో 2 కోట్ల 30 లక్షల రూపాయలతో 33/11 విద్యుత్ ఉపకేంద్రం, ఆసిఫాబాద్ మండలం వావుడం గ్రామంలో 2 కోట్ల 64 లక్షల రూపాయలతో 33/11 విద్యుత్ ఉపకేంద్రం, చింతల మానేపల్లి మండలం గూడెం గ్రామంలో 2 కోట్ల 32 లక్షల



రూపాయలతో 33/11 విద్యుత్ ఉపకేంద్రం, జిల్లా కేంద్రంలో 1 కోటి రూపాయలతో విద్యుత్ సబ్ స్టార్, 1 కోటి 70 లక్షల రూపాయలతో సూపరింటెండెంట్ ఇంజనీరింగ్ కార్యాలయం నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. అనంతరం అటవీశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సఫారీ వాహనాన్ని జెండా ఊపి ప్రారంభించారు. జిల్లాలోని 495 స్వయం సహాయక సంఘాల మహిళలకు 23 కోట్ల 47 లక్షల రూపాయల రుణం చెక్కును అందజేశారు. కలెక్టరేట్ భవన సముదాయంలో ఏర్పాటు చేసిన మిల్లెట్ మోవా లడ్డు స్టాల్ ను పరిశీలించారు. అంతకు ముందు పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్.పి. చిత్తరంజన్, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు, ఆసిఫాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మంగ, జిల్లా అధికారులు, విద్యుత్ శాఖ అధికారులు, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి చేసిన సేవలు గుర్తుండిపోతయ్

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):**

గ్రామాలు కన్నతల్లిలాంటివని, గ్రామాభివృద్ధికి చేసిన సేవలు కలకాలం గుర్తుండిపోతాయని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క పిలుపునిచ్చారు. గురువారం జిల్లా కేంద్రంలోని బీసీ బాలుర వసతి గృహంలో జరుగుతున్న సర్పంచుల శిక్షణ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి స్పష్టమైన ప్రణాళికతో వ్యవస్థను ఏర్పాటు చేసుకొని ఆదర్శ గ్రామపంచాయతీలుగా తీర్చిదిద్దాలని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి పంచాయతి లకు వచ్చే నిధులపై పూర్తి అవగాహన కలిగి, వాటిని సమర్థంగా వినియోగించి సమగ్ర అభివృద్ధి సాధించాలని సూచించారు. పదవులు తాత్కాలికమని, వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని చిరస్థాయిగా పేరు నిలిచేలా అభివృద్ధి పనులు చేపట్టాలన్నారు. గ్రామాల అభివృద్ధికి ఇప్పటికే రూ.237 కోట్లను ప్రభుత్వం మంజూరు చేసినట్లు తెలిపారు. పంచాయతీ కార్యదర్శి, ఉపసర్పంచులు, సర్పంచులు సమన్వయంతో ప్రజల గుండెల్లో నిలిచే పనులు చేయాలని సూచించారు. గ్రామస్థాయి మాస్టర్ ప్లాన్ రూపొందించుకొని, గ్రామసభల ద్వారా ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి సాధించాలని పేర్కొన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధులు త్వరలో మంజూరవు తాయని తెలిపారు. పుట్టి పెరిగిన ఊరికి రాష్ట్ర, జాతీయ అవార్డులు సాధించేలా కృషి చేయాలని, ఇష్టంతో కష్టపడి పనిచేయాలని సర్పంచులకు సూచించారు. మహిళా సంఘాల ద్వారా అభివృద్ధికి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాల్లో సర్పంచులు భాగస్వాములు కావాలని కోరారు. కటిక పేదరిక నిర్మూలన, చిన్న పిల్లల వివాహాల నివారణలో సర్పంచుల పాత్ర కీలకమని అన్నారు. అధికారం ఉందని నిధుల దుర్వినియోగానికి పాల్పడవద్దని హెచ్చరించారు. ఈ సందర్భంగా సమ్మక్క–సారక్క జాతరకు సర్పంచులను ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ ప్రభుత్వ నిధులతో పాటు స్థానిక వనరుల ద్వారా పంచాయతిలకు ఆదాయం సమకూర్చుకునే సమగ్ర కార్యాచరణ రూపొందించాలన్నారు. మూడు నెలలకు ఒకసారి గ్రామ సభలు నిర్వహించి గ్రామాభివృద్ధికి దిశానిర్దేశం చేయాలని సూచించారు. సర్పంచ్ గ్రామ ప్రథమ పౌరుడని, మంచి పేరు తెచ్చుకునేలా పనిచేయాలని తెలిపారు. ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సేవకుల్లా పనిచేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ సంకీర్త్, ట్రేడ్ ప్రమోషన్ చైర్మన్ ఐత ప్రకాశ్ రెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజబాబు, డీపీఓ శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## శారీరక దారుఢ్యంతో పాటు క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

**చింతపల్లి. జనవరి 22 (నినాదం)**

శారీరక దారుఢ్యంతో పాటు క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని గొడకొండ్ల సర్పంచ్ కాశగోని వెంకటయ్య అన్నారు. మండల పరిధి లోని(విటి నగర్) గొడకొండ్ల జిల్లా ప్రజా పరి షత్ ఉన్నత పాఠశాలలో సీఎం కప్ క్రీడలను గురు వారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చెడు మార్గం వైపు ప్రయాణించకుండా సన్మార్గంలో ప్రయాణించి ఉత్తమ విద్యతోపాటు, క్రీడలలో ముందుండాలన్నారు.యువకులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా సీఎం కప్ క్రీడలను అన్ని మండలాలను నిర్వహించడం హర్షించదగినదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎండి ఖలీల్ ,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కృష్ణవేణి, పిడి సౌజన్య, ఉపాధ్యాయులు శివకోటి కిరణ్ కుమార్, ఎండి అన్వర్, పల్లె నరసింహ, ఓలే సుధీర్ బాబు, గ్రామ పెద్దలు, వార్డు సభ్యులు, యువతీ యువకులు తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికల విధుల్లో అంకితభావం క్రమశిక్షణకు గుర్తింపుగా నగదు రివార్డులు

**వనపర్తి ప్రతినిధి, జనవరి 22(నినాదం):**

గ్రామపంచాయతీ ఎన్నికల్లో అద్భుత ప్రతిభ కనబరచిన ఎలక్షన్ సెల్ పోలీసులకు నగదు రివార్డులతో జిల్లా ఎస్పీ డి.సునీతా రెడ్డి అభినందించారు. గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రత్యేకంగా కృషి చేసిన ఎలక్షన్ సెల్ పోలీస్ అధికారులను, సిబ్బందిని జిల్లా ఎస్పీ సునీతా రెడ్డి నగదు రివార్డు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణ, ఎన్నికల నిబంధనల అమలు, పోలింగ్ ప్రక్రియ సజావుగా జరిగేలా ఎలక్షన్ సెల్ పోలీస్ అధికారులు, సిబ్బంది అంకితభావంతో విధులు నిర్వహించారని ఎస్పీ తెలిపారు.ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు ప్రణాళికతో భద్రతా



ఏర్పాట్లు చేయడం, సమస్యాత్మక ప్రాంతాల్లో నిరంతర పర్యవేక్షణ, పోలింగ్ కేంద్రాల వద్ద అప్రమత్తతతో విధులు నిర్వహించడం ద్వారా జిల్లాలో ఎన్నికలు పూర్తిగా శాంతియుతంగా ముగిసాయని ఆమె వెల్లడించారు.ఈ సందర్భంగా ఎన్నికల విధుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఎలక్షన్ సెల్ పోలీస్ అధికారులు, స్పెషల్ బ్రాంచ్ సిఐ నరేష్, స్పెషల్ బ్రాంచ్ ఎస్సై రామేశ్వర్ రెడ్డి, డిసిఆర్బి ఎస్సై తిరుపతిరెడ్డి, పోలీసు సిబ్బంది వెంకటన్న గౌడ్,



రవీంద్రబాబు, నగేష్, శ్రీనునాయక్, రంజిత్ లను జిల్లా ఎస్పీ నగదు రివార్డు అందజేసి అభినందించారు. వారి సేవలు పోలీస్ శాఖకు గర్వకారణమని పేర్కొంటూ రాబోయే మున్సిపల్ ఎన్నికలలో కూడా ఇదే స్థాయిలో ప్రజలకు సేవలు అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ సీఐ నరేష్, డిసిఆర్బి ఎస్సై తిరుపతిరెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఎస్సై రామేశ్వర్ రెడ్డి, పోలీసు అధికారులు, ఎలక్షన్ సెల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మరిపెడ మున్సిపల్ ఎన్నికల్లో సిపిఎం ఐదు వార్డులకు పోటీ

### జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అలవాలా వీరయ్య వెల్లడి

**డోర్నకల్/మరిపెడ జనవరి 22(నినాదం):**

త్వరలో జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా మరిపెడ పురపాలక సంఘం ఎన్నికల్లో సిపిఎం పార్టీ 5 వార్డులలో పోటీ చేయనున్నట్లు సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు అలవాల వీరయ్య ప్రకటించారు.గురువారం మరిపెడ మండల కేంద్రంలోని స్థానిక ప్రజాసంఘాల కార్యాలయంలో జరిగిన మండల కమిటీ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వీరయ్య మాట్లాడుతూ మరిపెడ మున్సిపాలిటీ లో 15 వార్డులు ఉండగా, అందులో ఐదు వార్డులకు గాను సిపిఎం స్వతంత్రంగా పోటీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. మిగిలిన వార్డులలో ప్రజా సమస్యల పరిష్కారానికి అనుకూలంగా ఉన్నవారికి మద్దతునిస్తామని ప్రకటించారు. మరిపెడ మున్సిపాలిటీ పరిధిలో గత అనేక సంవత్సరాలుగా సీతారాంపురం ఇందిరా నగర్ కాలనీ, రామ విలాస్ బజారు.మైనార్టీ కాలనీ, హౌసింగ్ బోర్డు, తదితర ప్రాంతాలను అభివృద్ధి చేయకుండా బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ లు మున్సిపాలిటీ నిధులను దుర్వినియోగం చేశారని ఆరోపించారు. వచ్చిన కోట్ల రూపాయల నిధులను ఏం చేశారో బహిరంగంగా ప్రకటించాలని సవాల్ చేశారు.465 సర్వే నెంబర్లు పేదలు కట్టుకున్న ఇండ్లను తొలగించాలని ఆనాటి పాలకులు తీవ్ర ప్రయత్నం చేయగా సిపిఎం ఎర్రజెండా వారికి అండగా నిలబడి గుడిసెలను కాపాడిందన్నారు.వర్షం వస్తే కాలనీలన్నీ బురదమయంగా మారుతున్నాయని ఇన్నేళ్లయిన పార్టీలు మారుతున్నాయి ప్రభుత్వాలు మారుతున్నాయి కానీ అభివృద్ధి మాత్రం జరగడంలేదని వీరయ్య మండిపడ్డారు. అందుకే మున్సిపల్ ఎన్నికల్లో ఆ పార్టీలకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న సిపిఎం ను ఆదరించాలని, మున్సిపల్ వ్యాపారస్తులపై విపరీ



తమైన పన్నులు వేస్తుంటే బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు వాటిని నియంత్రించలేకపోయాయని ధ్వజమెత్తారు.మున్సిపల్ ఎన్నికల్లో సిపిఎం కు ప్రాతినిధ్యం కల్పిస్తే ప్రజల హక్కుల కోసం నిలబడుతుందన్నారు.ఈ సమావేశంలో మండల కార్యదర్శి గుండగాని మధుసూదన్, పట్టణ కార్యదర్శి దొంతు సోమన్న,పార్టీ ఆర్గనైజర్ బాణాల రాజన్న, బోడ పట్ల రాజశేఖర్, కొండ ఉప్పలయ్య, దొంతు మమత, కందాల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## బాసరలో వసంత పంచమికి పూర్తిస్థాయి బందోబస్తు

***- బందోబస్తును ఉద్దేశించి పోలీసు అధికారులకు, సిబ్బందికి దిశా నిర్దేశం చేసిన జిల్లా ఎస్పీ***
***- వసంత పంచమి వేడుకలకు సంసిద్ధంగా ఉన్న నిర్మల్ పోలీస్..***
***– జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్***



**నిర్మల్ ప్రతినిధి,(బాసర) జనవరి 22.(నినాదం):**

బాసరలో జరగనున్న వసంత పంచమి వేడుకలను పురస్కరించుకొని, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా శాంతియుతంగా వేడుకలు నిర్వహించేందుకు జిల్లా పోలీసు శాఖ పటిష్ఠ బందోబస్తు ఏర్పాట్లు చేపట్టింది. ఈ సందర్భంగా బాసర ఆలయ ప్రాంగణం వద్ద ఉన్న G.S. గార్డెన్ లో పోలీసు అధికారులకు, సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ బందోబస్తు విధుల్లో పాల్గొనే పోలీసు అధికారులు, సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ. వసంత పంచమి సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు ఇతర రాష్ట్రాల నుండి తరలివచ్చే అవకాశం ఉన్నందున, ఆలయ పరిసర ప్రాంతాల్లో, భక్తుల రాకపోకలు ఎక్కువగా ఉండే మార్గాల్లో ప్రత్యేకంగా పోలీసు బలగాలను మోహరించనున్నట్లు తెలిపారు. భక్తుల భద్రతే ప్రధాన లక్ష్యంగా బారికేడింగ్, క్యూలైన్లు, పార్కింగ్ ఏర్పాట్లు, లడ్డు కౌంటర్ల వద్ద రద్దీ, ట్రాఫిక్ నియంత్రణ చర్యలను ముందుగానే సిద్ధం చేసినట్లు ఎస్పీ తెలిపారు. అదేవిధంగా, సీసీటీవీ కెమెరాల ద్వారా నిరంతర నిఘా, సాదా దుస్తుల్లో పోలీసులు, కంట్రోల్ రూమ్ ద్వారా పర్యవేక్షణ చేపట్టనున్నట్లు తెలిపారు. ఎలాంటి అనుమానాస్పద పరిస్థితులు గమనించినా వెంటనే సమీప పోలీసు సిబ్బందికి లేదా డయల్ 100 కు సమాచారం ఇవ్వాలని భక్తులను కోరారు.

కవి వెంకట్ కు అక్షరప్రవీణ

## జాతీయ ప్రతిభ పురస్కారం



**నిర్మల్ ప్రతినిధి, జనవరి 22.(నినాదం):**

నిర్మల్ కు చెందిన ప్రముఖ పద్యకవి, వ్యాఖ్యాత, సంస్కృతభాషా ప్రచార సమితి ఆదిలాబాదు నిజామాబాదు ఉమ్మడి జిల్లాల వ్యవస్థాపక అధ్యక్షులు డా బి.వెంకట్ విజయవాడలో అక్షరప్రవీణ జాతీయ ప్రతిభా పురస్కారమును శ్రీ శ్రీ కళా వేదిక అంతర్జాతీయ సంస్థ అధ్యక్షులు డా కత్తిమండ ప్రతాప్ కుమార్, జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరీనాగభూషణం, జాతీయ ప్రణాళిక అధికారి డా టి పార్థసారథి, జాతీయ కార్యదర్శి శ్రీహరికోటి, ప్రముఖశంఖునాదం ప్రముఖ దంపతులు నరసింహ్మారావు లచేతులమీదుగా అందుకున్నారు. శ్రీ శ్రీ కళా వేదిక అంతర్జాతీయ సంస్థ, తెలుగు అసోసియేషన్ అకాడమీ బుక్ ఆఫ్ రికార్డ్స్,గోదావరి సోషల్ అండ్ కల్చరల్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ లోని విజయవాడ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆడిటోరియంలో శ్రీ శ్రీ కళా వేదిక 162 వ సాహితీ సాంస్కృతిక పట్టాభిషేకం మహోత్సవంలో నిర్మల్ నుండి డా బి.వెంకట్ కవి పాల్గొని,ఈ పురస్కారమును అందుకున్నారు. భారతదేశములోని ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక, గోవా, మహారాష్ట్ర తమిళనాడు రాష్ట్రాలనుండి 360 మందికి పైగా కవులు కవయిత్రులు పాల్గొన్నారని వెంకట్ చెప్పారు.40 సంవత్సరాల సాహిత్య సాంస్కృతిక కళా ఆధ్యాత్మిక విద్యా సామాజిక సేవలకు గుర్తింపుగా ఈ పురస్కార మును డా కత్తిమం ప్రతాప్ అందజేశారని ఆయన చెప్పారు. తెలుగు సాహిత్య వైభవం పై చక్కటి సందేశమును ఇచ్చానని చెప్పారు.

## మంత్రి పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకోము : కాంగ్రెస్ నాయకులు



**చెన్నూర్ జనవరి 22(నినాదం)**

చెన్నూరు పట్టణంలో పత్రికా సమావేశం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు. నిన్న ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మూలా రాజిరెడ్డి కాంగ్రెస్ పార్టీని వీడి బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పుకున్నారు.ఈ సందర్భంగా చెన్నూరు ఎమ్మెల్యే మంత్రి వివేక్ వెంకటస్వామి పై ఘాటు వ్యాఖ్యలు చేసిన మూల రాజిరెడ్డి, పత్రిక సమావేశం నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు అనంతరం మంత్రి వివేక్ వెంకటస్వామి పై చేసిన వ్యాఖ్యల పై చెన్నూరు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మండిపడ్డారు అసలు మూల రాజిరెడ్డికి కాంగ్రెస్ పార్టీలో సభ్యతమే లేదా అని అలాంటప్పుడు కాంగ్రెస్ పార్టీకి ఎలా రాజీనామా చేశానని చెప్పుకుంటున్నారో తెలుపాలని ప్రశ్నించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో బెదిరింపు రాజకీయాలు చేస్తున్నారని బాల్క సుమన్ పై మండిపడ్డ మూలరాజిరెడ్డి ఇప్పుడు అదే బాలిక సుమన్ సమక్షంలో పార్టీలో చేరడంపై మండిపడ్డారు, గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఇసుక, బియ్యం దందాలు, భూకబ్జాలు, బెదిరింపు రాజకీయాలు వంటి కార్యక్రమాలు చేసిన మూల రాజిరెడ్డి ఇప్పుడు నీతులు మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని ఏదేవ చేశారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల అబ్జర్వర్ జంగా రాఘవరెడ్డి సమక్షంలో మంత్రి వివేక్ వెంకటస్వామి పై చేసిన అనుచిత వ్యాఖ్యల తర్వాత పార్టీకి దూరంగా ఉంటూ నాకు ఇప్పుడు చెన్నూరు మున్సిపల్ ఎన్నికల్లో 08 కౌన్సిలర్ టికెట్లు అడగడం విడ్డూరంగా ఉందని మండిపడ్డారు మంత్రి వివేక్ వెంకటస్వామి చేస్తున్న అభివృద్ధిలను ఓర్వలేకనే కావాలని కక్షగట్టి మూల రాజిరెడ్డి బిఆర్ఎస్ పార్టీలో చేరారని తెలిపారు ఇకపై మంత్రి వివేక్ వెంకటస్వామి పై అనిచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదని ఈ సందర్భంగా హెచ్చరించారు ఈ కార్యక్రమంలో చెన్న సూర్యనారాయణ చెన్నూరు టౌన్ ప్రెసిడెంట్, మహేష్ ప్రసాద్ తివారి మార్కెట్ కమిటీ చైర్మన్ చెన్నూరు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హేమంత్ రెడ్డి, సుశీల్ కుమార్, చేన్నా వెంకటేష్, చింతల శ్రీనివాస్, చెన్నూరి రాజేష్, పెంద్యాల శ్రీకాంత్, పాతాళ నాగరాజు, అంకా గౌడ్, చెన్నూరి శ్రీధర్ యండి అన్వర్ తదితరులు పాల్గొన్నారు...

## భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులకు
# శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



**కాప్రా, జనవరి 22 (నినాదం) :** నాచారం సర్కిల్ నాచారం డివిజన్ లో 11.55 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులకు ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం అన్నపూర్ణ కాలనీలోని బుడగ జంగాల స్మశాన వాటికలో 50 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టిన పలు అభివృద్ధి పనులను ప్రారంభించటం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్, బీఆర?స్ పార్టీ సీనియర్ నాయకులు మేడల మల్లికార్జున్ గౌడ్, గుండు రమేష్ గౌడ్, సంతోష్ గౌడ్, దేవులపల్లి యాదగిరి, విటల్ యాదవ్, ఒబేదు తదితరులు పాల్గొన్నారు.

## ఎట్టకేలకు అల్వాల్ ప్రెస్ క్లబ్ భవనానికి మోక్షం



**అల్వాల్, జనవరి 22 (నినాదం) :** అల్వాల్ ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి శ్రీకారం చుట్టిన సందర్భం గా గురువారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావుని అల్వాల్ ప్రెస్ క్లబ్ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ భవ ఓనానికి అవసరమైన సహకారం అందించినందుకు ఆయనకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అల్వాల్ ప్రెస్ క్లబ్‌కు చెందిన పలువురు ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే జీవిత లక్ష్యం

### ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు





**కుత్బుల్లాపూర్, జనవరి 22 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వివిధ కాలనీల సభ్యులు మేడ్చల్ జిల్లా బీఆర?స్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు కార్యాలయంలో మర్యాదపూర్వ కంగా కలిశారు. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. అందుకు ఎమ్మెల్సీ సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలియజేశారు. పలు కార్యక్రమాలలో పాల్గొనాలని ఎమ్మెల్సీ శంబిపూర్ రాజుకు ప్రత్యేక ఆహ్వానాలను అందజేసి ఆహ్వానించారు.

## శివ మార్కండేయ స్వామి ఆలయంలో
## కార్పొరేటర్ రావుల శేషగిరి ప్రత్యేక పూజలు



**కుత్బుల్లాపూర్, జనవరి 22 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం డివిజన్ శ్రీరామ్ నగర్ లో గల శివ మార్కండేయ ఆలయంలో తెలంగాణ సాయి ఆధ్వర్యంలో మార్కండేయ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి గాజులరామారం డివిజన్ పద్మశాలి సంఘం అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ డివిజన్ అధ్యక్షులు సాయినాథ్ నేత ముఖ్య అతిథులుగా హాజరై శివ మార్కండేయ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం తెలంగాణ సాయి ముఖ్య అతిథులకు ఆలయ మర్యాదలతో సత్కరించి స్వామివారి ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గుడే రాజశేఖర్, గాజులరామారం డివిజన్ పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి సారంగి అశోక్, రుద్ర దూలప్ప, బొడ్డు శ్రీనివాస్, కమిటీ సభ్యులు, కుల బాంధవులు, బస్తీ నాయకులు పాల్గొన్నారు.

## 23 నుండి శ్రీ చిత్తారమ్మ దేవి జాతర వేడుకలు ప్రారంభం

**జాతర వేడుకలకు ఏర్పాట్లు పూర్తిచేసిన ఆలయ కమిటీ.**

**భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు ఏర్పాట్లు.**



**కుత్బుల్లాపూర్, జనవరి 22 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం గ్రామములో దశాబ్దాల కాలంగా నెలకొని ఉండి నమ్మిన భక్తుల పాలుట కొంగుబంగారమై వెలసిన వేడుకలు జనవరి 23 శుక్రవారం ఉదయం 8 గంటలకు గణపతి పూజ పుణ్యావచనం పంచగవ్యప్రాసన కార్యక్రమాలతో ప్రారంభమవుతాయని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ వేడుకల్లో భాగంగా రెండవ రోజు శనివారం గవంత పూజలు మూలమంత్ర జపం ఆవాహ్య దేవత హోమాలు చండీ హోమం పూర్ణాహుతి బలి ప్రధానం రుతిక్ సన్మానం పూలఘటము ఊరేగింపు వంటి కార్యక్రమాలు జరుగుతాయన్నారు. శ్రీ చిత్తారమ్మ దేవి జాతర ప్రధాన ఘట్టం ఆదివారం ఉదయం 3 గంటలకు అభిషేకం నాలుగు గంటలకు విజయ దర్శనం వేడుకలతో ప్రారంభమై అమ్మవారి తలంబ్రాలు (ఓడి బియ్యం) అమ్మవారి పూజలు ప్రారంభమవుతా యన్నారు. ఉదయం 11 గంటలకు అమ్మవారికి మొక్కులు తీర్చుకోడానికి భక్తులు బోనాలు తీస్థారని, మధ్యాహ్నం 3 గంటలకు గాజుల రామారం నుండి శ్రీ చిత్తారమ్మ దేవి ఆలయం వరకు శ్రీ చిత్తారమ్మ దేవి ఊరేగింపు, రోడ్డు పొడవునా పోతరాజుల నృత్యం వంటి కార్యక్రమాలు ఉంటాయని ఆలయ కమిటీ సభ్యులు వివరించారు.

## కార్పొరేటర్‌తో కలిసి చర్లపల్లి
## డివిజన్‌లో పర్యటించిన జోనల్ కమిషనర్



**కాప్రా, జనవరి 22 (నినాదం) :** కాప్రా సర్కిల్ చర్లపల్లి డివిజన్‌లోని పలు ప్రజా సమస్యలపై ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబుని కలిసి వివరించిన జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు, చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్. ఈ సందర్భంగా మంత్రి తక్షణమే స్పందించి ఎండార్స్ చేయడంతో చర్లపల్లి డివిజన్ లో జోనల్ కమిషనర్ రాధిక గుప్తా పర్యటించి సమస్యలను పరిశీలించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా సమస్యలకు ప్రాధాన్యత ఇస్తూ, అభివృద్ధి పనులకు తక్షణ అనుమతులు లభిస్తున్నాయని కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ పేర్కొన్నారు. చర్లపల్లి డివిజన్ అభివృద్ధికి ఎల్లప్పుడూ సహకరిస్తున్న ముఖ్యమంత్రికి డివిజన్ ప్రజల తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఈ రూప, ఏఈ అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

## కోదండరామ స్వామి ఆశీస్సులతో.. ప్రజలంతా ఆనందంగా ఉండాలి

### మాజీ మేయర్ మేకల కావ్య

**జవహర్ నగర్, జనవరి 22 (నినాదం):** కోదండ రామస్వామి ఆశీస్సులతో ప్రజలంతా చల్లంగా ఉండాలని..... దైవ మార్గమే శాంతికి చిహ్నమని మాజీ మేయర్ మేకల కావ్య అన్నారు. అయోధ్యలో కొలువైన శ్రీ రామ్ లల్లా విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ రెండో వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని గ్రేటర్ హైదరాబాద్ పరిధి జవహర్ నగర్ వికలాంగుల కాలనీలోని శ్రీ కోదండ రామస్వామి ఆంజనేయస్వామి ఆలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మేయర్ కావ్య హాజరై మాట్లాడుతూ శ్రీరాముడు చూపించిన ధర్మ మార్గాన్ని అనుసరిస్తూ ప్రజలు ముందుకు సాగాలని అన్నారు.



సకల గుణాభిరాముడు, తేజ మూర్తి, ఆనంద చిత్తుడు, ఆ సీతారాముడేనని, రాముని పాలన ధర్మ పాలన అని, ధర్మ పాలన ప్రజాపాలన, రాముని శోభితమైన పాలన అన్నారు. పూర్వం రామరాజ్యంలో ప్రజలు సుఖశాంతులతో జీవించేవారని, ధర్మం నాలుగు పాదాలపై నడిచేదని అటువంటి స్వర్ణ యుగ పాలన నేటి పాలకులు అనుసరించాలని తెలిపారు. అయోధ్యలో కొలువైన బాల రాముని విగ్రహం శోభితమై వెలుగొందడం ఆనందదాయకమన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బూడిద వెంకటేష్, రమేష్ చారి, ప్రసాద్ గౌడ్, బాలస్వామి, నరసింహ, కిరణ్, ఆలయ కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు కల్యాణ లక్ష్మి చెక్కుల
## పంపిచేయనున్న ఎమ్మెల్యే యాదయ్య



**వికారాబాద్, జనవరి 22 (నినాదం):** నేడు జిల్లా పరిధిలోని నవాబుపేట మండల కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను స్థానిక చేవెళ్ళ ఎమ్మెల్యే కాలె యాదయ్య చేతుల మీదుగా అందజేయనున్నట్లు తహసీల్దార్ బుచ్చయ్య తెలిపారు. లబ్ధిదారులు కార్యాలయానికి చేరుకుని చెక్కులు అందుకోవాలని ఆయన అన్నారు. అదే విధంగా ఈ కార్యక్రమానికి సంబంధిత గ్రామా పంచాయతీ సర్పంచ్ లు, తదితర ప్రజా ప్రాజాప్రనిధులు కూడా హాజరు కావాలని ఆయన కోరారు.

## అభివృద్ధి పనులకు
## శంకుస్థాపన చేసిన కార్పొరేటర్



**అల్వాల్, జనవరి 22 (నినాదం) :** అల్వాల్ సర్కిల్ మచ్చ బొల్లారం డివిజన్ వారాహి మాత దేవాలయం దగ్గర ,శక్తి గణేష్ నగర్ రోడ్ నెంబర్ 7 లో సీసీ రోడ్డు పనులను స్థానిక కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మచ్చ బొల్లారం డివిజన్లో ఆదర్శవంతమైన డివిజన్ గా మారుస్తానని, శక్తి గణేష్ నగర్ లో 43.5 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించామని తెలిపారు. ఎన్నో ఏళ్లుగా ఇక్కడ రోడ్లు సరిగా లేక ప్రజలు ఎంతో ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. పెండింగ్ లో ఉన్న అంతర్గత రోడ్లను త్వరలోనే పూర్తి చేస్తామని తెలిపారు. సీసీ రోడ్డు పనులను ప్రారంభించినందుకు స్థానిక ప్రజలు మైనంపల్లి హనుమంతరావుకు స్థానిక కార్పొరేటర్ రాజ్ జితేంద్ర నాథ్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు శైలేందర్ రావు, సుభాష్ రెడ్డి, శ్రీధర్ రావు, శ్రీనివాస్ రావు, రాకేష్ కుమార్ ,రాజేశ్వరరావు, వంశీకృష్ణ, పూర్ణచంద్రరావు, విజయ రెడ్డి మరియు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు బొబ్బిలి సురేందర్ రెడ్డి, శ్రీశైలం యాదవ్,దిడ్ల స్వామి,వెంకటేష్,కొండల్ రెడ్డి,వెంకటేష్ గౌడ్,కొండల్ రెడ్డి, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో ఉచిత పశు వైద్య శిబిరం





**కొల్చారం జనవరి22(నినాదం)** : మెదక్ జిల్లా కొల్చారం మండలం అంసాన్ పల్లి గ్రామంలో గురు వారం నాడు జిల్లా పశుగణాబి. వృద్ధి సంఘం ఆధ్వర్యంలో జిల్లా పశు వైద్య మరియు పశుసంవర్ధక శాఖ సహకారంతో ఉచితం పశువైద్య శిభిరం గ్రామ సర్పంచ్ కన్నెబోయిన గీత రమేష్ జిల్లా పశు వైద్య అధికారి డాక్టర్ వెంకటయ్య ఉచిత గర్భ కోశ నివారణ శిబిరం ప్రారంభించారు డాక్టర్ వెంకటయ్య మాట్లా డుతూ.. పాడి పశువులలో గర్భ కోశ వ్యాధి నివారణ చికిత్సలు చేయించుకొని సకాలంలో చూడికట్టేలా చూసుకోవాలన్నారు పాడి పశువు ఈనిన తర్వాత 90 రోజుల ఎద లక్షణాలను గుర్తించి గోపాలమిత్ర ద్వారా కృత్రిమ గర్భధారణ చేయించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సెక్స్ సాటర్డే సెమెన్ ద్వారా కృత్రిమ గర్భధారణ చేయించుకోవడం 90 శాతం ఆడ దూడలు జన్మిస్తాయని మేలు జాతి లేగ దూడలు జన్మించ డం వలన పాడి రైతులు లాభం పడతారని పుట్టిన లేగ దూడలకు 15 రోజు ల తర్వాత నుండి ఆరు నెలల వరకు నట్టల నివారణ మందులు తాగించుకోవా లన్నారు. కార్యక్రమంలో రంగంపేట్ పశువైద్య అధికారి డాక్టర్ ప్రియాంక ఎల్ .ఎస్. ఏ చెన్నయ్య ,వి ఎ కీర్తి, మెదక్ జిల్లా గోపాల మిత్ర సూపర్ వైజర్ యం.శ్రీనివాస్ రెడ్డి గోపాల మిత్రులు మానయ్య , శ్రీకాంత్ , ప్రవీణ్ , సిబ్బంది మైపాల్ , వెంకటేశం, చంద్ర శేఖ ర్ ఉపసర్పంచ్ మన్య నాగరాజ్ వార్డ్ మెంబర్లు సురేష్, శ్రీనివాస్ గౌడ్, షేకులు బోయిని మదు గ్రామ పాడి రైతులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

### నెమలి అనిల్ కుమార్



**కాప్రా, జనవరి 22 ( నినాదం ) :** నాచారం సర్కిల్ మల్లాపూర్ డివిజన్ పరిధిలోని అన్నపూర్ణ కాలనీలో తాగునీరు, డ్రైనేజ్ సమస్యలపై జలమండలి మేనేజర్ సిరాజ్ గారితో కలిసి బస్తీబాట కార్యక్రమం నిర్వహించి, కాలనీలో నెలకొన్న సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించామని ప్రజా సమస్యల పరిష్కారమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ తెలిపారు. మల్లాపూర్ డివిజన్ పరిధిలోని అన్నపూర్ణ కాలనీలో తాగునీరు, డ్రైనేజ్ సమస్యలపై జలమండలి మేనేజర్ సిరాజ్ తో కలిసి బస్తీబాట కార్యక్రమం నిర్వహించి, కాలనీలో నెలకొన్న సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించామని నెమలి అనిల్ కుమార్ తెలిపారు. బస్తీలో నివసిస్తున్న ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకోవడం, వాటికి శాశ్వత పరిష్కారాలు తీసుకురావడమే లక్ష్యంగా బస్తీబాట కార్యక్రమాన్ని ప్రారంభించామని తెలిపారు. ప్రజల వద్దకే వెళ్లి వారి సమస్యలు వినడం, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడం పరిష్కారం వచ్చే వరకు నిరంతరం పర్యవేక్షణ చేయడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం అని స్పష్టం చేశారు. అన్నపూర్ణ కాలనీలో తాగునీటి సరఫరా లోపాలు, డ్రైనేజ్ సమస్యలపై కాలనీ ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చారని, వాటి పరిష్కారానికి అధికారులతో సమన్వయం చేస్తూ త్వరితగతిన చర్యలు తీసుకునేలా కృషి చేస్తానని నెమలి అనిల్ కుమార్ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ తండ్రా శ్రీకాంత్ రెడ్డి, కాలనీ అధ్యక్షులు శేఖర్ బాబు, భాను చంద్ర రెడ్డి, పాషా, ముబీన్, ప్రసాద్, హరీష్తో తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలు జాగ్రత్తగా నిర్వహించండి.

### జిల్లా కలెక్టర్ మన చౌదరి ఆదేశం





**మేడ్చల్ మల్కాజిగిరి, జనవరి 22 (నినాదం) :** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా 2002 నుండి ఉన్న ఓటరు జాబితాను 2025 ఓటరు జాబితాకు అనుగుణంగా సవరించే మ్యాపింగ్ ప్రక్రియలో నిర్లక్ష్యం వహించే సూపర్ వైజర్లను, బిఎల్ఓలను సస్పెండ్ చేయడం జరుగుతుందని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి ఆదేశించారు. గురువారం మల్కాజిగిరి డిప్యూటి కమీషనర్ కార్యాలయంలో ఓటరు జాబిత అనుసంధాన ప్రక్రియ పురోగతి పై కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటరు జాబితా మ్యాపింగ్ ప్రక్రియలో రాష్ట్రంలోనే మన జిల్లా చివరిస్థానంలో ఉందని, ఈ నెలాఖరు వరకు ప్రక్రియలో ప్రత్యేక శ్రద్ధ వహించి పురోగతి సాధించాలని సూపర్ వైజర్లను ఆదేశించారు. తమ తమ బిఎల?లతో సమావేశమై వారికి ప్రక్రియ పై పూర్తి అవగాహన కల్పించాల్సిన బాధ్యత సూపర్ వైజర్లదే అన్నారు. మ్యాపింగ్ ప్రక్రియ పై సింగిల్ నంబరు శాతం ఉండడానికి కారణాలను అడిగి తెలుసుకున్నారు. బిఎలలు వైద్య, వ్యక్తిగత కారణాల వల్ల హాజరు కాని వారి స్థానంలో చురుకుగా పనిచేసే వారిని నియమించి ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పూర్తి బాధ్యత తీసుకొని సూపర్ వైజర్లకు, బిఎలలకు రోజువారి లక్ష్యాలను ఇచ్చి ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. బిఎలలతో ఇంటింటికి వెళ్లి ప్రత్యక్షంగా పరిశీలన చేయాలని ఆదేశించారు. మ్యాపింగ్ ప్రక్రి యలో నిర్లక్ష్యం వహించిన వారిని సస్పెండ్ చేయడం జరుగు తుందని కలెక్టర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో మల్కాజిగిరి డిప్యూటి కమీషనర్ ఝకీరా సుల్తానా, మల్కాజిగిరి ఆర్డిఓ శ్యాం ప్రకాష్, మల్కాజిగిరి తహసీల్దారు సీతారామ్, ఏఈఐఓలు, సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

## వీధి దీపాలు ఏర్పాటు చేయాలని కమిషనర్‌కు వినతి



**కాప్రా, జనవరి 22 (నినాదం):** మల్లాపూర్ పారిశ్రామిక ప్రాంతంలో మాణిక్చంద్ చౌరస్తా నుంచి నాచారం చౌరస్తా వరకు సరైన వీధి దీపాలు లేకపోవడం వల్ల కార్మికులు, ఉద్యోగులు, స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులు నెమలి అనిల్ పేర్కొన్నారు. సమస్యపై తక్షణ చర్యలు తీసుకోవాలనే ఉద్దేశంతో నెమలి అనిల్ ఆధ్వర్యంలో ఐలా కమిషనర్ ప్రభాకర్ ని కలిసి కొత్త వీధి దీపాల ఏర్పాటు చేయాలని వినతి పత్రం అందజేశారు. మాణిక్చంద్ రోడ్, శాహీ ఎక్స?పోర్ట్స్, రహేజా విస్టాస్, నాచారం ఎక్స్ రోడ్స్ వరకు సరైన లైటింగ్ లేకపోవడం వల్ల రాత్రి వేళ ప్రమాదాలు, భద్రతా సమస్యలు పెరుగుతున్నాయని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. కార్మికుల భద్రత, ప్రజల రక్షణతో పాటు పారిశ్రామిక ప్రాంత అభివృద్ధి దృష్ట్యా తక్షణమే వీధి దీపాల ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ జాయింట్ సెక్రటరీ వుండం శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి నీటి బొట్టును ఒడిసి
## పట్టుకోవడం అంటే ఇదేనా?

**పైపుల లీకేజీలతో రోడ్లపై పారుతున్న గోదావరి జలాలు**

**కేజీలు అరికట్టడంలో అధికారుల నిర్లక్ష్యం**



**కుత్బుల్లాపూర్, జనవరి 22 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం షాపూర్ నగర్ జలమండలి పరిధిలో గోదావరి జిల్లాలు సరఫరా చేసే పైపులు లీకేజీ తో పలు ప్రాంతాలలో ఇండ్లకు సరఫరా చేసే విలువైన నీరు కొన్ని నెలలుగా రోడ్లపై పారుతున్న అధికారులు పట్టించుకోకపోవడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రతి నీటి బొట్టును ఒడిసి పట్టుకోవాలని ప్రభుత్వము ఆదేశాలు జారీ చేస్తున్న ఎంతో విలువైన నీరు రోడ్లపై పారుతున్నప్పటికీ పట్టించుకోకపోవడం జలమండలి అధికారులు సిబ్బంది నిర్లక్ష్యానికి నిదర్శనమని ప్రజలు అధికారుల తీరును తప్పుపడుతున్నారు. గాజులరామారం వెళ్లే రహదారిలో చిల్డ్రన్స్ హాస్పిటల్ పక్కకెళ్ళిలో కొన్ని మాసాలుగా పైపులు పగిలి విలువైన తాగునీరు ఆ రోడ్ల వెంట పారుతున్నా చర్యలు చేపట్టకపోవడం నీటి వృధాను అరికట్టకపోవడం జలమండలి అధికారులు ఉన్నట్టా లేనట్టా అని స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రతి దినం ఆ కాలనీలో గోదావరి జలాలు వృధాగా పోతుండడంతో రోడ్డంతా పాకురుగా మారి జారిపడతామని పిల్లలు వృద్ధులు నడవాలంటే జంకుతున్నారు. లీకేజీలు జరిగిన చోట చేపట్టిన మరమ్మత్తులు కనీసము 15 రోజుల నుండి నెలలోపే తిరిగి అదే చోట పైపులు పగిలి లీకేజీలు కావడం ఈ ప్రాంతంలో ప్రత్యేకతగా చోటు చేసుకున్నది. లీకేజీల నివారణకు చేపట్టే పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడమే కారణమా అని ప్రజలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు లీకేజీలపై ప్రత్యేక దృష్టి సారించి లీకేజీల నివారణకు చేపట్టే పనుల్లో నాణ్యతను పాటించేలా చూడాలని ఎక్కడ పైపులు లీకేజీ అయినా వెంటనే గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలని సూచిస్తున్నారు.

## శేరిలింగంపల్లిలో రూ.4.35
# కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని లింగంపల్లి విలేజ్, రాజీవ్ గృహకల్ప, నెహ్రూ నగర్, గుల?మోహర్ సిగ్నల్ చౌరస్తా, మసీదు బండ, రోలింగ్ మెడోస్, స్ప్రింగ్ వ్యాలీ కాలనీలలో రూ.4 కోట్ల 35 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణం, కమ్యూనిటీ హాల్, పార్క్ అభివృద్ధి పనులకు పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ, కార్పొరే టర్ రాగం నాగేందర్ యాదవ్ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సంక్షేమం, శేరిలింగంపల్లి నియోజకవర్గం సమగ్ర అభివృద్ధే తమ ధ్యేయమని తెలిపారు. మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తూ సీసీ రోడ్లు, కమ్యూనిటీ హాల్, పార్కులు, వాకింగ్ ట్రాక్‌లను నాణ్యత ప్రమాణాలతో చేపడతామని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకంలో, మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని తెలిపారు. అభివృద్ధి పనుల్లో జాప్యం లేకుండా త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ట్రాఫిక్ రహిత, సుఖవంతమైన, మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, కాలనీల అసోసియేషన్ సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## అధికారిక కార్యక్రమంలో అన్యులేల?

# ఎవరిదీ అత్యుత్సాహం?

**జగిత్యాల ప్రతినిధి జనవరి 22 నినాదం:**
ఈ ఫోటోలో కనిపిస్తున్న దృశ్యం.. జగిత్యాల జిల్లా కేంద్రంలో గత రెండు రోజుల క్రితం ప్రభుత్వ వృద్ధాశ్రమ ప్రారంభోత్సవం లోని సన్నివేశం. ప్రభుత్వ ఖర్చుతో జిల్లా పరిపాలన అధికారి యంత్రాంగం కలిసి నిర్వహించిన కార్యక్రమం. రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ వృద్ధాశ్రమ భవనాన్ని ప్రారంభించగా జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అధికారికంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఆర్డీఓ మున్సిపల్ కమిషనర్ ఇతర జిల్లా శాఖ అధికారులు పాల్గొంటారు. నిబంధనలు తుంగలో తొక్కి మాజీ ప్రజా ప్రతినిధులను వేదిక మీద కూర్చోబెట్టుకోవడం చర్చనీ యాంశంగా మారింది .జిల్లా పాలన అధికారి పరిస్థితి ఎంత దయనీయంగా మారిందంటే.. అధికారిక కార్యక్రమంలో మీరు ఎలా



పాల్గొంటారు అని అడిగే పరిస్థితి లేదు. మంత్రి అడ్లూరి, ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పట్టించుకోలే.. అధికా రులు వారించలే.. పరమానందయ్య శిష్యుల కథ అయిపో యిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అధికారుల విధుల నిర్వహణకు ఎంత గండి కొడుతున్నారో ఈ ఫోటోనే సాక్ష్యం..!

# భాజపాలో పలువురి చేరికలు

**ధర్మపురి, జనవరి 22 (నినాదం):**
ధర్మపురికి చెందిన మాజీ జడ్పీటీసీ సభ్యురాలు బత్తిని అరుణ తో పలువురు ధర్మపురి నాయకులు భాజపాలో చేరారు.భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో గురువారం బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు బిజెపి రాష్ట్ర నాయకులు దామెర రామ సుధాకర్ రావు ఆధ్వర్యంలో చేరికలు జరిగాయి.మాజీ జెడ్పిటిసి సభ్యులు బత్తినీ అరుణ, కొత్తకొండ రాజు, నక్క నగేష్ , బత్తిని ఇంద్రకరణ్, బత్తిని వీణ , బోయినపల్లి గంగారాం , గొల్లపెల్లి రాజేష్ రేణిగుంట శ్రీకాంత్ , గట్ల అనిల్ , హర్షవర్ధన్ తదితరులు పెద్ద ఎత్తున యువ కార్యకర్తలు భాజపా తీర్థం పుచ్చుకున్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు మాట్లాడుతూ పార్టీ సిద్ధాంతాలను నమ్మి నూతన నాయకత్వం పార్టీలోకి వస్తుందని అది శుభపరిణామం అని అన్నారు. ప్రతీ కార్యకర్త దేశం కోసం పార్టీ కోసం గ్రామ అభివృద్ధికి కృషి



చేయాలని సూచించారు.రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో భాజపా జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గాజుభాస్కర్,మండల అధ్యక్షులు కమలాపుర్ గ్రామ సర్పంచ్ కుమ్మరి తిరుపతి,జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి శ్రీనివాస్, జిల్లా నాయకులు నల్లవెల్లి సుజన్ రెడ్డి, సీనియర్ నాయకులు బండారి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

# అభివృద్ధి మా విధానం.. హిందుత్వం మా నినాదం

**రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో నయాపైసా ఇయ్యలే**

**కేంద్రం నుంచి అత్యధిక నిధులతోపాటు సీఎస్సార్ నిధులను తీసుకొస్తా**

**బండి సంజయ్ సమక్షంలో బీజేపీలో చేరిన దంపతులు**



**కరీంనగర్, జనవరి 22(నినాదం):**
రాబోయే మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులతో మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో జరిగిన అభివృద్ధే ఎజెండాగా ప్రజల్లోకి వెళతామని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. కరీంనగర్ లో ఎంపీ కార్యాలయంలో జిల్లా పరిషత్ తాజా మాజీ చైర్మన్, బీఆర్ఎస్ నేత కనుమల్ల విజయ గణపతి కేంద్ర మంత్రి బండి సంజయ్ సమక్షంలో బీజేపీలో చేరారు. విజయగణపతి దంపతులిద్దరికీ కాషాయ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. వారితోపాటు జమ్మికుంటకు చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు బీజేపీ కండువా కప్పుకున్నారు. అనంతరం బండి సంజయ్ మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. కరీంనగర్ కార్పొరేషన్ సహా తన పార్లమెంట్ నియోజకవర్గంలోని మున్సిపాలిటీల్లో అంతో ఇంతో అభివృద్ధి జరిగిందంటే కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నిధులతోనే సాధ్యమైందని తెలిపారు. స్మార్ట్ సిటీ, అమ్రుత్ 1, 2, స్వచ్ఛ భారత్ వంటి పథకాలతో పాటు 14, 15, 16వ ఆర్థిక సంఘం విడుదల చేసిన నిధుల తోనే కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో అభివృద్ధి పనులు జరుగు తున్నాయని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలోనే రాబోయే ఎన్నికల్లో “అభివృద్దే మా విధానం... హిందుత్వమే మా నినాదం” పేరు తో ప్రజల వద్దకు వెళతామని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం గత రెండేళ్లలో మున్సిపాలిటీలకు నయాపైసా ఇయ్యలేదని గుర్తు చేశారు. ఎన్నికలు వస్తున్నయని తెలియడంతో ఓట్ల కోసం అభివృద్ధి పనులకు శంకుస్థాపనల పేరుతో కాంగ్రెస్ నేతలు హడావుడి చేసేందుకు సిద్ధమయ్యారని దుయ్యబట్టారు. అటు కేంద్రంలో, ఇటు రాష్ట్రంలో అధికారంలో లేని బీఆర్ఎస్ పార్టీకి ఓటేసి ఏం లాభమని, గెలిచిన తరువాత పార్టీ ఫిరాయింపులకు పాల్పడతారని పేర్కొన్నారు. ప్రజలు వాస్తవాలు గమనించాలని కోరారు. బీజేపీని ఆశీర్వదించి కరీంనగర్ కార్పొరేషన్ తోపాటు మున్సిపాలిటీల్లో అత్యధిక స్థానాల్లో గెలిపిస్తే కేంద్రం నుండి అత్యధిక నిధులు తీసుకు రావడంతో పాటు సీఎస్సార్ నిధులను సైతం తీసుకొచ్చి అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తానని తెలిపారు. బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, కరీంనగర్ మాజీ మేయర్ డి.శంకర్, డిప్యూటీ మేయర్ గుగ్గిళ్ల రమేశ్, బీజేపీ జమ్మికుంట నేతలు ఆకుల రాజేందర్, రఘు పాల్గొన్నారు.

# వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలకు పటిష్ట బందోబస్తు

**పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం**

**కరీంనగర్, జనవరి 22(నినాదం):**
కరీంనగర్, స్థానిక మార్కెట్ రోడ్డులోని శ్రీ వేంకటేశ్వర దేవస్థానంలో రేపటి నుండి జనవరి 23, శుక్రవారం రోజున ప్రారంభం కానున్న శ్రీ లక్ష్మి, పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం బందోబస్తు ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గురువారం ఆలయ ప్రాంగణాన్ని సందర్శించిన సీపీ, బందోబస్తు మ్యాప్‌ను నిశితంగా పర్యవేక్షించారు. జనవరి 23 నుండి 29వ తేదీ



వరకు వారం రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాలకు భారీ సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా సీపీ అధికారులతో మాట్లాడుతూ, స్వామి వారి దర్శనానికి వచ్చే భక్తులకు అసౌకర్యం కలగకుండా క్యూ లైన్ల వద్ద పటిష్టమైన బారికేడింగ్ ఏర్పాటు చేసేలా చూడాలన్నారు. శ్రీవారి కళ్యాణం జరిగే మండపం వద్ద తోపులాట జరగకుండా ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. ప్రసాద వితరణ కేంద్రాల వద్ద క్రమశిక్షణతో కూడిన బందోబస్తు నిర్వహిం చాలన్నారు. మార్కెట్ రోడ్డులో ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని ట్రాఫిక్ పోలీసులకు సూచించారు. పర్యవేక్షణకు విచ్చేసిన సీపీకి ఆలయ కమిటీ సభ్యులు సాదర స్వాగతం పలికారు. అనంతరం స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఏసీపీలు వెంకటస్వామి, యాదగిరిస్వామి, ఇన్స్పెక్టర్లు రాంచందర్ రావు, తిరుమల్, ఖరీముల్లాఖాన్, ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## మానసిక ఉల్లాసానికి క్రమశిక్షణకు మారుపేరు క్రీడలు

**-సీఎం కప్ క్రీడలు ప్రారంభించిన ఎంపీడీవో పద్మావతి**



**జమ్మికుంట, జనవరి 22 (నినాదం):**
క్రీడలతో శారీరక మానసిక ప్రశాంతత లభిస్తుందని విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యం పెంపొందించడమే లక్ష్యంగా సీఎం కప్ క్రీడలను ఏర్పాటు చేయడం జరిగిందని జమ్మికుంట మండల అధికారి పద్మావతి అన్నారు. గురువారం మండలంలోని కోరపల్లి జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాల ప్రాంగణంలో జరిగిన క్లస్టర్ పరిధిలోని సీఎం కప్ క్రీడల ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు క్రీడాకారులు దైనందిన జీవితంలో క్రీడలు ఎంతో మానసిక ఉల్లాసానికి తోడ్పడతాయని క్రీడల్లో రాణించిన విద్యార్థులకు భవిష్యత్తులో ఉద్యోగ ఉపాధి అవకాశాలలో తగిన ప్రాధాన్యత ప్రభుత్వాలు కల్పించడం జరుగుతుంది కావున క్రమశిక్షణతో కూడిన జీవన విధానానికి క్రీడలు ఎంతో ఉపయోగపడతాయి కావున విద్యార్థులు మండల స్థాయిలో జిల్లా స్థాయిలో రాష్ట్రస్థాయిలో తన ప్రతిభను కనబరిచి ముందుకు పోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఇన్చార్జ్ ప్రధాన ఉపాధ్యాయులు రాజయ్య అదేవిధంగా ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి హేమలత కోరపల్లి గ్రామ సర్పంచి మధుసూదన్ గారు మరియు కోరపల్లి గ్రామ పెద్దలు అదేవిధంగా పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా క్రీడలు కబడ్డీ కోకో వాలీబాల్ హ్యాండ్ బాల్ ఆడించడం జరిగిందని క్లస్టర్ ఇంచార్జ్ శ్రీనివాస్ గారు తెలియజేశారు ఇందులో మండల సెక్రెటరీ శ్రీలత గారు మరియు ఉపాధ్యాయులు పి శ్రీనివాస్ రవికాంత్ నరహరి విజయేందర్ రెడ్డి పద్మ కుమారస్వామి గారలు పాల్గొన్నారు

## రాజేందర్ రావు పద్ధతి మార్చుకోవాలని హితవు

**ప్రభుత్వాలను మోసం చేసిన దొంగ కాంట్రాక్టులతో అక్రమ డబ్బులతో పదవులు కొనుక్కున్న వెలిచాల**

**యాదగిరి సునీల్ రావు,**

**బీజేపి నాయకులు, మాజీ మేయర్**



**కరీంనగర్, జనవరి 22(నినాదం):**
కరీంనగర్ జనారణ్యంలోకి. గుడ్డేలుగులా వెలిశాల రాజేంధర్ రావు చొరబడ్డారని బీజేపి నాయకులు మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు మండి పడ్డారు. కరీంనగర్ భగత్ నగర్ క్యాంపు కార్యాలయంలో గురువారం రోజు మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, నగర ప్రజలు చాలా అప్రమత్తంగా ఉండాలని కరీంనగర్ నగరంలో వెలిశాల రాజేంధర్ రావు అనే ఎలుగు బంటి చొరబడ్డారని ఎద్దేవ చేశారు. తెగ తిని దున్నపోతులా బలిసి ఎలుగుబంటి ఆకారంలో నగరంలో పర్యటిస్తు న్నారని ధ్వజమెత్తారు. చీమలు పెట్టిన పుట్టిన పుట్టలు పాముల కిరువైనట్లు అనే చందంగా కాంగ్రెస్ పార్టీ లో కొంత మంది సీనియర్ నాయకులు పార్టీని వీడకుండా పది సంవత్సరాలు అపొజిషన్ లో పనిచేసిన నాయకులను అనగతొక్కడానికి ప్రయత్నం చేస్తున్నారని నిప్పులు చెరిగారు. ప్రభుత్వాలను మోసం చేసి దొంగ కాంట్రాక్టులతో అక్రమంగా డబ్బుల కట్టలు ముటగట్టుకొని వచ్చిన డబ్బులతో పదవులు కొనుక్కొని ఒక వైపు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులను మరో వైపు ఇతర పార్టీల నాయకుల పై విష ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు.

# బ్లాక్ స్పాట్స్ వద్ద ప్రమాదాల నివారణకు పకడ్బందీ చర్యలు

**సమన్వయంతో రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలి**

**ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి**

**కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్, జనవరి 22(నినాదం)**
ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్న ప్రదేశాల్లో నివారణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని, వివిధ శాఖల అధికారులు సమన్వయంతో ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో ఆర్ అండ్ బి, పోలీస్, రవాణా, ఆర్టీసీ, మున్సిపల్ తదితర శాఖల అధికారులతో జిల్లా రోడ్డు భద్రత కమిటీ, జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ, గత రోడ్డు భద్రతా కమిటీ సమావేశంలో చర్చించిన అంశాలపై తీసుకున్న చర్యలు ఏమిటని రవాణా, పోలీస్, రోడ్లు భవనాలు, మున్సిపల్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో తరచుగా ప్రమాదాలు





జరుగుతున్న బ్లాక్ స్పాట్ లను గుర్తించి రోడ్డు ప్రమాదాలు, ప్రాణ నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు. ప్రమాద ప్రదేశాలలో సైన్ బోర్డులను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రమాద అవకాశం ఉన్న స్థలాల్లో వాహనాల వేగ నియంత్రణకు చర్యలు చేపట్టాలన్నారు. తరచుగా ప్రమాదాలు జరుగుతున్న చోట్ల వాటికి గల కారణాలను విశ్లేషించి నివారణ చర్యలు చేపట్టాలన్నారు. నేషనల్ హైవే అథారిటీ, పంచాయతీరాజ్, మున్సిపల్ కార్పొరేషన్, పోలీస్, రోడ్లు భవనాలు, రవాణా అధికారులు రోడ్ సేఫ్టీ కమిటీ మీటింగ్ లో చర్చించిన అంశాలపై, ప్రమాదాల నివారణకు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆర్టీసీ, ప్రైవేట్ బస్సుల్లో తప్పనిసరిగా ఫస్ట్ ఎయిడ్ కిట్ ఉండాలని అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ రూల్స్ పై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని తెలిపారు.పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ, కరీంనగర్, జగిత్యాల రోడ్డుకు ఇరువైపులా ఆరు అడుగుల మేర చదును చేయాలని అధికారులకు సూచించారు. జిల్లాలోని పలుచోట్ల స్పీడ్ బ్రేకర్లు, హెచ్చరిక సైన్ బోర్డులు, లైటింగ్ తదితర ఏర్పాట్లు అవసరం ఉన్నాయని, తాము సూచించిన ప్రదేశాల్లో వీటిని ఏర్పాటు చేయాలని అన్నారు. జిల్లాలో ఎక్కువగా ప్రమాదా లు జరిగే బ్లాక్ స్పాట్లను, అక్కడ ప్రమాదాల నివార ణకు తీసుకోవాల్సిన చర్యలను గురించి వివరిం చారు.మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ, గత సమావేశంలో చర్చించిన విధంగా నగరంలో అవసరమైన చోట్ల స్పీడ్ బ్రేకర్లు, ట్రాఫిక్ సిగ్నల్స్, సోలార్ లింకింగ్ సిస్టం వంటివి ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా ప్రాజెక్ట్ డైరెక్టర్ కీర్తి భరద్వాజ్ మాట్లాడుతూ జాతీయ రహదారి 563లో రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకున్న చర్యలను గురించి వివరించారు.ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, ఆర్టిఏ మెంబర్ పడాల రాహుల్, రవాణా శాఖ డిప్యూటీ కమిషనర్ పురుషోత్తం, ఆర్టీసీ డిఎం సునంద, ఏసీపీ వెంకటస్వామి, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కార్పొరేషన్ పై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం

**-మేయర్ పీఠం కాంగ్రెస్ దే**

**కాంగ్రెస్ చేరిన 100 మంది యువకులు**

**కాంగ్రెస్ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు**



**కరీంనగర్, జనవరి 22(నినాదం):**
రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ బిజెపిలకు ప్రజలు చుక్కలు చూపించడం ఖాయమని, ఘోరంగా ఓడించబోతున్నారని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. గల్లి గల్లి లో పనిచేసేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని బీఆర్ఎస్ బిజెపి పార్టీ ప్రజా సమస్యలను ఏమాత్రం పట్టించుకోరని మండిపడ్డారు. గురువారం కొత్తపల్లి వెలిచాల ప్రజా కార్యాలయంలో 28వ డివిజన్ చెందిన కాంగ్రెస్ నాయకుడు భాస్కర్ నాయక్ నేతృత్వంలో ఆ డివిజన్ కు చెందిన 100 మంది యువకులు ప్రజలు వెలిచాల రాజేందర్ రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా రాజేందర్ రావ్ వారందరికీ కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాజేందర్ రావు మాట్లాడుతూ రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయాన్ని ఎవరు ఆపలేరని ప్రజలంతా కాంగ్రెస్ ను ఆశీర్వదించేందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ బిజెపి లను ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడించేందుకు ప్రజలంతా కంకణం కట్టుకున్నారని కరీంనగర్ అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమవుతుందని తెలిపారు. పదేళ్లపాటు అధికారంలో ఉన్నా బీఆర్ఎస్ నేతలు కరీంనగర్ అభివృద్ధిని ఏమాత్రం పట్టించుకోలేదని అవినీతి అక్రమాల్లో మాత్రం మించిపోయారని ఆరోపించారు. ఎన్నికల రాగానే ప్రజలపై ప్రేమను వలకబోస్తున్నారని వారి మాటలను నమ్మవద్దని రాజేందర్రావు కోరారు. కేంద్రమంత్రి బండి సంజయ్ రెండుసార్లు ఎంపీగా గెలిచినా కరీంనగర్ అభివృద్ధిని మాత్రం మర్చిపోయారని విమర్శించారు. కరీంనగర్ అభివృద్ధి కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమవుతుందని ఈ విషయాన్ని ప్రజలంతా గమనిస్తున్నారని రాజేందరో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 28 డివిజన్ కు చెందిన కాంగ్రెస్ నాయకుడు భాస్కర్ నాయక్, పులి రమేష్, పులి అనిల్, బోయిని దేవరాజు గుండేటి అనిల్ కుమార్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో మున్సిపల్ కార్మికుడి మృతి..!


**జగిత్యాల ప్రతినిధి జనవరి 22 నినాదం :** గత కొంతకాలంగా నారోగ్యంతో బాధపడుతున్న మున్సిపల్ కార్మికుడు వాటర్ శ్రీదుర్గ కుమార్ గురువారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న జగిత్యాల తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈసందర్భంగా మున్సిపల్ కార్మికుడిగా అందించిన సేవలను గుర్తుచేస్తూ మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.శీఈ సందర్భ ంగా ఆమె మాట్లాడుతూ.. నిరుపేద కుటుంబానికి చెందిన శ్రీదుర్గా కుమార్ మరణించడం కుటుంబానికి ఎంతో తీరని లోటు అన్నారు.ఆయన మున్సిపల్ ఉద్యోగం వారి కుటుంబ సభ్యులకు అందించి ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

## పాఠశాల పచ్చదనం.. ప్రగతికి ద్వారం



**ధర్మపురి, జనవరి 22 ( నినాదం ):**
ప్రతి ఒక్కరు బాధ్యతగా తమ ఇంటి పరిసరాలతో పాటు గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని ధర్మపురి మండలం లోని కమలాపూర్ మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయుడు ఎదుల మహేష్ అన్నారు. గురువారం పాఠశాలలో పర్యావరణ అవగాహన,స్థిరత్వాన్ని పెంపొందించడానికి విద్యార్థు లతో గ్రీన్ డే వేడుకలను నిర్వహించినారు ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు మహేష్ మాట్లాడుతూ పచ్చదనం పెంపొం దించడం ద్వారా పరిసరాల శుభ్రత, ఆరోగ్యం, వాతావరణ సమతుల్యతకు ఎంతో దోహదపడతాయని అన్నారు. ఇలాంటి మంచి కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని విద్యార్థులు తమ ఇంట్లో సైతం మొక్కలు నాటాలని సూచించారు. విద్యార్థులే కాకుండా ప్రజల భాగస్వామ్యంతో మరింత విస్తృతంగా పచ్చదనాన్ని పెంపొందించేందుకు అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, గజెల్లి సునీత, సంద వెంకటేష్, నూనావత్ రాజేష్,మాదాసు సూర్య తేజ,భోజనపు శ్రీలత, సంపూర్ణ,సంజన , మ్యాన పవన్ కుమార్ మరియు విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఉచిత నేత్ర వైద్య శిబిరం



**ధర్మపురి, జనవరి 22 ( నినాదం ):**
లయన్స్ క్లబ్ ధర్మపురి ఆధ్వర్యంలో గురువా రం పట్టణంలోని రాని గార్డెన్ లో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి మంచి స్పందన లభించింది.డాక్టర్ భాస్కర్ మడేకర్ నేత్ర వైద్యశాల, రేకుర్తి వైద్యశాల వైస్ చైర్మన్ లయన్ చిదుర సురేష్ సహకారంతో నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరం లో 120 మంది పరీక్షలు చేయించుకున్నారు . అందులో 46 మందికి మోతే బిందువు సమస్య ను గుర్తించి శస్త్ర చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

## మహిళా సాధికారతకు ప్రభుత్వం కట్టుబడి ఉంది

**మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్**

**ఇందిరమ్మ చీరలు పంపిణీ**

**ధర్మపురి, జనవరి 22 ( నినాదం ):**
మహిళా సాధికారతకు ప్రభుత్వం కటుబడి ఉందని రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.ధర్మపురి పట్టణ మున్సిపల్ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన చీరల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు.పేద వర్గాల మహిళలకు ఇందిరమ్మ చీరలు మరియు ఇందిరమ్మ ఇళ్ల ఇంటి నంబర్ పత్రాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహిళలు పేదలు, బలహీన వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని ప్రభుత్వం దానికి కట్టుబడి ఉందని అన్నారు. మహిళల ఆర్థిక భద్రత, గౌరవాన్ని పెంపొందిం చేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ



పథకాలను అమలు చేస్తోందని చెప్పారు. ఇందిరమ్మ చీరల పంపిణీ, మహిళా స్వశక్తి సంఘాలకు వడ్డీలేని రుణాలు, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, ప్రతి ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్లు వంటి కార్యక్రమాలు ప్రజలకు సార్వత్రిక లబ్ధిని అందిస్తు న్నాయని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వ పథకాలు చేరే లా క్షేత్రస్థాయిలో అధికారులు బాధ్యతతో పనిచేయాలని మంత్రి ఆదేశించారు. ఇం కా ఇంటి నంబర్ అందని వారు కూడా త్వరలో పత్రాలు పొందుతారని ఆయన తెలిపారు.మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంగనభట్ల దినేష్ , తహాసీల్దార్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# మేయర్ పీఠాన్ని అప్పగిస్తే అభివృద్ధి చేసి చూపిస్తాం

**కరీంనగర్, జనవరి 22(నినాదం):**
కరీంనగర్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు మజ్లిస్ పార్టీతో లోపాయికారీ ఒప్పందం చేసుకున్నాయని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. మజ్లిస్ లో ఒక వర్గం నేతలతో కాంగ్రెస్, మరో వర్గంతో బీఆర్ఎస్ నేతలు ఒప్పందం కుదుర్చుకుని మతం పేరుతో కుట్రలు చేయాలనుకుంటున్నా యని ఆరోపించారు. తాము మాత్రం అభివృద్ధి మంత్రంతోనే ప్రజల్లోకి వెళు తున్నామని స్పష్టం చేశారు. కేంద్ర నిధులతోనే కరీంనగర్ లో అభివృద్ధి పనులు సాగుతున్నాయని, బీజేపీని గెలిపిస్తే మరిన్ని నిధులు తీసుకొచ్చి కరీంనగర్ రూపురేఖలు మారుస్తానని చెప్పారు. పొరపాటున ఇతర పార్టీలకు ఓట్లేస్తే అభివృద్ధి పనులు ఆగిపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. గురువారం రోజున 46వ డివిజన్ కాంగ్రెస్ సీనియర్ నేత వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ నేతలతోపాటు బీఆర్ఎస్ కు సంబంధించి 10వ డివిజన్ కు చెందిన సాగాని కొమరయ్య సార్, 30వ డివిజన్ కు చెందిన నక్క



రాజేశ్వరరావు, 48వ డివిజన్ కు చెందిన క్రర్రి అనిల్ కుమార్, 4వ డివిజన్ కు చెందిన దుర్శేడు మురళి, 47వ డివిజన్ కు చెందిన శ్రీరాం నరేందర్ లు తమ వందలాది మంది అనుచరులతో వచ్చి కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ సమక్షంలో భారతీయ జనతా పార్టీలో చేరారు. కరీంనగర్ ఎంపీ కార్యాయ లంలో కొద్దిసేపటి క్రితం జరిగిన ఈ కార్యక్రమంలో బండి సంజయ్ వారం దరినీ సాదరంగా ఆహ్వానిస్తూ కాషాయ కండువా కప్పారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, కరీంనగర్ మాజీ మేయర్ సునీల్ రావు, మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిళ్ల రమేష్, బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షులు బాస సత్యనారాయణ, రాష్ట్ర నాయకులు ఓదెలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన నేతలను, కరీంనగర్ ప్రజలను ఉద్దేశించి బండి సంజయ్ మాట్లాడారు. నరేంద్రమోదీ నాయకత్వంలో కేంద్రం ఇచ్చిన నిధులతో కరీంనగర్ లో జరిగిన అభివృద్ధిని చూసి, బీజేపీ సిద్ధాంతాలు నచ్చి బీజేపీలో చేరుతున్న నాయకులకు స్వాగతం. కరీంనగర్ అభివృద్ధి చెందిందంటే కేంద్ర నిధులే ప్రధాన కారణం. అభివృద్దే లక్ష్యంగా, అభివృద్దే మంత్రంగా బీజేపీ ఎన్నికల్లోకి వెళు తున్నాం. బీజేపీ అభ్యర్థులను గెలిపించి కరీంనగర్ మేయర్ స్థానాన్ని బీజేపీకి అప్పగిస్తే అత్యధిక నిధులు తెచ్చి మరింత అభివృద్ధి చేస్తాం. లేకుంటే అభివృద్ధి పనులు ఆగే ప్రమాదముంది.పనులు ఆగొద్దంటే కేంద్ర నిధులే శరణ్యం. కరీంనగర్ ను అభివృద్ధి చేయాలనే తపన మాలో ఉంది. సర్వే ఆధారంగా టిక్కెట్లు ఇస్తాం. బీజేపీ కార్యకర్తలు గెలిచే అవకాశాలు ఉన్న చోట వాళ్లకే టిక్కెట్లు ఇస్తాం... అక్కడ గెలిచే అవకాశం. కార్యకర్తలు గెలిచే అవకాశం లేనిచోట సర్వే నిర్వహించి ఇతరులకు టిక్కెట్లు ఇస్తాం. అందుకోసం త్రిసభ్య కమిటీ వేశాం. వాళ్లే ఎవరికి టిక్కెట్ ఇవ్వాలో నిర్ణయం తీసుకుంటారు. మేం అభివృ ద్ధితో వస్తున్నాం.. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఎంఐఎంతో కలిసి మతతత్వంతో ప్రజలను రెచ్చగొట్టి లబ్ది పొందాల నుకుంటున్నాయి. వాస్తవాలు గుర్తించాలి. పార్టీలో చేరిన నేతలంతా కష్టపడి పనిచే యండి. ప్రజల మన్ననలు పొందండి. కరీంనగర్ రూపురేఖలను మార్చాలనే తపనతో ఉన్నాం. అన్నారు.జిల్లా అధ్యక్షు లు గంగాడి కృష్ణా రెడ్డి, మాజీ మేయర్ సునీల్ రావు పాల్గొన్నారు.



## మున్సిపల్ సమస్యల పరిష్కారం కోసం ర్యాలీ నిరసన ప్రదర్శన

**మిర్యాలగూడ జనవరి 22 (నినాదం):**
మున్సిపాలిటీ వార్డులలోపేరుకుపోయినసమస్యలనుపరిష్కరించాలని కోరుతూ భార తీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో గురువారం మిర్యాలగూడ మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. తొలత ర్యాలీగా వచ్చి సమస్యలు పరిష్కరించాలని శంఖా రావం పూరించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు 48 వార్డులలో అస్తవ్యస్తంగానే న్నాయని, రోడ్లు గుంతలు పడి అధ్వాన్నంగా మారాయి అన్నారు. హనుమాన్ పేట, రవీందర్ నగర్, అశోక్ నగర్, రెడ్డి కాలనీ, ముత్తిరెడ్డి కుంట, సుందర్ నగర్, ఏరి యాలలో ఉన్న పెద్ద నాలాలలో చెత్త పేరుకుపోయి పూడిక తీయకపోవడంతో దోమలు పెరిగి, విష జ్వరాలకు దారితీస్తుందని మున్సిపల్ అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టడం లేదని ఆరోపించారు. మురికి కాలువలు సరిగా లేక అపరిశుభ్ర మైన నీరు రోడ్లపై ప్రవహించి అట్టి వృధా నీరు భూగర్భ జలాలను కలుషితం చేస్తు న్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దోమల నివారణకు అన్ని వార్డులలో ఫాగింగ్ వారానికి మూడుసార్లు చేయాలని, సాగర్ నీరు అన్ని వార్డులలో కనీసం రెండు గంటలు రోజుకు అందించాలని వారు డిమాండ్ చేశారు. చెత్త ఎత్తిన వెంటనే బ్లీచింగ్ తో శుభ్రం చేయాలని కోరారు. ప్రజా ఆరోగ్య విషయంలో అన్ని హోటలలో నిత్యం పర్యవేక్షణ చేయాలని, సాగర్ రోడ్డు ఫ్లై ఓవర్ ఇరువైపులా దుమ్ముచేరి భారీ వాహనాలు తిరగడంతో గాలిలో దుమ్ము లేచి కంటి,చర్మ, సంబంధిత ఆరోగ్య సమస్యలు వస్తున్నాయన్నారు. గత 15 సంవత్సరాల నుండి రాష్ట్ర ప్రభుత్వాలు ఒక్క రూపాయి కూడా స్థానిక సంస్థలుకేటాయించకుండా అభివృద్ధిని నిరోధించారని, ప్రస్తుతం జరిగే అభివృద్ధి కేవలం కేంద్ర ప్రభుత్వ నిధులతో జరుగుతున్నాయని పేర్కొన్నారు. అమృత్ ట్యాంకులు, పార్కులు, సిసి రోడ్లు, విధి దీపాలు, రేషన్ బియ్యం పనులు అన్ని కేంద్ర ప్రభుత్వ నిధులతోనే జరుగుతున్నాయని వారన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మిర్యాలగూడ అసెంబ్లీ ఇంచార్జి సాధినేని శ్రీనివాస్ రావు, బంటు సైదులు,పురుషోత్తం,మాజి కౌన్సిలర్ చిలుకూరి రమాదేవి శ్యామ్, పట్టణ అధ్యక్షులు బంటు గిరి, వెంకటరమణ,సత్యప్రసాద్,సజ్జలనాగిరెడ్డి,హను మంతరెడ్డి,బాషా,లక్ష్మారెడ్డి, నాగరాజు,ఆశలత వెంకటేశ్వర్లు, హర్ష, అశోక్, నవీన్, రాజిరెడ్డి, పృథ్వి,మధు, సైదమ్మ, ధనలక్ష్మి, కవితలు పాల్గొన్నారు.

## ఎస్.వి. మోడల్ హైస్కూల్ లో రహదారి భద్రతపై విద్యార్థులకు అవగాహన

**మిర్యాలగూడ జనవరి 22 (నినాదం):**



జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల భాగంగా పట్టణంలోని వాసవి నగర్లో గల ఎస్.వి. మోడల్ హైస్కూల్లో గురువారం విద్యార్థులతో రహదారి భద్రతా పై విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ చంద్ర శేఖర్ మాట్లాడుతూ రోడ్డు భద్రత ప్రాముఖ్యతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం, హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగం తదితర విష యాలపై విద్యార్థులు తెలియజేశారు. పాఠశాల బస్సులో ప్రయాణించే సమయంలో తీసుకోవాల్సినజాగ్రత్తలపైవిద్యార్థులకు సూచనలు చేశారు. స్కూల్ బస్సు ఎక్కుతున్న సమయంలో క్యూలో నిలబడి నెమ్మదిగా ఎక్కాలని, దిగేటప్పుడు బస్సు పూర్తిగా ఆగిన తర్వాత మాత్రమే దిగాలని తెలిపారు. అసిస్టెంట్ మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ అలీమ్ మాట్లాడుతూ చిన్న వయసు నుంచే రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు.ప్రమాదాలను నివారించడంలో ప్రతి ఒక్కరి బాధ్యత ఎంతో ముఖ్యమన్నారు.పాఠశాల కరస్పాండెంట్ ఓరుగంటి శ్యాం సుందర్ మాట్లాడుతూ, విద్యార్థులు రహదారి భద్రతా నిబంధనలు పాటిస్తూ తమ కుటుంబ సభ్యులకు, సమాజానికి ఆదర్శంగా నిలవాలని కోరారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## శాస్త్ర హైస్కూల్ లో స్పోర్ట్స్ హబ్..
## విద్యతో పాటు క్రీడల్లో రాణించాలి : తహసిల్దార్ శ్రీనివాస్

**మిర్యాలగూడ జనవరి 22 (నినాదం):**




విద్యార్థులువిద్యతోపాటు క్రీడల్లో రాణించాలని మిర్యాలగూడ తహసిల్దార్ శ్రీనివాస్ అన్నారు. గురువారం పట్టణంలోని శాస్త్ర హై స్కూల్ లో నిర్వ హించిన స్పోర్ట్స్ హబ్ కార్యక్రమాన్ని తాహాసిల్దార్ శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూవిద్యార్థులు కేవలం పుస్తక పఠనానికే పరిమితం కాకుండా శారీరక దృఢత్వం మానసిక ఉల్లాసం కోసం క్రీడారంగంలో రాణించాలని ఆయన పిలుపుని చ్చారు. క్రమశిక్షణ పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలనుఅధిరోహించాలని భవిష్య త్తులో ఉన్నత చదువులను అలంకరించి దేశ సేవలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శాస్త్ర పాఠశాలల చైర్మన్ చంద్రశేఖర్, కరస్పాం డెంట్ పాశం శ్రీధర్ రెడ్డి, ప్రిన్సిపాల్ పాశం సింధురెడ్డి, ఉపాధ్యాయ బృందం తది తరులు పాల్గొన్నారు.

## సంస్కృతి ప్రతిబింబించేలా డైరీ, క్యాలెండర్ తయారి



**మిర్యాలగూడ జనవరి 22 (నినాదం):**
బంజారా సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టి పడేలా బంజారా ఉద్యోగుల సంఘం డైరీ, క్యాలెండర్ తయారు చేయబడిందని త్రిపురారం ఎంపిడిఓ విజయకుమారి అన్నారు. బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్రం ఆద్వర్యంలో తయారు చేయబడిన బంజారా ఆఫీషల్స్ డైరీ, క్యాలెండర్ ను గురువారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఆవిష్కరించి ప్రసంగించారు.అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపడేలా కేలండర్ ఉండడంతో పాటు బంజారా గోత్ర నామాలు తయారు చేసి ప్రస్తుత బంజరాల యువతకు వారి ఆచారాలను పరిచయం చేయడం అభినందనీయం అని చెప్పారు.కా ర్యక్రమంలో మండల విద్యాధికారి రమావత్ రవి నాయక్,ప్రధానోపాధ్యాయులు రవి కుమార్,మెండే వెంకట్, ఆర్ఐ సైదులు,బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్, హనుమా నాయక్,సైదా నాయక్,బాలు నాయక్,మాలోత్ సరోజ,సర్పంచ్లు సైదా నాయక్,వెంకట్రాం నాయక్,బిచ్చు,భైరం లక్ష్మి కృష్ణ,సునీత రమేష్,జయరాం తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ పై అవగాహన కలిగి ఉండాలి: ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

**మిర్యాలగూడ, జనవరి 22(నినాదం):**
మిర్యాలగూడ పట్టణంలో మెరుగుకై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు.గురువారం రోడ్డు భద్రత మాసోత్స వాల్లో భాగంగా మిర్యాలగూడ పట్టణం ఎన్ఎస్పీ క్యాంపు రాజీవ్ స్టేడియంలో అవగా హన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామ్మ న్నారు. మిర్యాలగూడ పట్టణానికి ఒక్కటే ప్రధాన రోడ్డు కావడం ఆ రోడ్డు పైనే అన్ని రకాల షాపులు ఉండటంతో ట్రాఫిక్ విపరీ తంగా పెరిగిందని ట్రాఫిక్ క్రమబద్దీకరించేం దుకు ట్రాఫిక్ సిగ్నల్స్ అవసరమన్నారు. ఇందుకు అందరి సహకారంతో చర్యలు తీసు కుంటామన్నారు. వాహనదారుడు భద్రంగా చేరుకోవాలన్న ఉద్దేశ్యంతో అరైవ్ అలైవ్ చేపట్టడం అభినందనీయమని ఆయన అన్నారు. కోదాడ జడ్చర్ల జాతీయ రహదారి విస్తరణ అనంతరం మేదరవాడ నుండి ఆర్టిసి బస్ స్టాండ్ వరకు విస్తరణ పనులు పూర్తి




అయితే ట్రాఫిక్ మెరుగు కాగలదని ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. హెల్మెట్లు పంపిణి ప్రారంభించామని శివరాత్రి కల్లా 20వేల హెల్మెట్లు పంపిణి చేస్తానన్నారు. మిర్యా లగూడ అభివృద్ధి చూసిన వారికీ ఆదర్శమయ్యేలా చేయాలని ఉందని సహకరించాలని కోరారు. రోడ్డు భద్రతపై అన్నివిధాల ప్రజలకు అవగా హన, చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తుండటం అభినందనీయమని సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్ అన్నారు. ప్రజల ప్రాణ రక్షణ కోసం ఎమ్మెల్యే బిఎల్ఆర్ హెల్మెట్లు పంపిణీ చేస్తున్నారని ఆయన అన్నారు.18 సంవత్సరాలు నిండని వారు బైక్లు, వాహనాలు నడిపితే జువైనల్ యాక్ట్ క్రింద కఠిన శిక్షలు ఉంటాయని డిఎస్పీ కె. రాజశేఖర్ రాజు అన్నారు. 18 సంవత్సరాలు పూర్తైన యువకులు డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా పొందాలని స్థానిక మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ పి.చంద్రశేఖర్ అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ జి.శ్రీనివాస్, వన్, టూ టౌన్, రూరల్ పోలీస్ ఇన్స్పెక్టర్లు నాగభూషణరావు, సోమనర్సయ్య, పిఎన్డి ప్రసాద్, లారీ అసోసియే షన్ బాధ్యులు మల్లారెడ్డిలు పాల్గొన్నారు.

## నల్గొండ జిల్లా వాసి రిటైర్డ్ ఐఏఎస్ డాక్టర్ ఏ.శరత్ టీటీడీ జేఈఓగా నియామకం

**మిర్యాలగూడ జనవరి 22 (నినాదం):**
తెలంగాణ రాష్ట్రంలోని ఉమ్మడి నల్గొండ జిల్లా మిర్యాలగూడ రెవిన్యూ డివిజన్ పరిధిలోని కొండ్రపోల్ సమీపంలో గల పార్థు నాయక్ తండ కు చెందిన రిటైర్డ్ ఐఏఎస్ డాక్టర్ ఏ. శరత్ ను తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) విద్యా వైద్యం, విభాగాల జాయింట్ ఎగ్జిక్యూటివ్ అధికారి (జేఈఓ) గా నియమిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయనంద్ ఈనెల 20న జీవో జారీ చేశారు. బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి 1 ఏడాది పాటు పదవిలో కొనసాగనున్నారు. తెలంగాణ రాష్ట్రంలో గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శిగా పనిచేస్తూ డాక్టర్ శరత్ జూలై నెలలో రిటైర్ అయ్యారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 19 ఆగస్టు 2025 న తెలంగాణ పునరుత్పాదక ఇంధన వనరుల అభివృద్ధి కార్పొరేషన్ (తెలం గాణ రెనువబుల్ ఎనర్జీ డెవలప్ మెంట్ కార్పో రేషన్ లిమిటెడ్) చైర్మన్ గా నియమించారు. తెలంగాణ రాష్ట్రం 2005 బ్యాచ్ ఐఏఎస్ అధికారి అయిన డాక్టర్ శరత్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబుకు అత్యంత సన్నిహితంగా మెలిగిన అధికారులలో ఒకరుగా పేరుపొం దారు. డాక్టర్ శరత్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం లో (కుప్పం అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ) కాడ ప్రత్యేక అధికారిగా పనిచేశారు. టీటీడీ జేఈఓగా డాక్టర్ ఏ శరత్ నియామకం కావడం పట్ల ఉమ్మడి నల్గొండ జిల్లా గిరిజన అధికారులు ప్రజాప్రతినిధులు, ప్రజలు, మాజీ సర్పంచ్, నల్గొండ జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు సీతారాం నాయక్, బంజారా



ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్, మాజీ సర్పంచ్ ఆనంద్ నాయక్, న్యాయవాది శ్రీధర్ గౌడ్, కే మాత్రు నాయక్, జైత్రం నాయక్, మహేందర్ నాయక్, డాక్టర్ జితేందర్ నాయక్, నాయకులు శశిధర్ నాయక్ తో పాటు పలువురు హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలియజేశారు.

## వేసవిలో జంతువుల సంరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలి : కలెక్టర్ బి. చంద్రశేఖర్

**నల్లగొండ ప్రతినిధి జనవరి 22(నినాదం):**
వేసవిలో జంతువుల సంరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశే ఖర్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ అధ్యక్ష తన కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన జంతు హింస నివారణ సంఘం (స్పకా) జిల్లా స్థాయి సమావే శంలో కలెక్టర్ మాట్లాడుతూ వేసవి కాలంలో అధిక ఉష్ణోగ్రతలు, నీటి కొరత కారణంగా పశువులు, వీధి కుక్కలు, పక్షులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటాయని అందువల్ల మూగ జంతువులు ఇబ్బందులు పడకుండా చూడాలని అన్నారు. పట్టణాల్లో వీధి జంతువులు, పశువులు దాహంతో ఇబ్బంది పడకుండా నీటి కుండలు ఏర్పాటు చేయాలని, వాటిని నిత్యం నింపే బాధ్యత మున్సిపాలిటీలు, తీసుకోవాలని చెప్పారు. గ్రామస్థాయిలలో జంతువులకు ఏర్పాటు చేసిన తొట్లను శుభ్రంప రిచి వాటిలో నీటిని నింపాలని పంచాయతీరాజ్ అధికారులను ఆదేశించారు .దీనిపై అన్ని ప్రభుత్వ పాఠశా లలు, రెసిడెన్షియల్ పాఠశాలల విద్యార్థులకు అవగాహన కల్పిం చాలని పెట్ డాగ్ దత్తత స్వీక రించినవిధంగానే ఆవులను దత్త తతీసుకునే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని చెప్పారు. జంతువులకు వైద్య పరంగా ఏమైనా ఇబ్బందులు ఉంటే తెలియజేయాలని అన్నారు.అలాగే పశువుల కోసం చెట్ల నీడలో లేదా తాత్కాలిక షెడ్ల రూపంలో నీడ ఆశ్రయాలు కల్పించాలని వెటర్నరీ అధికారు లను ఆదేశించారు. వేసవి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని, అవసరమైన మందులు, మొబైల్ వెటర్నరీ సేవలు అందుబాటులో ఉంచాలని తెలిపారు. స్వచ్ఛంద సంస్థలు, జంతు ప్రేమికులు ముందుకు వచ్చి పశువులకు నీరు, ఆహారం




అందించడంలో భాగస్వాములు కావాలని కోరారు. జంతువులపై హింస, నిర్లక్ష్యం జరిగితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చ రించారు. జంతు సంక్షేమం మానవీయ విలువ లకు ప్రతీక అని పేర్కొంటూ, జంతువుల పట్ల ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని అన్నారు.అనంతరం గ్రామీణ పశు వైద్యులకు మల్టీపర్పస్ ఎండోస్కోప్ టూల్ కిట్ ను అందజే శారు. ఏఎస్పి రమేష్, జిల్లా పశు సంవర్థక శాఖ అధికారి డాక్టర్ రమేష్, జెడ్పి సీఈవో బి. శ్రీనివాసరావు, డి టి ఓ లావణ్య, మార్కెటింగ్ అధికారి ఛాయాదేవి, తదితరులు ఉన్నారు.

## మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు : కలెక్టర్ బి. చంద్రశేఖర్

**నల్లగొండ ప్రతినిధి జనవరి 22 (నినాదం) :**
మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశామని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదినికి తెలిపారబుధవారం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని హైదరాబాద్ నుండి మున్సిపల్ ఎన్నికల నిర్వహణ విషయమై వీడియో కాన్ఫరెన్స్ నిర్వ హించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మున్సిపల్ ఎన్నికల కు అవసరమైన ఏర్పాట్లు చేయడం జరిగిందని, మున్సిపల్ ఎన్నికలకు జిల్లాలో 475 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని, రిజర్వేషన్లు అమలు చేశామని, 70 మంది ఆర్వో లు,68 మంది ఏఆర్వోలను నియమించామ ని, వివిధ నోడల్ టీములను ఏర్పాటు చేశామని,నోడల్అధికారుల శిక్షణ, నామినేషన్ సెంటర్లు, డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ,కౌంటింగ్ సెంటర్లు, సదుపా యాలు కల్పిస్తున్నామని, సీసీ కెమెరాల ఏర్పాటు, మైక్రో అబ్జర్వర్లు, సెక్టర్ అధికారుల నియామకం ఇప్పటికే పూర్తి చేశామని , శిక్షణ కార్యక్ర మం నిర్వహించినట్లు తెలిపారు. బ్యాలెట్ పేపర్ ముద్రణ, పోలింగ్ కేంద్రాల్లో తాగునీరు ,విద్యుత్తు, మూత్రశాలను ర్యాంపులు, దివ్యాంగులకు వీల్ చైర్లు ఏర్పాటు చేశామన్నారు. సమస్యాత్మక , అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు .ఎఫ్ ఎస్ టి ,ఎస్ ఎస్ టి ల. టీములకు శిక్షణ తరగతులు పూర్తి చేసామని కలెక్టర్ తెలిపారు.



అంతకుముందు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణికుమిదిని మాట్లాడుతూ మున్సిపాలిటీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలు, రిసెప్షన్ కేంద్రాల వివరాలను అప్లోడ్ చేయటం, సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు, వివిధ రకాల కమిటీల ఏర్పాటు వంటి అంశాలపై సూచనలు చేశారు. రెవిన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ , స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి , దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి, చండూర్ ఆర్డీవో శ్రీదేవి, మున్సిపల్ కమిషనర్లు హాజరయ్యారు.

## బాధితుల వద్దకు నేరుగా వెళ్లి ఎఫ్ఐఆర్ నమోదు

### నల్లగొండ పోలీసుల వినూత్న ప్రయత్నం

**నల్లగొండ ప్రతినిధి జనవరి 22( నినాదం):**
నల్లగొండ జిల్లా పోలీసులు వినూత్న ప్రయత్నంలో విజ యవంతం సాధించారు. సమాజంలో వివాదాలల్లో బాధితులు వివిధ కారణాల వల్ల పోలీస్ స్టే షన్కు వచ్చి స్వయంగా ఫిర్యాదు ఇవ్వలేని ప్రత్యే క పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని తెలంగాణ పోలీస్ శా ఖ పౌర కేంద్రిత, బాధిత కేంద్రి త పోలీసింగ్ విధానంలో భాగంగా ప్రజల వద్దకే వెళ్లి న్యాయం అందించే వినూత్న కార్య క్రమాలను అమలు చేస్తున్న భాగంగా నల్లగొండ పోలీసులు తొలి అడుగులో విజయం సాధించారు.ఈ నేపథ్యంలో నల్లగొండ జిల్లాలో పోలీసులు వినూత్న ప్ర యత్నంలో విజయం సాధించిన విషయం అందరి దృష్టి ఆ కర్షిస్తుంది. నల్లగొండ జిల్లా కనగల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మదన పురం గ్రామానికి చెందిన బొల్లిగొర్ల గురువయ్య అ నే వ్యక్తి ఇటీవల ఒక వ్యక్తి దాడిలో గాయపడి నల్లగొండలో ని సురక్ష ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం పోలీసు అధికారుల దృష్టికి వచ్చింది. సదరు విషయంపై జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ స్పందించి, వెంట నే కనగల్ ఎస్ఐతో మాట్లాడిన వెంటనే ఆయన ఆదేశాల మేరకు కన గల్ పోలీసు అధికారులు తక్షణమే స్పందించి బాధితుడి వద్దకు చేరు కున్నారు. గాయా ల కారణంగా బాధి తుడు పోలీస్ స్టేషన్కు వచ్చి ఫిర్యాదు చేయలేని పరిస్థితి ఉండటంతో పోలీసు అధికారులు ఆసు పత్రికి వెళ్లి బాధి తుడిని కలుసుకొని అతనికి జరిగిన అన్యాయాన్ని వివరం గా అడిగి తెలుసుకు న్నారు. బాధితుడి వాంగ్మూలాన్ని అక్కడి కక్కడే నమోదు చేసి అ క్కడిక క్కడే ఎఫ్ ఐఆర్ నమోదు చేశారు. అ నంతరం నమో దైన కేసుపై దర్యా ప్తు



ప్రారంభించి నిందితుడిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకు నేం దుకు చర్యలు చేపట్టారు. అత్యవసర పరిస్థితుల్లో న్యాయం కోసం త వసరమైతే పోలీసులు గాయపడిన వారు ఆసుపత్రుల్లో చికిత్స పొందు తున్న వారు, వృద్ధులు, మహిళ లు, అసహాయ వర్గాలకు బాధిత కేంద్రిత పోలీసింగ్ ద్వారా తక్షణ న్యాయం అందిం చడమే తెలంగా ణ పోలీస్ శాఖ లక్ష్యమని స్పష్టం చేశారు. నల్లగొండ జిల్లా పోలీస్ శాఖ ప్రజల భద్రత, రక్షణ, న్యాయం కోసం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని, ఎవరైనా అన్యా యానికి గురైతే భ యపడకుండా పోలీసులకు సమాచారం ఇవ్వాలని అధికారులు కోరారు. తెలంగాణ పోలీస్ శాఖ పౌ ర కేంద్రిత, బాధిత కేంద్రిత పోలీసింగ్ విధానంలో నల్లగొండ పోలీసులు తక్షణ సహాయం అందించేలా చర్యలు చేపడు తామని స్పష్టం చేశారు.

యూరియా సరఫరా ఆన్ లైన్ యాప్

## బుకింగ్ విధానం ఎత్తివేయాలి

### వ్యవసాయ శాఖ కమిషనర్ గోపి కి లింగం గౌడ్

**మిర్యాలగూడ జనవరి 22 (నినాదం):**



యూరియా సరఫరా ఆన్ లైన్ యాప్ బుకింగ్ విధానం ఎత్తి వేయాలని కోరుతూ వ్యవసాయ శాఖ కమిషనర్ కార్యాలయంలో వ్యవసాయ శాఖ సంచా లకులు బి.గోపి ను కలిసి బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ లింగం గౌడ్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా లింగం గౌడ్ మాట్లా డుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎక్కడ లేని విధంగా యూరియా సరఫరా లో ప్రవేశపెట్టిన యాప్ బుకింగ్ విధానం వల్ల సామాన్య రైతులు తీవ్ర ఇబ్బం దులు పడుతు న్నారని, వెంటనే ఆన్ లైన్ యాప్ బుకింగ్ విధానం ఎత్తివేయాలని కోరినట్లు తెలిపారు. టెక్నాలజీ పై అవగాహన లేని రైతులు యాప్ లో బుక్ చేసుకో వడం సాధ్యం గాక,కొంత మంది రైతుల దగ్గర స్మార్ట్ ఫోన్ లేక బుకింగ్ చేసుకునే అవకాశం లేకుండా పోతుందని స్మార్ట్ ఫోన్ ఉన్న రైతులు యూరియా బుక్ చేసుకుంటే రైతులు ఉన్న గ్రామం కాకుండా 40 నుండి 45 కిలోమీటర్ల చుట్టుపక్కల ఉన్న గ్రామాలలో యూరియా వచ్చిందని అక్కడికి పోయి తీసుకోమని చెప్తున్నారని ఒక్క యూరియా బస్తా కోసం అనేక తంటాలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా వ్యవసాయ శాఖ అధికారులు స్పందించి ఎరు వుల పంపిణీలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని కోరారు.

## చలో కోదాడ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**కోదాడ,జనవరి22(నినాదం):**
బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 24న నిర్వహిస్తున్న చలో కోదాడ కార్యక్ర మాన్ని విజయవంతం చేయాలని అనంతగిరి మండల బీఆర్ఎస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు భుక్యా బోస్ పార్టీ శ్రేణులను కోరారు. గురువారం ఆయన మాట్లాడుతూ.. కర్ల రాజేష్కు న్యాయం జరిగేంతవరకు బీఆర్ఎస్ పార్టీ పూర్తి గా అండగా నిలుస్తుందని తెలిపారు.అన్యాయానికి గురైన వారికి న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదని, ప్రజాస్వామ్యబద్ధంగా ఉద్యమాలు నిర్వహిస్తూ సంబంధిత అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్తామని ఆయన పేర్కొన్నారు.

## ముఖ్యమంత్రి వ్యవహార శైలి కాంగ్రెస్ పార్టీకి తీసుకువస్తుంది

### మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



**నల్లగొండ ప్రతినిధి జనవరి22(నినాదం) :**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవహార శైలి, భాష మారలేదని, రేవంత్ రెడ్డి ముఖ్య మంత్రి అయిన నాటినుండి సామాన్య ప్రజలే కాదు ఆ పార్టీ నాయకులు కూడా ఇ బ్బందులు పడు తున్నారని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య తీవ్ర స్థా యిలో మండిపడ్డారు. నల్లగొండ బి ఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడి యా సమావేశంలో ఆయన మాట్లాడారు.మొదటి నుండి కాంగ్రెస్ జెండా మో సిన కార్యకర్తలు రేవంత్ రెడ్డి తీరు తో విసుగు చెందిపోయారని, పగ టి పూట సొంత పార్టీ నేతలనే టా ర్గెట్ చేసి ఇబ్బందులు పెడుతున్న రేవంత్ రెడ్డి రాత్రి మోడీ చంద్రబాబులతో చీకటి ఒప్పందాలు చేస్తు న్నాడని ఆరోపించారు.సీఎం రేవంత్ రెడ్డి అక్రమా లను కాం గ్రెస్ పార్టీ ఆగడాలను, తప్పిదా లను ఎప్పటికప్పుడు ఎక్కడి క్కడా బిఆర్ఎస్ పార్టీ ప్రశ్నిస్తూనే ఉంద ని, ప్రజాక్షేత్రంలో అ రాచక కాంగ్రెస్ పార్టీకి బిఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీష్ రా వు చుక్కలు చూపిస్తున్నారని గుర్తుచే శారు.బొగ్గు కుంభకోణం, కాంగ్రెస్ పార్టీ స్కాంలను ఎండగట్టినందు కే హరీ ష్ రావుపై అక్రమ కేసు బనాయిం చిందని,కక్ష్య సా ధింపు చర్యలో భాగంగానే హరీశ్ రావుకి రాత్రికి రాత్రే నోటీ సులు ఇచ్చారన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో కోర్టులు క్లీన్ చిట్ ఇచ్చినా సిగ్గులేని రేవంత్ రెడ్డి సర్కార్ మళ్లీ విచారణ అంటూ హరీష్ రావుని ఇబ్బందులు పెడుతుందన్నారు.పేద బడుగు బలహీన వర్గాల ప్రజ లను రేవంత్ రెడ్డి ప్రభు త్వం పీడి స్తోందని, కోదాడలో దళితబిడ్డ కర్ల రాజేష్ మృ తి కి పోలీసులే కారకు లయ్యారని, ప్రశ్నించే గొంతుకులను రే వంత్ రెడ్డి ప్రభుత్వం అణగదొక్కుతుందన్నారు.కోదాడలో రాజేష్ మృతికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి బాధ్యత వ హి స్తూ వెంటనే రాజీనామా చేయా లని డిమాండ్ చేశారు. నకి రేకల్ లో స్థానిక ఎమ్మెల్యే అక్రమ ఇసుక, మట్టి రవాణా య దేచ్ఛగా చేస్తున్నాడని, ఈ రెండేళ్లలో రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీనీ పాతాళంలో కలిపి మళ్ళీ తెలంగాణలో చంద్రబాబు తెలు గుదేశం పార్టీనీ తీసుకురావడం ఖాయమన్నారు.

## గ్రామీణ క్రీడలను ప్రోత్సహించడమే ప్రభుత్వ లక్ష్యం

### ఎంపీడీవో హరి సింగ్ నాయక్



**కోదాడ,జనవరి 22(నినాదం):**
గ్రామీణ క్రీడలను ప్రోత్సహించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎంపీడీవో హరిసింగ్ నాయక్ అన్నారు. ఖానాపురంలో సీఎం కప్ కబడ్డీ పోటీలను ఆయన శుక్రవారం పరిశీలించారు. గ్రామస్థాయి మండల స్థాయి లో అర్హులైన యువత పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ప్రతిభను చాటుకోవాలని పిలుపుని చ్చారు. క్రికెట్ వాలీబాల్ కబడ్డీ అథ్లెటిక్స్ తదితర విభాగాలలో పోటీలో నిర్వ హిస్తున్నట్లు తెలిపారు. అనంతరం క్రీడాకారులతో కలిసి కబడ్డీ ఆడి వారిని ఉత్సాహపరిచారు. సర్పంచ్ లాజర్, మాజీ సర్పంచ్ రఘు ,కార్యదర్శి అక్షయ తేజ , వార్డు మెంబర్లు ఉన్నారు.

## క్రీడల ప్రోత్సాహానికే సీఎం కప్

### గ్రామ సర్పంచ్ కంటూ లాజర్

**కోదాడ,జనవరి22(నినాదం):**
క్రీడాకారులను ప్రోత్సహించి క్రీడల్లో వారి ప్రతిభను వెలికి తీసేందుకే రాష్ట్ర ప్రభుత్వం సీఎం కప్-2026 క్రీడా పోటీలను నిర్వహించిందని ఖానాపురం గ్రామ సర్పంచ్ కంటు లాజర్, అన్నారు. సీఎం కప్ క్రీడా పోటీలను వారు ప్రారంభించారు. యువత క్రీడలో తమ ప్రతిభను నిరూపించుకునేందుకు చక్కని అవకాశంగా ఈ పోటీలను వినియోగించుకోవాలన్నారు. క్రీడలో గెల పోటములను సమానంగా తీసుకుని క్రీడాస్ఫూర్తిని చాటలను సూచించారు. ఉప సర్పంచ్ గింజుపల్లి జగన్,మాజీ సర్పంచ్ గింజుపల్లి రఘు, కాంగ్రెస్ నాయకులు మర్రి సంతోష్, ఉయ్యాల వీరయ్య గౌడ్, వార్డు మెంబర్లు, శ్రావణి నాగేంద్రబాబు ,మాధవి గోపి, కార్యదర్శి అక్షయ తేజ ఉన్నారు.



## హెల్మెట్ అనేది మన ప్రాణాలకు రక్షణ కవచం

*- ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్*

*- అరైవ్-అలైవ్ రోడ్డు భద్రతపై షాపింగ్ మాల్ లో ట్రాఫిక్ పోలీస్ అవగాహన*



**పెద్దపల్లి ప్రతినిధి జనవరి 22 (నినాదం)**

రోడ్డు ప్రమాదాల నివారణ,ప్రజలు, వాహనదారులు సురక్షితంగా గమ్యస్థానానికి చేరుకోవాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన అరైవ్–అలైవ్" కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రతపై పెద్దపల్లి ట్రాఫిక్ సీఐ ఆధ్వర్యంలో వేంకటేశ్వర షాపింగ్ మాల్ లో యాజమాన్యం,సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ,ప్రతి రోజు బయటకు అవసరాల నిమిత్తం, ఉద్యోగ రీత్యా వచ్చినప్పుడు రోడ్డు దాటే సమయంలో ప్రతి ఒక్కరూ ఎడమ–కుడి వైపు జాగ్రత్తగా చూసుకొని మాత్రమే రోడ్ క్రాస్ చేయాలని సూచించారు.చిన్న నిర్లక్ష్యం కూడా ప్రాణాపాయానికి దారితీయవచ్చని హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి అన్నారు.హెల్మెట్ అనేది కేవలం జరిమానా తప్పించుకునేందుకు కాదు,మన ప్రాణాలను కాపాడే రక్షణ కవచం అని వివరించారు.ప్రతి ఒక్కరి వెనుక కుటుంబం ఉంటుందని,మన సురక్షిత ప్రయాణమే వారి భవిష్యత్తుకు భరోసా అని తెలిపారు. అలాగే వాహనాలకు తప్పనిసరిగా ఇన్సూరెన్స్ ఉండటం ఎంతో అవసరం, ప్రమాద సమయంలో అది ఆర్థిక భద్రతను కల్పిస్తుందని పేర్కొన్నారు. అందరూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ, బాధ్యతాయుతంగా వ్యవహరించి అరైవ్–అలైవ్ లక్ష్యాన్ని సాధిద్దాం అని అధికారులు ప్రజలకు పిలుపునిచ్చారు.

## యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడమే లక్ష్యం

*- మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య నాగరాజు*

*- ముస్త్యాలలో స్మారక క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం*



**యైటింక్లయిన్ కాలనీ, జనవరి 22(నినాదం):**

గ్రామీణ యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించి, క్రీడా నైపుణ్యాలను వెలికితీసేందుకు స్మారక క్రికెట్ పోటీలు ఎంతగానో దోహదపడతాయాన్ని రామగిరి మండలం ముస్త్యాల గ్రామ మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య నాగరాజు అన్నారు. గురువారం గ్రామంలో స్వర్గీయ రామగిరి నంబమ్మ, కన్నం బొందయ్య స్మారకార్థం ముస్త్యాల, సుందిళ్ల గ్రామాల యువత సహకారంతో ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్ ను ముఖ్య అతిధిగా హాజరై టాస్ వేసి ప్రారంభించారు. ముందుగా టీమ్స్ ను పరిచయం చేసుకొని టోర్నమెంట్ లో పాల్గొన్న ప్రతీ టీంలోని క్రీడాకారులందరికి టీషర్ట్స్ అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామీణస్థాయి యువతలో దాగి ఉన్న క్రీడానైపుణన్ని వెలికితీయడమే స్మారక టోర్నమెంట్ ముఖ్య ఉదేశ్యం అన్నారు. క్రీడలు శారీరక దృఢత్వానికి, మానసిక ఉల్లాసానికి తోడ్పడతాయన్నారు. క్రీడాలతో స్నేహాభావం పెంపొందుతుందన్నారు. పోటీల్లో గెలుపోటములను సమానంగా స్వీకరించాలని, ఓటమిపాలైన క్రీడాకారులు నిత్యం సాధన చేస్తే గెలుపు తప్పక వరిస్తుందన్నారు. టోర్నమెంట్ లో ప్రథమ బహుమతి రూ. 10,000/– తోపాటు విజేత ట్రోఫీ, ద్వితీయ బహుమతి రూ. 5,000/– తోపాటు రన్నరప్ ట్రోఫీ లను అందజేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, యువజన సంఘాల సభ్యులు మరియు గ్రామస్తులు యువకులు పాల్గొన్నారు.

### భక్తులకు ఎలాంటి అవాంఛనీయ

## సంఘటనలు కలగకుండా భారీ బందోబస్తు

*పెద్దపల్లి డీసీపీ రాం రెడ్డి - సమ్మక్క సారలమ్మ పోస్టర్ ఆవిష్కరణ*



**సుల్తానాబాద్, జనవరి 22 (నినాదం):**

సమ్మక్క సారలమ్మ జాతరకు వచ్చే భక్తులకు ఎ లాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తు ఏర్పాటుకు చర్యలు చేపట్టామని పెద్దపల్లి డిసిపి రాంరెడ్డి పేర్కొన్నారు. గురువారం సుల్తానాబాద్ మండలం నీరుకుల్ల గ్రామంలో జరు గుతున్న మినీ మేడారం సమ్మక్క సారలమ్మ జాత ర పోస్టర్ ను పెద్దపల్లి డీసీపీ రాం రెడ్డి, ఏసీపీ గజ్జి కృష్ణ, సీఐ సుబ్బారెడ్డి, జాతర కమిటీ చైర్మన్ పొ న్నం చంద్రయ్య గౌడ్, గ్రామ సర్పంచ్ కాంపల్లి స తీష్ లతో కలిసి గురువారం ఆవిష్కరించారు. అ నంతరం ఆయన మాట్లాడు తూ, జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అవాంఛనియా సంఘటనలు కలుగకుండా బందోబస్త్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. జాతరలో ఎలాంటి అల్లర్లు జరగకుం డా ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై చంద్రకు మార్ తోపాటు కార్యనిర్వాహక అధికారి ఎం శంక ర్ తోపాటు జాతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## అమరవీరుల స్థూపం తొలగింపు సరికాదు

*ప్రజా సంఘాల నాయకుల ఆగ్రహం*

**మహాముత్తారం, జనవరి 21(నినాదం):**

తెలంగాణ అమరవీరుల జ్ఞాపకార్థంగా నిర్మించిన అమరవీరుల స్థూపాన్ని కాంట్రాక్టర్లు, ఆర్ అండ్ బి అధికారులు ధ్వంసం చేసి తొలగించడం సిగ్గుచేటని తెలంగాణ అసంఘటిత కార్మిక సంఘాల సమైక్య రాష్ట్ర కార్యదర్శి ఐత బాపు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యమ కాలంలో మహాముత్తారం మండలం యామన్ పల్లి చౌరస్తాలో 2013 లో నిర్మించిన తెలంగాణ అమరవీరుల స్థూపాన్ని తొలగించడం హేయమైన చర్య అని ఆవేదన వ్యక్తం చేశారు. తొలగించిన అమరవీరుల స్థూపాన్ని వెంటనే నిర్మించాలని పూర్తి బాధ్యత కాంట్రాక్టర్ అధికారుల వహించాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో నిర్మితమైన తెలంగాణ అమరవీరుల స్థూపాన్ని కూల్చివేసిన అధికారులను సస్పెండ్ చేయాలని అలాగే కాంట్రాక్టర్ పై కేసు నమోదు చేసి కాంట్రాక్టు లైసెన్సులు రద్దు చేయాలని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు అజ్మీరా ఫూల్ సింగ్ నాయక్ డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షులు పీక కిరణ్, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల ప్రధాన కార్యదర్శి లింగమల్ల సడవల్లి రావు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు రామగిరి రాజు, ప్రధాన కార్యదర్శి పుల్యాల సురేష్, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల కార్యదర్శి కాసర్ల రాజ్ కుమార్, భానోత్ రాజు నాయక్, ఏఐవైఎస్ కార్యవర్గ సభ్యులు పులియాల దుర్గేష్ జనగం రాజయ్య పాల్గొన్నారు.



# ప్యాక్స్ ద్వారా విద్యుత్ ఉత్పత్తి ప్రారంభించాలి

## పి.హెచ్.సీ పనులు వెంటనే పూర్తి చేయాలి - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**మంథని జనవరి 22( నినాదం):**

ఫ్యాక్స్ ద్వారా విద్యుత్ ఉత్పత్తి ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు.సహకార సంస్థల ఆధ్వర్యంలో చేపడుతున్న పీఎం–కుసుమ్ సోలార్ ప్రాజెక్టు పనుల్లో వేగం పెంచాలని, ఫిబ్రవరి నెలాఖరు లోగా గ్రిడ్ కు అనుసంధానం అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గురువారం మంథని మండలంలో విస్తృతంగా పర్యటించారు.మండలంలోని కన్నాల గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, నాగారం గ్రామంలో ఎంపిపిఎస్, పీ.హెచ్.సి సబ్ సెంటర్ , గుంజపడుగు గ్రామంలో నిర్మాణంలో ఉన్న పీ.హెచ్.సి భవనం, జడ్పీహెచ్ఎస్, 1 మెగా వాట్ సోలార్ ప్లాంట్ నిర్మాణం, మంథని లోని ఆర్డిఓ కార్యాలయ నిర్మాణ పనులు, జడ్పీహెచ్ఎస్ బాలికలు, బిట్టుపల్లి లోని ఆర్ అండ్ ఆర్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కన్నాల పాఠశాలలో ప్రహరి గోడ, గేట్ ఏర్పాటు, మైనర్ మరమ్మత్తు పనులు త్వరగా పూర్తి చేయాలని ఆయన సూచించారు. నాగారం గ్రామం లోని పాఠశాలలో మంజూరు చేసిన పనులు, సబ్ సెంటర్ నిర్మాణ పనులు నెల రోజుల్లో లోగా పూర్తి చేయాలని అన్నారు. గుంజపడుగు జడ్పీహెచ్ఎస్ లో మంజూరు చేసిన అభివృద్ధి పనులు త్వరగా పూర్తిచేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకొని రావాలని తెలిపారు.గుంజపడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రహరీ గోడ నిర్మాణ పనులు, అవసరమైన పరికరాల బిగింపు పూర్తి చేసి మార్చి నాటికీ హ్యాండ్ ఓవర్ చేయాలని అన్నారు.సోలార్ ప్యానెల్స్ ఏర్పాటుతో పాటు, సమాంతరంగా విద్యుత్ రవాణా కోసం ట్రాన్స్ మిషన్ లైన్ నిర్మాణ పనులు కూడా రెండు రోజుల్లో మొదలు పెట్టాలని, దీనికి డిస్కం



అధికారులు సహకరించాలని పేర్కొన్నారు. రెడ్కో, విద్యుత్ శాఖలను మంచి సమన్వయం చేస్తున్నారని డిసీఓ ను అభినందించారు.తెలంగాణ రాష్ట్రంలో మొదటిసారిగా సహకార రంగంలో నిర్మిస్తున్న తొలి ప్రాజెక్టులు పెద్దపల్లి జిల్లాలో చేపట్టడం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్నామని, అందుకు సంబంధిత అధికారులు సంకల్ప సిద్ధితో కృషి చేయాలని సూచించారు.రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఆధ్వర్యంలో నూతనంగా గోదాముల ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు తయారు చేయాలని సూచించారు. బిట్టు పల్లి ఆర్&ఆర్ కాలనీ లో పెండింగ్ పనులు యుద్ధ ప్రాతిపదికను పూర్తి చేయాలని అన్నారు. ఆర్&ఆర్ కాలనీ లో అంతర్గత రోడ్లు, స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు.ఆయన వెంట డీసీఓ శ్రీమాల, రెడ్కో జిల్లా మేనేజర్ దురిశెట్టి మనోహర్, కేడీసీసీ బ్యాంకు సీఈఓ సత్యనారాయణ రావు, ఎంపిడిఓ శ్రీజ, తహశీల్దార్ అరీఫోద్దిన్, ఏడీఈ వెంకటనారాయణ, రెడ్కో డిఓ మునీందర్, ఏడీఓ లక్ష్మీకాంత్, గ్రీన్ సెక్యూర్ రమాకాంత్ , ఏఈ పి.ఆర్. అనుదీప్, విక్రమ్,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు

## అర్జీ-2 ఏరియా జీఎం బండి వెంకటయ్య - వివిధ విభాగాల అధికారులతో సమీక్ష సమావేశం

**యైటింక్లయిన్ కాలనీ, జనవరి 22(నినాదం):**

ఈ నెల 26న స్థానిక అబ్దుల్ కలాం స్టేడియంలో నిర్వహించు గణతంత్ర దినోత్సవ వేడుకలకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని, కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని రామగుండం రీజియన్–2 ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య ఆదేశించారు. గురువారం జీఎం కార్యాలయంలోని తన ఛాంబర్లో వివిధ డిపార్ట్మెంట్స్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు విభాగాల వారిగా కమిటీలను ఏర్పాటు చేసి బాధ్యతలు అప్పగించారు. మొదట జాతీయ జండా ఆవిష్కరణ, సెక్యూరిటీ సిబ్బంది, వివిధ పాఠశాల విద్యార్థులచే గౌరవ వందనం స్వీకారణ, ఏరియా నుండి ఎంపికైన ఉత్తమ ఉద్యోగులకు సన్మాన కార్యక్రమం అనంతరం పాఠశాల విధార్థిని విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. వేడుకలను తిలకించేందుకు వచ్చే వారికి కావలసిన సౌకర్యాలు, వసతులు ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. అలాగే డివిజన్ లోని కార్మికులు, ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, పరిసర ప్రాంతాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతమయ్యే విధంగా జాగ్ర త్తలు తీసుకోవాలన్నారు. ఈ సమీక్షా సమావేశంలో ఎస్వోటూ జీఎం మాలోత్ రాముడు, ఏరియా అధికార ప్రతినిధి, ఏజీఎం(పర్సనల్) అరవింద్ రావు, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ సంతోష్ కుమార్, డీజీఎం (ఐఈడి)చంద్రశేఖర్, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ మహిపాల్, డీజీఎం (ఫైనాన్స్ అండ్ అకౌంట్స్)వెంకటరాంచంద్ర, డీజీఎం (అఫ్టి) హుస్సేన్, డీజీఎం(సివిల్) బాలరాజు, ఎస్ఈ (వర్క్ షాపు) చక్రవర్తి, , సీని యర్ ఎస్టేట్ ఆఫీసర్ సునీత, పర్యావరణ అధి కారి వేణుగోపాల్, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షరీఫ్ మహ్మద్ లతో పాటు వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు.



# వైన్స్ షాప్ నిర్వాకుల అత్యుత్సాహం

## నేరుగా గ్రామాలకే మద్యం - చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్న ఎక్సైజ్ పోలీస్ శాఖ

*గుడుంబా స్థావరాలపై దాడులు చేసే ఎక్సైజ్ శాఖకు... గ్రామాలకే నేరుగా మద్యం తరలించే వైన్స్ షాప్ లపై చర్యలు తీసుకోరా?*

**దోర్నకల్/మరిపెడ జనవరి 22(నినాదం):**

నేరుగా గ్రామానికే మద్యాన్ని తరలిస్తున్న దృశ్యాలు మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలో చోటు చేసుకుంటుంది.వైన్స్ షాప్ నిర్వాహకులు టాటా ఏసీ ఆటోల ద్వారా మద్యాన్ని నేరుగా బెల్ట్ షాపులకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు.ఈ తతంగం అంతా జరుగుతున్న ఎక్సైజ్ మరియు పోలీస్ శాఖ చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు.వైన్స్ షాప్ నిర్వాహకులు నియమాలను తుంగలో తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న కూడా ఎక్సైజ్ శాఖ వారు మాకు ఏమీ తెలియనట్టుగా చూస్తున్నారు. గ్రామీణ ప్రాంతాలలో గుడుంబా స్థావరాలు పై మెరుపు దాడులు నిర్వహించి అడ్డగోలు కేసులు పెట్టి గుడుంబా తయారు దారులను ఇబ్బంది పెట్టే ఎక్సైజ్ పోలీస్ శాఖకు,వైన్స్ షాప్ నిర్వాహకులు మద్యాన్ని గ్రామాల్లో తరలిస్తున్నప్పుడు ఎందుకు చర్యలు తీసుకుంటాలేరో అర్థం కావడం లేదని



ప్రజలనుకుంటున్నారు? ఎక్సైజ్ శాఖ సిఐ కి ఫోన్ ద్వారా సమాచారం తెలిపిన ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ఆచార్యాన్ని గురిచేస్తుందని ప్రజలనుకుంటున్నారు.! ఇప్పటికైనా గ్రామాల్లో తిరిగి మద్యాన్ని విక్రయిస్తున్న వైన్ షాపులపై చర్యలు తీసుకుంటారా లేదో వేచి చూడాల్సిందే!

# పురపాలికల ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి

## కలెక్టర్ ఆదర్శ్ సురభి వెల్లడి

**వనపర్తి ప్రతినిధి, జనవరి 22 (నినాదం) :**

త్వరలో జరుగబోయే మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు సిద్ధం చేసుకున్నట్లు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు.గురువారం మున్సిపల్ ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఎన్నికల సన్నద్ధత పై సమీక్ష నిర్వహించారు. ఫోటో తో కూడిన ఎలక్టరల్ రోల్ పబ్లిష్ చేయడం, డిస్ట్రిబ్యూషన్ సెంటర్, కౌంటింగ్ సెంటర్, రిటర్నింగ్ అధికారుల ఎంపిక, పోలింగ్ సిబ్బంది, తదితర అంశాల పై కలెక్టర్లతో సమీక్ష నిర్వహించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. బ్యాలెట్ పేపర్ ముద్రణ విషయంలో ముందస్తు జాగ్రత్తలు తీసుకొని పకడ్బందీగా ముద్రణ జరిగే విధంగా చూడాలని సూచించారు. నామినేషన్ సమయంలో వెబ్ క్యాస్టింగ్ లేదా వీడియో కవరేజీ చేయించాల్సిందిగా సూచించారు. కౌంటింగ్ కొరకు పకడ్బందీగా ముందస్తు ప్రణాళికలు చేసుకోవాలన్నారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో జరగబోయే ఐదు మున్సిపాలిటీల ఎన్నికలకు సంబంధించి ఇప్పటికే ఫోటో తో కూడిన ఎలక్ట్రల్ రోల్ విడుదల చేయడం జరిగిందని, ప్రజల నుండి వచ్చిన దాదాపు 200 అభ్యంతరాలను పరిశీలించి పరిష్కరించినట్లు తెలిపారు.జిల్లాలోని 5 మున్సిపాలిటీల్లో 80 వార్డులకు గాను 1,17,441 ఓటర్లకు సరిపడా 191 పోలింగ్ కేంద్రాలను గుర్తించి మున్సిపల్ అధికారులు



పరిశీలించి వాటిలో మౌలిక వసతులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.రేపు రిటర్నింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని, పోలింగ్ సిబ్బంది వివరాలు ఇప్పటికే టి పోల్ లో నమోదు చేసినట్లు తెలిపారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో వెబ్ క్యాస్టింగ్ చేయించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఇప్పటికే పోలింగ్ మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్, కౌంటింగ్ సెంటర్లను గుర్తించి తగిన ఏర్పాట్లకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.వనపర్తి జిల్లాలో మున్సిపల్ ఎన్నికలు ఎప్పుడు వచ్చిన పకడ్బందీగా ప్రశాంతంగా నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) యాదయ్య, డిపిఒ రఘునాథ్, మున్సిపల్ కమిషనర్లు తదితరులు విసిలో పాల్గొన్నారు.

# పదోన్నతులు పోలీసులకు గౌరవంతో పాటు బాధ్యతలు పెంచుతాయి

## నిజాయితీ క్రమశిక్షణతో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి - ఎస్పీ డి.సునీతా రెడ్డి విజ్ఞప్తి

**వనపర్తి ప్రతినిధి, జనవరి 22(నినాదం)**

పదోన్నతులు పోలీసులకు గౌరవంతో పాటు బాధ్యతలను పెంచుతాయని, నిజాయితీ, క్రమశిక్షణతో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా ఎస్పీ డి.సునీతా రెడ్డి విజ్ఞప్తి చేశారు. పోలీసు శాఖలో క్రమశిక్షణతో, నిబద్ధతతో విధులు నిర్వహిస్తూ పదోన్నతి పొందడం ప్రతి పోలీసు సిబ్బందికి గర్వకారణమని ఎస్పీ అన్నారు. కొత్తకోట పోలీస్టేషన్లో హెడ్ కానిస్టేబుల్గా విధులు నిర్వహిస్తూ ఏఎస్సైగా పదోన్నతి పొందిన కె.వెంకట్రాం రెడ్డి గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేశారు.ఈ సందర్భంగా ఎస్పీ వెంకట్రాం రెడ్డికి పదోన్నతి చిహ్నంగా ఒక స్టార్ను అలంకరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు శాఖలో పదోన్నతులు మరింత బాధ్యతను పెంచుతాయని, పదోన్నతి పొందిన ప్రతి పోలీసు అధికారి రెట్టింపు ఉత్సాహంతో, నిజాయితీతో ప్రజలకు సేవలు అందించాలని సూచించారు. క్రమశిక్షణ, బాధ్యత, విధుల పట్ల అంకితభావంతో పని చేసే ప్రతి పోలీసు సిబ్బందికి శాఖ పరంగా తగిన గుర్తింపు, గౌరవం, ప్రోత్సాహం తప్పకుండా లభిస్తాయని ఆమె స్పష్టం చేశారు



## మద్యం మత్తులో డ్రైవింగ్

*ట్రాఫిక్ విధులు నిర్వహిస్తున్న మందు బాబులు*



**పెద్దపల్లి ప్రతినిధి, జనవరి 22 (నినాదం):**

మద్యం మత్తులో వాహనం నడుపుతూ నలుగురు వ్యక్తులు పెద్దపల్లి ట్రాఫిక్ పోలీసులకు పట్టుబడ్డారు.అ నలుగురు వ్యక్తులను కోర్ట్ ముందు హాజరుపరచగా,పెద్దపల్లి న్యాయమూర్తి మంజుల వారికి జరిమానా గా రూ.500/– విధించడంతో పాటు, 2 రోజులు ట్రాఫిక్ డ్యూటీ నిర్వహించాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు. ఇందులో భాగంగా పెద్దపల్లి పట్టణంలో మందు బాబులు ట్రాఫిక్ విధులు నిర్వర్తించారు.డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో విచారణ ఎదుర్కొన్న మందుబాబుల తీర్పుకు అనుగుణంగా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ సమక్షంలో కమాన్,బస్టాండ్ కూడలిలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణ విధులు నిర్వర్తించారు.

## ప్రజా బాటలో విద్యుత్ సమస్యల పరిష్కారం



**పెద్దపల్లి రూరల్ జనవరి 22 (నినాదం) :**

గ్రామాల్లో నెలకొన్న విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ప్రజా బాట కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు మండల విద్యుత్ అసిస్టెంట్ ఇంజనీర్ ఏ.ఈ, సంపత్ కుమార్ రెడ్డి అన్నారు.గురువారం ర్యాకల్ దేవ్ పల్లి గ్రామంలో ప్రజా బాట కార్యక్రమాన్ని విద్యుత్ అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వినియోగదారులు రైతులు గ్రామీణ ప్రాంతంలో ఉన్న విద్యుత్ సమస్యల గురించి 1912 ద్వారా ఫోన్ కాల్ చేస్తే తక్షణమే పరిష్కారం జరుగుతుందన్నారు.ఈ అవకాశాన్ని అందరూ సద్విని చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మద్దెల రమాదేవి సంపత్,ఉప సర్పంచ్ బోడిగి శివకృష్ణ గౌడ్,ఎల్ వార్డ్ మెంబర్స్ ఎం భాస్కర్,ఏ.ఎల్.ఎం. లక్ష్మణ్ జి.పి. కార్యదర్శి డాక్టర్ హరిబాబు విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు

*- గర్రెపల్లి సర్పంచ్ వీరగోని రమేష్ గౌడ్*

*- సీఎం కప్.. యూత్ క్రీడలను ప్రారంభించిన సర్పంచ్*



**సుల్తానాబాద్, జనవరి 22 (నినాదం):**

క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని గర్రెపల్లి సర్పంచ్ వీరగోని రమేష్ గౌడ్ క్రీడాకారులకు సూ చించారు. గురువారం సుల్తానాబాద్ మండలం జడ్.పి.హెచ్.ఎస్ గర్రెపల్లి పాఠశాలలో సీఎం కప్ యూత్ క్రీడలను ఉప సర్పంచ్ నవీన్ తో కలిసి ప్రారంభించారు. ఇందులో భాగంగా వాలీబాల్ క్రీడలను స్వయంగా సర్వీస్ చేస్తూ ప్రారంభించా రు. అనంతరం ఆయన మాట్లాడుతూ, క్రీడలతో శారీరక, మానసిక వికాసానికి ఎంతగానో తోడ్పడతాయని, విద్యార్థులలో పోటీతత్వం, ఉమ్మడి సహకారం, నాయకత్వ లక్షణాలు పెంపొందు తా యని తెలియచేశారు. చదువుతోపాటు విద్యార్థు లు ఆటల పట్ల శ్రద్ధ వహించాలని ఆరోగ్యకరమైన భావి భారత పౌరులుగా ఎదగాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. పాఠశాల హెచ్ఎం కవిత మాట్లాడుతూ, జిల్లా, రాష్ట్రవ్యాప్తంగా జరిగిన అనేక క్రీడా పోటీల్లో గర్రెపల్లి పాఠశాల విద్యార్థుల యొక్క ప్ర తిభను వారు సాధించినటువంటి విజయాలను కొనియాడారు. అనంతరం ఉపాధ్యాయులు వీర గోని అంజయ్య , మాట్లాడుతూ పాఠశాల అభివృ ద్ధి పట్ల గ్రామ సర్పంచితీసుకుంటున్నటువంటి శ్రద్ధకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయురాలు ఆసి యా బేగం ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పదవి మీద ఆశతో కాదు..

*- అభివృద్ధి అనే ఆశయంతో వస్తున్నా*

*- నిండు మనసుతో ఆశీర్వ దించండి*

*- 3 వార్డు బిజెపి కౌన్సిలర్ బరిలో కందునూరి సమత కుమార్*

*- ప్రజాసేవకుడిగా పనిచేయడమే లక్ష్యం*




**సుల్తానాబాద్, జనవరి 22 (నినాదం):**

పదవి మీద ఆశతో కాదు.. అభివృద్ధి అనే ఆశ యంతో ప్రజలకు ముందుకువస్తున్నాని 3 వార్డు బిజెపి కౌన్సిలర్ బరిలో ఉంటున్నానని ప్రజలం దరూ ఆశీర్వదించాలని కందునూరి సమత కు మార్ కోరారు. ప్రజలందరూ ఒక్కసారి ఆశీర్వదిస్తే గడపగడపకు తిరిగి సమస్యల పరిష్కారానికి కృ షి చేస్తానని అన్నారు. దీర్ఘకాలంగా మూడో వార్డు అభివృద్ధికి నోచుకోక కొట్టుమిట్టాడుతున్న తరు ణంలో తాను మూడో వార్డు కౌన్సిలర్ గా పోటీ చేయాలనే దృడ సంకల్పంతో బరిలో నిలుస్తున్నా నని అన్నారు. వార్డు అభివృద్ధి చెందాలంటే యు వతకు పట్టం కట్టాలని కౌన్సిలర్ గా గెలిపిస్తే వార్డు ప్రజల కష్టసుఖాలకు అందుబాటులో ఉంటానని, మూడో వార్డు ఆదర్శవార్డుగా తీర్చిదిద్దుతానని కందునూరి సమత కుమార్ హామీ ఇచ్చారు.

### జాతర ఏర్పాట్లను పరిశీలించిన

## ఉమ్మడి జిల్లా సహాయ కమిషనర్ సుప్రియ

**సుల్తానాబాద్, జనవరి 22 (నినాదం):**



శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర ను పురస్కరించుకొని పెద్దపల్లి జిల్లాలోని నీరుకుల్ల, హనుమంతుని పేట, మీర్జం పేట, కొలనూరు గ్రామాలను ఉమ్మడి కరీంనగర్ జిల్లా సహాయ కమిషనర్ ఎం సుప్రియ పరిశీలకులు పి సత్యనారాయణ, కే శ్రీనివాస్ లు జాతర ఏర్పాట్లను పర్యవేక్షించారు.ఈ సందర్భం గా జాతర యందు పారిశుద్ధ పనులు నీటి వసతి భక్తులకు ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేయాలని సంబంధిత ఈవోలకు కమిటీ సభ్యులకు సూచిం చారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహణాధికా రులు సదయ్య, ఎం శంకర్, పాల్గొన్నారు.



## ఫిట్నెస్ లేని బస్సులపై
# కలెక్టర్ ఉక్కుపాదం

**నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు**

**కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**రోడ్డుభద్రతా మాసోత్సవాలపై సమీక్ష**



**ఖమ్మం ప్రతినిధి, జనవరి 22 (నినాదం):** విద్యార్థుల భద్రత విషయంలో ఎలాంటి రాజీ ఉండదని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి స్పష్టం చేశారు. ఫిట్నెస్ సర్టిఫికెట్ లేని పాఠశాల బస్సులను రోడ్లపైకి అనుమతించబో మని కఠిన ఆదేశా లు జారీచేశారు. రహదారి భద్రతా మాసోత్సవాల సందర్భంగా కలెక్ట రేట్‌లో రవాణా శాఖ అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహిం చి పలు సూచనలు చేశారు. ఇటీ వల పెనుబల్లిలో చోటు చేసుకున్న పాఠశాల బస్సు ప్రమాదాన్ని దృష్టిలో పెట్టుకుని జిల్లాలోని అన్ని విద్యాసం స్థల బస్సులపై ప్ర త్యేక రీ–ఇన్‌స్పెక్షన్ చేప ట్టినట్లు అధికా రులు కలెక్టర్‌కు వివరించా రు. జిల్లాలో మొత్తం 764 పాఠశాల బస్సులు ఉండగా, వాటిలో మెజా రిటీ బస్సుల తనిఖీలు ఇప్పటికే పూర్తయ్యాయని తెలిపారు.ఫిట్ నెస్ సర్టిఫికెట్ లేని, బ్రేకులు, టైర్లు, లైట్లు, ఎమర్జెన్సీ డోర్లు వంటి అంశా ల్లో సాంకేతిక లోపాలు ఉన్న బస్సు లను గుర్తించి ఆయా యాజమా న్యాలకు నోటీసులు జారీ చేసినట్లు అధికారులు తెలిపారు. లోపాలు సరిచేసే వరకు సంబంధిత బస్సు లను నిలిపివేయాలని కలెక్టర్ ఆదే శించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పిల్లల ప్రాణ భద్రత ముఖ్యమని, రవాణా నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. భవిష్యత్తులో కూడా ఆకస్మిక తని ఖీలు నిర్వహి స్తూ ప్రత్యేక ఎన్ఫో ర్స్‌మెంట్ డ్రైవ్‌లు కొనసాగించాలని రవాణా శాఖకు సూచించారు.రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్య తని, విద్యాసం స్థల యాజమాన్యాలు, డ్రైవర్లు, తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండా లని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా రవాణాశాఖ అధికారి జగదీష్, మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్స్ వరప్రసాద్, స్వర్ణలత తదితర అధికారులు పాల్గొన్నారు.






## మహిళలను కోటీశ్వరులను చేయడమే
# మా ప్రభుత్వ లక్ష్యం

**ఎక్సైజ్ పర్యాటక సంస్కృతిక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు**





**నాగర్ కర్నూల్ ప్రతినిధి డిసెంబర్ 22( నినాదం)** కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేయడమే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలోని తమ ప్రభుత్వం లక్ష్యమని రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక సాంస్కృతిక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. గురువారం కొల్లాపూర్ పట్టణంలోని రాజు గారి కోట ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సభా సమావేశంలో నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తో కలిసి కొల్లాపూర్ పట్టణ పరిధిలోని మెప్మా పరిధిలోని స్వయం సహాయక సంఘాల మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన వడ్డీ లేని రుణాలను పంపిణీ చేశారు. మంత్రి, కలెక్టర్ తో కలిసిముందుగా జ్యోతిని వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పట్టణం లోని 153 స్వయం సహాయక మహిళా సంఘాలకు రూ. 47,15,000 విలువ గల జంబో చెక్ అందించారు. పట్టణంలోని 10 వేల మంది రాష్ట్ర ప్రభుత్వం తరఫున మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ... రాష్ట్రంలో మహిళల ఆత్మ గౌరవాన్ని పెంపొందించ డమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యం లోని ప్రజా ప్రభుత్వం మహిళల సంక్షేమం కోసం మొదటి సంతకం మహాలక్ష్మి పథకం అమలు చేసి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించిందని గుర్తు చేశారు. తెలంగాణ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతను మహిళాభివృద్ధికి ఇస్తుందన్నారు. మహిళలు గ్రామాల్లో పట్టణాల్లో పిల్లల చదువులు, ఫంక్షన్ ల పేరుతో దుబార ఖర్చులు తగ్గించుకొని ఆర్థికంగా బడపడాలని ఆయన సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలను చేర్పించి విద్యాభి వృద్ధి చెందాలని సూచించారు. మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేయాలనే ఉద్దేశ్యంతో అన్నిర కాల పథకాలను మహిళల పేరు మీదనే అమలు చేస్తుందని తెలిపారు. ఇందులో భాగంగా ఇందిరమ్మ ఇండ్లు, సన్న బియ్యం, మహాలక్ష్మి పథకం, సోలార్ పవర్ ప్లాంట్‌లు, పెట్రోల్ బంక్, మహిళలకు వడ్డీ లేని ఋణాలు, అద్దెకు బస్సులు అందిస్తుందన్నారు. మహిళలకు నైపుణ్య శిక్షణ, సమావేశ నిర్వహణ కోసం ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణం త్వరలో పూర్తికాబోతున్నదని తెలిపారు. మహిళలు ఆర్థిక స్వావలంబన సాధిం చడానికి, పేదరికాన్ని తగ్గించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలను అందిస్తోందన్నారు. ఈ పథకం ప్రధానంగా స్వయం సహాయక సంఘాల ద్వారా అమలులో ఉందన్నారు. ఈ పథకం ముఖ్య లక్ష్యం మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడం, చిన్న వ్యాపారాలు మరియు కుటీర పరిశ్రమలను ప్రోత్సహించడం అని తెలిపారు. వడ్డీ లేని రుణాల వల్ల మహిళలు అప్పుల భారమే లేకుండా తమ ఆర్థిక కార్యకలాపాలను విస్తరించగ లుగుతున్నారన్నారు. రుణాలను కిరాణా దుకాణాలు, పాడి పరిశ్రమ, పశుపోషణ, వ్యవసాయ అనుబంధ కార్యకలాపాలు, హస్తక ళలు, కుటీర పరిశ్రమలు వంటి పనుల కోసం విని యోగిస్తారన్నారు. దీనివల్ల మహిళల ఆదాయం పెరిగి కుటుంబ ఆర్థిక స్థితి మెరుగుపడుతుందని, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల పంపిణీ వల్ల మహిళల్లో ఆత్మవిశ్వాసం పెంపొంది, నాయకత్వ లక్షణాలు అభివృద్ధి చెందుతాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ.....

రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభ్యున్నతికి ఏర్పాటు చేసిన సంక్షేమ పథకాలతో నాగర్ కర్నూల్ జిల్లాలోని మహిళలు ఆర్థికంగా అభ్యున్నతి దిశగా సాధిస్తున్నారని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. జిల్లాలో మహిళల వ్యాపార రంగాల్లో రాణించేలా ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా జిల్లా వ్యాప్తంగా 300 కోట్ల రూపాయల రుణాలను అందించి వ్యాపారులుగా చేయడం జరిగిందని తెలిపారు కొల్లాపూర్ నియోజక వర్గ పరిధిలో ఏడు కోట్ల రూపాయలను మహిళలకు రుణాలు అందజే యడం జరిగిందని కలెక్టర్ వివరించారు.

జిల్లాలో మహిళలు ప్రభుత్వ పాఠశాలల విద్యా ర్థులకు ఏకరూప దుస్తులతో పాటు, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లను సమర్థవంతంగా నిర్వర్తించే ఆర్థికంగా ఎదుగుతున్నారని ఆయన ఈ సందర్భంగా తెలిపారు అదే విధంగా మరింతగా అభివృద్ధి చెందేలా మహిళలు తమ వ్యాపార అభి వృద్ధిని సాధించాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు.

ఈ కార్యక్రమంలో కొల్లాపూర్ ఆర్డీవో బన్సీలాల్, మెప్మా అధికారులు, స్వయం సహాయక సంఘాల మహిళలు పాల్గొన్నారు.

# సమ్మక్కకు పుట్టింటి సారే...

**ఓడి బియ్యం సమర్పించిన చంద వంశీయులు**





**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో/ మేడారం (నినాదం):** రెండేళ్లకోసారి జరుపుకునే గిరిజన ఆదివాసీల ఆరాధ్యదైవాలపై సమ్మక్క సారలమ్మ మహాజా తర సందర్భంగా గురువారం సమ్మక్కకు పుట్టింటి సారెను సమర్పించారు. సమ్మక్క సారలమ్మ మహాజాతరకు ఆరు రోజులు ఉండటంతో మండ మెలుగె పండుగ మరుసటి రోజైన గురువారం సమ్మక్క తల్లి పుట్టిన గ్రామమైన బయ్యక్కపేట చంద వంశీ యులైన చందా పరమయ్య, లక్ష్మి దంపతులు సారెను సమర్పించారు. ఇంటి నుంచి డోలు వాయిద్యాలతో సమ్మక్క పూజారులు చందా వంశీయులు ఆడబిడ్డలు పిల్ల పాపలతో మేడారం తరలివచ్చి వచ్చి సమ్మక్క గద్దె చేరుకొని పుట్టింటి చీర సారె, ఒడిబియ్యం, పసుపు . కుంకుమ, కొబ్బరి, బెల్లం సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సారలమ్మకు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చందా వంశీయులు పూజారులు గోపాల్ రావు, రఘుపతిరావు, కళ్యాణ్ కుమార్, వెంకటేశ్వర్లు, గణేష్ స్వామి, కిషన్ రావు, కృష్ణా రాంప్రసాద్, చందా వంశీయుల కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

NINADAM CINEMA



## బోర్డర్-2 విడుదలకు
# గల్ఫ్ దేశాలు నిరాకరణ

సన్నీ డియోల్ ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'బోర్డర్ 2' జనవరి 23న శుక్రవారం ప్రపంచవ్యా ప్తంగా విడుదల కానుంది. తాజాగా దీనికి సంబంధించిన ఓ వార్త సోషల్ మీడియాలో షేర్ అవుతోంది. ఆరు గల్ఫ్ దేశాల్లో 'బోర్డర్ 2' పై నిషేధం విధించినట్లు వార్తలు వస్తున్నాయి. బహ్రెయిన్, కువైట్, ఒమన్, ఖతార్, సౌదీ అరేబియాతో పాటు యూఏఈ లోనూ 'బోర్డర్ 2'ను నిషేధించినట్లు తెలుస్తోంది. గల్ఫ్‌లోని అన్ని థియేటర్లలో దీన్ని విడుదల చేయడానికి నిర్మాతలు ప్రయత్నిస్తున్నట్లు బాలీవుడ్ మీడియా పేర్కొంది. పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా తెరకెక్కించడం వల్లే ఆయా దేశాలు దీన్ని బ్యాన్ చేసినట్లు తెలుస్తోంది గతేడాది చివర్లో విడుదలై సంచలనం సృష్టిస్తోన్న 'ధురంధర్'పై కూడా ఈ దేశాలు బ్యాన్ విధించిన విషయం తెలిసిందే. దీనిపై జోక్యం చేసుకోవా లని విజ్ఞప్తి చేస్తూ చిత్రబృందం ప్రధాని మోదీకి కూడా లేఖ రాసింది. దీన్ని ఎక్కడైనా విడుదల చేసుకోవచ్చని ఎలాంటి అభ్యంతరకర సన్నివేశాలు లేవని సెన్సార్ బోర్డు సర్టిఫికెట్ ఇచ్చిందని.. ఆ దేశాల్లో దీనిపై నిషేధం విధించడం భావ ప్రకటనా స్వేచ్ఛను అణచివేయ డమేనని ఆ లేఖలో మూవీటీమ్ పేర్కొంది. 'బోర్డర్ 2' విషయానికొస్తే.. భారత్–పాకిస్థాన్ యుద్ధం నేపథ్యంతో తెరకెక్కిన హిట్ మూవీ 'బోర్డర్' 28 ఏళ్ల తర్వాత దానికి సీక్వెల్‌గా రూపొందింది సన్నీ దేవోల్ ప్రధాన పాత్రలో తొలి పార్ట్‌ను జె.పి.దత్తా తెరకెక్కించగా.. రెండో భాగాన్ని అనురాగ్ సింగ్ రూపొందించారు. సీక్వెల్‌లో వరుణ్ ధావన్, దిల్జిత్ దొసాంజ్ తదితరులు కీలక పాత్రలు పోషించారు.

# ఓటిటి నెట్‌ఫ్లిక్స్‌లోకి దురంధర్



బాలీవుడ్‌లో ఎలాంటి భారీ అంచనాలు లేకుండా విడుదలై సంచలన విజయాన్ని నమోదు చేసిన లేటెస్ట్ సెన్సేషన్ 'దురంధర్'. దర్శకుడు ఆదిత్య ధర్ తెరకెక్కిం చిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఊహించని రీతిలో దూసుకె ళ్లింది. ఇప్పటివరకు ప్రపంచ వ్యాప్తంగా రూ.1400 కోట్లకు పైగా వసూళ్లు సాధించి సరికొత్త రికార్డ్స్ క్రియేట్ చేసింది. ఈ చిత్రంలో రణ్‌వీర్ సింగ్ పవర్‌ఫుల్ పాత్రలో నటించి మరోసారి తన స్టార్‌డమ్‌ను నిరూపించుకోగా, సారా అర్జున్ హీరోయిన్‌గా ఆకట్టుకుంది. దురంధర్ మూవీ త్వరలోనే నెట్‌ప్లిక్స్ లో విడుదల కానుంది. తాజా సమాచారం ప్రకారం జనవరి 30 నుంచి దురంధర్ సినిమాను నెట్‌ప్లిక్స్ లో స్ట్రీమింగ్ చేయనున్నారు.

# 26న డేవిడ్ రెడ్డి ఫస్ట్ లుక్ విడుదల



మంచు మనోజ్ అభిమానులు ఎప్పుడెప్పుడా ఎదురుచూస్తున్న ఆసక్తిక రమైన అప్‌డేట్ వచ్చేసింది. కొంతకాలంగా సినిమాలకు దూరంగా ఉన్న మనోజ్, ఇప్పుడు తన తదుపరి ప్రాజెక్టతో బాక్సాఫీస్ వద్ద గట్టి దెబ్బ కొట్టేందుకు సిద్ధమవుతున్నారు. ఆయన నటిస్తున్న లేటెస్ట్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'డేవిడ్ రెడ్డి' కి సంబంధించి కీలక ప్రకటన చేశారు. ఈ సినిమా ఫస్ట్ లుక జనవరి 26న, అంటే రిపబ్లిక డే సందర్భంగా విడుదల చేయబోతున్నట్లు మనోజ్ తన సోషల్ మీడియా ఖాతా ద్వారా అధికారికంగా ప్రకటించారు. ఈ ప్రకటనతో మెగా యాక్షన్ కోసం ఎదురుచూస్తున్న అభిమానుల్లో ఒక్కసారిగా జోష్ పెరిగింది. ఒక భీకరమైన శకం మొదలవుతోంది అంటూ మనోజ్ పెట్టిన క్యాప్షన్ సినిమా ఏ రేంజ్ లో ఉండబోతుందో హింట్ ఇస్తోంది. ఈ చిత్రానికి హనుమ రెడ్డి దర్శకత్వం వహిస్తుండగా, 'కె.జి.ఎఫ్' ఫేమ్ రవి బస్రూర్ సంగీతాన్ని అందిస్తున్నారు. అంతేకా కుండా, ఎడిటర్ ఉజ్వల్ కులకర్ణి, సుప్రీమ్ సుందర్ వంటి అగ్రశ్రేణి సాంకేతిక నిపుణులు ఈ సినిమా కోసం పనిచేస్తుండటం విశేషం. ఇప్పటికే విడుదలైన పోస్టర్లు, హ్యాష్ ట్యాగ్‌లు చూస్తుంటే మనోజ్ ఈసారి మాస్ అండ్ వయోలెంట్ లుకలోకనిపించబోతున్నట్లు అర్థమవుతోంది.



'వాల్తేరు వీరయ్య' తర్వాత అగ్ర కథానా యకుడు చిరంజీవి, దర్శకుడు బాబీ కలిసి మరో సినిమా చేయబోతున్నారు. . కూతురు సెంటిమెంట్ ప్రధానంగా సాగే కథతో ఈ చిత్రం రూపొందనున్నట్టు

# చిరు మూవీలో కృతిశెట్టి

సమాచారం. ఇందులో కూతురు పాత్ర కోసం కృతిశెట్టి ఎంపిక దాదాపు ఖరా రైనట్టు తెలుస్తోంది. ఈ సినిమాలోనే మలయాళ స్టార్ మమ్ముట్టి కూడా ఓ కీలక పాత్రని పోషిస్తున్నారు. దీనిపై త్వరలోనే ప్రకటన రానుంది.



## హిందీ సంక్రాంతికి
# వస్తున్నాంలో రాశీఖన్నా

దక్షిణాదితోపాటు అటు హిందీలోనూ అప్పుడప్పుడూ అవ కాశాల్ని అందుకుంటున్న రాశీఖన్నాకి అక్షయ్ కుమార్‌తో కలిసి నటించే అవకాశం సొంతమైనట్టు సమాచారం. తెలుగులో విజయవంతమైన 'సంక్రాం తికి వస్తున్నాం' సినిమాని హిందీలో అక్షయ్ కుమార్ కథానాయకుడిగా రీమేక చేస్తున్నారు. ఇందులో భార్య పాత్రలో విద్యాబాలన్ నటిస్తుండగా, ప్రియురాలి పాత్రలో రాశీఖన్నా నటించనున్నట్టు సమాచారం. తెలుగులో మీనాక్షి చౌదరి చేసిన పాత్ర రాశి సొంతమైందన్నమాట. మొదట మీనాక్షి పేరునే పరిశీలించిన చిత్రబృందం, ఆ తర్వాత ఆ పాత్ర కోసం రాశిని ఎంపిక చేసినట్టు తెలుస్తోంది.

Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S)
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 8333068787